ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 220, పేజీలు : 10+4 వెల : 6.50



కేసులన్నీ చట్టపరంగా ఎదుర్కొంటా: ఉదయనిధి
చంద్రుడిపై ఎకరం స్థలం రూ. 10 వేలు
5లో




## నేడు రానున్న బైడెన్, సునాక్, ట్రూడో, హాసీనా

### దేశాధినేతలకు కనీవినీ ఎరుగని ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఈ సమావేశాలను ఈ నెల 9, 10 తేదీల్లో జరగనున్నాయి. జి20 సమ్మిట్ కోసం కనీవినీ ఎరుగని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జి20 దేశాధినేతలకు, వారి సిబ్బందికి పలు చోట్ల వసతిఏర్పాట్లనుచేశారు. ఎవరెవరికి ఎక్కడెక్కడ వసతిఏర్పాటుచేశా రంటే.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సమా

≫2



## భద్రతా వలయంలోకి దేశ రాజధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి20 శిఖరాగ్రసదస్సుకు దేశ రాజధాని నగరం భద్రతా వలయంలోకి వెళ్లింది. 9,10 తేదీల్లో జరిగే ఈ సదస్సుకు ప్రపంచదేశాలనుంచి మొత్తం 40మందికిపైగా అధినేతలు, అత్యంత ప్రముఖులు, ప్రతినిధులు హాజరవుతున్నారు. ఢిల్లీ

≫2



గురువారం జకార్తాలో జరిగిన ఆసియాన్-ఇండియా సదస్సులో వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ

# ఇది ఆసియా శకం

## ఆసియాన్-ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

### పరస్పర సహకారానికి పన్నెండు సూత్రాలు

**జకార్తా, సెప్టెంబరు 7:** ఈ శతాబ్దం ఆసియా శకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. నియమాల ఆధారిత కొవిడ్ అనంతర ప్రపంచ క్రమాన్ని నిర్మించాలని పిలుపునిస్తూ స్వేచ్ఛాయుత ఇండో, పసిఫిక్ పురోగతి, గ్లోబల్ సౌత్ గొంతుకను పెంచడం అందరి ఉమ్మడి ప్రయోజనాల కోసమే నని వ్యాఖ్యానించారు. ఇండోనేషియా రాజధాని జకార్తాలో నిర్వహించిన ఆసియాన్, భారత్ సదస్సుతోపాటు తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. ఆసియాన్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందున 10 దేశాల ఆసియాన్ కూటమిని వృద్ధికి కేంద్రంగా అభివర్ణించారు. భారత్ ఇండో పసిఫిక్ ఇనిషియేటివ్‌లో ఆసియాన్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందన్నారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీకి మూల స్తంభంగా పేర్కొన్నారు. ఆసియాన్ కేంద్రీయతకు, ఇండో పసిఫిక్‌పై దాని వైఖరికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పునరుద్ఘాటించారు. డిజిటల్ పరివర్తనం, వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాల పరంగా

≫2

## ● కీలక ఆలయాలకు

# ప్రత్యేక భద్రత

### ● విజయవాడలోని దుర్గామల్లేశ్వర దేవస్థానం అభివృద్ధి పనులకు రూ. 75 కోట్లు ● శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రూ. 75 కోట్లు: సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని కీలకాలయాలకు ప్రత్యేక రక్షణను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు చర్యలు తీసుకుంది..దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుంది.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసారు. ఆలయాల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటుగా,భక్తులతో పాటుగా వివిధ దేశాలకు చెందిన పర్యాటకుల ఆకర్షించే దిశలో కార్యచరణను సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారయంత్రాంగం సమాచారాన్ని అనుసరించి ముఖ్యమంత్రి రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి, భద్రత, భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఆదేశాలను జారీ చేసారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో ఆలయాల అభివృ

≫2

# కిలో టమాటా రెండున్నర!

## కర్నూలు టోకు మార్కెట్‌లో ధరలు భారీగా పతనం

### గిట్టుబాటుకాకపోవడంతో రోడ్డుపై పారబోస్తున్న రైతులు



**ప్యాపిలి సెప్టెంబరు7, ప్రభాతవార్త:** మొన్నటి వరకు ధరల మోతను మోగించిన టమాటా ప్రస్తుతం రైతులకు కన్నీళ్ల తెప్పిస్తున్నాయి. పంట దిగుబడి సరిగ్గా లేనప్పుడు కిలో రెండు వందల రూపాయలు దాటిన టమాటా ప్రస్తుతం విస్తారంగా పండిన పంట చేతికి వచ్చే సమయంలో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం పంట కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. కర్నూలు జిల్లాలోని పలు హోల్‌సేల్ మార్కెట్‌లలో టమోటాను కొనేవారే కరవయ్యారు. దీనితో 30 కేజీల బస్తా 80 రూపాయలు పలికింది. కనీసంతమకు రవాణాఖర్చులుకూడా రావడం లేదని రైతులు వాపోయారు. ప్యాపిలి వద్ద

≫2

## శేషాచలం నడక మార్గంలో

# మరో చిరుత బందీ

### జూపార్కుకు తరలింపు



**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీ ప్రాంతంలో కాలినడకమార్గంలో భక్తులను భయపెడుతున్న చిరుత పులుల పట్టివేతకు మొదలుపెట్టిన ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. కాలినడక మార్గాలతోబాటు ఘాట్‌రోడ్డు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతలను గుర్తించి పట్టి

≫2




జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం జకార్తాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

# ఇది ఆసియా శకం

ప్రధానిమోడీ ఆసియాన్ దేశాల కూటమికి 12 సూత్రాల ప్రతిపాదనను అందించారు. వీటితోపాటే ఆసియా దేశాల్లో విస్తరిస్తున్న ఉగ్రవాదం నిర్మూలన, వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించుకునే అంశాలపై దృష్టిసారించాలని కోరారు. 20వ ఆసియాన్ ఇండియా సదస్సు జకార్తాలో నిర్వహించారు. కూటమి సెక్రటరీ జనరల్ డా.కావో కిమ్ హార్న్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. జలవనరులపై సహకారం, ఆహారభద్రత వంటి వాటిపై సదస్సులో ఏకగ్రీవ తీర్మానాలుచేసారు. ఆసియాన్ భాగస్వామ్య ప్రతినిధులతో ప్రధాని మోడీ విస్తృత చర్చలుజరిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతం భద్రత, రక్షణ వాతావరణానికి ఆసియాన్ దేశాలు తమ ప్రాధాన్యతలను పెంచుకోవాలని, అలాగే ఆగ్నేయాసియా దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని నిర్దిష్ట క్రమంలో పూర్తిచేసు కోవాలనికూడా సూచించారు. ఆసియాదేశాల్లో సహకారం, కనెక్టివిటి, డిజిటల్ పరివర్తం, వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాలు, ఎదురవుతున్న సవాళ్లు, ప్రజలతో అనుసంధానం, వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలు మరింతగాపెంపొందించుకోవాలంటూ మొత్తం 12సూత్రాలను ప్రధాని ఆసియాన్ సదస్సులో వివరించారు. ఇందుకు సంబంధించి పశ్చిమాసియా యూరోప్; ఆగ్నేయాసియా ఇండియా లమధ్య ఆర్థిక కారిడార్ ఒకటి అత్యవసరమని, అన్ని దేశాలతో కనెక్టివిటీ పెంచుకోవాలని సూచించారు. ఇందుకోసం భారత్ అమలుచేస్తున్నడిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆసియాన్ భాగస్వాములకు అందిస్తామని ప్రకటించారు. డిజిటల్‌భవిష్యత్తుకోసం ప్రధానిమోడీ ఆసియాన్ ఇండియా ఫండ్‌ను ప్రకటించారు. డిజిటల్‌పరివర్తనం పరంగా పరస్పర సహకారం, ఆర్థిక కనెక్టివిటీని పెంచుకోవాలని సూచించారు.

12 సూత్రాల ప్రతిపాదనల్లో ప్రధాని ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటంచేయాలని, ఉగ్రవాదులు, సంస్థలకు సాయం అరికట్టడం, సైబర్ దాడులు వంటి వాటికి సమాచార లోపంలేకుండా సహకరించుకోవాలనిసూచించారు. ఇందుకోసం ఆసియాన్ తూర్పు ఆసియా ఆర్థికపరిశోధన సంస్థను పునరుద్ధరించాలని, దక్షిణాదిప్రపంచం అంతర్జాతీయపరంగా ఎదురవుతున్న సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. భారత్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించిన సాంప్రదాయ వైద్య అంతర్జాతీయ కేంద్రంలో ఆగ్నేయాసియా దేశాలు పాలుపంచుకోవాలని సూచించారు. అలాగే భారత్ అందుబాటుధరల్లో నాణ్యత కలిగిన మందులను ఔషధాలను జనౌషధి కేంద్రాలద్వారా ఎలా అందిస్తున్నదీ వివరించారు. ఉపద్రవ నివారణకోసం ఆగ్నేయాసియా దేశాలకూటమి సమిష్టిగా ముందు కువెళ్లాలని, జలవనరులపైభద్రత, రక్షణ, ఈ పరీవాహకప్రాంతంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలనిసూచించారు. ఆగ్నేయాసియా దేశాలతో పాటు ఈసారి టిమోర్ లెస్టే దేశం కూడా పరిశీలక హోదాలో హాజరయింది. వచ్చే ఐదేళ్లకాలంలో ఆసియాన్ కూటమి దేశాల్లో శాంతి, ప్రగతి, సామరస్య వాతావరణం పెంపొందించుకునేందుకు కార్యాచరణను సమీక్షించుకోవాలని మోడీ సూచించారు.

# మరో చిరుత బందీ

వేయడానికి 300కుపైగా ట్రాప్ కెమెరాలు, 30వరకు బోనులు ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ ఆపరేషన్ చిరుతలో తాజాగా బుధవారం అర్ధరాత్రి ఏడవమైలు దాటిన తరువాత ఏనుగుల ఆర్చిమధ్య అడవిలో ఏర్పాటుచేసిన బోనులో మగచిరుత బందీ అయ్యింది. దీన్ని గురువారం ఉదయం తిరుపతి ఎస్వీజంతుప్రదర్శనశాలలోని క్వారంటైన్‌కు అటవీఅధికారులు తరలించారు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో ఐదు చిరుతలు బం కావడంతో వీటి కదలికలపై టిటిడి, అటవీశాఖ, పోలీసు, విజిలెన్స్‌వర్గాలు నిరంతరం నిఘా ఉంచారు. ట్రాప్ కెమెరాల ద్వారా వీటి సంచారం గమనిస్తూ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. శేషాచలంలో వందకుపైగా చిరుతలు ఉన్నట్లు అటవీవర్గాల గణాంకాలు. అయితే కాలినడక మార్గాల్లో సంపర్కం కోసం సెప్టెంబర్ నెలాఖరు వరకు ఇవి సంచరిస్తున్నట్లు కూడా అటవీవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో భక్తులపై దాడి చేయకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకున్నారు. నడచివచ్చే భక్తులకు ఊతకర్ర కూడా అందించి రక్షణగా ఆత్మస్థైర్యం కల్పిస్తున్నారు. నడకమార్గంలో చిరుతలు, ఎలుగుబంట్లు కదలికల భయంతో నడచివచ్చే భక్తుల సంఖ్య కూడా తగ్గింది.

దీనికి తోడు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12 ఏళ్లలోపు పిల్లలను అనుమతించడం, ఆ తరువాత వందమంది భక్తులను గుంపుగా పంపుతుండటం చేస్తున్నారు. నడకమార్గాల్లో చిరుతలను పట్టివేయడానికి టిటిడి కృతనిశ్చయంతో ఉంది. ఈ విషయంగా ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అటవీప్రాంతంలో క్రూరమృగాల కదలికలను గమనించేలా అధునాతన సాంకేతికత వినియోగిస్తున్నట్లు డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి తెలిపారు. ఎలుగుబంటి కదలికలు గత పదిరోజులుగా లేదని చెప్పారు.

అలిపిరి నడకమార్గంలో ప్రస్తుతం క్రూరమృగాల సంచారం పెద్దగా లేదని ,తిరుమలలోని స్పెషల్ టప్ కాటేజీల ప్రాంతం, ఏడవమైలు వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల ద్వారా కనుగొన్నామన్నారు. వాటి సంచారంపై బోనులు ఏర్పాటుచేయడం జరిగిందని, వాటిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. అయితే గతనెలలో నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి లక్షితపై దాడిచేసి చంపితిని చిరుత నమూనాలు నివేదిక వచ్చిన తరువాత గుర్తించి మిగిలిన వాటిని జూపార్కులోనే ఉంచాలా. లేక అడవిలో వదలిపెట్టాలా అనేది నిర్ణయిస్తామని అటవీశాఖ వర్గాల వివరణ. గురువారం ఉదయం చిరుత బంధీ అయిన ప్రాంతాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం,డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి పరిశీలించారు. భక్తుల భద్రత విషయంలో టిటిడి పటిష్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. అటవీశాఖ వర్గాలు అనుక్షణం ఆపరేషన్ చిరుత కొనసాగిస్తోందని చెప్పారు.

# నేడు రానున్న బైడెన్, సునాక్,

వేశాలకు ఒకరోజు ముందుగానే భారత్ వస్తున్నారు. ప్రధాని మోడీతో ఆయన రేపు ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరపనున్నారు. హోటల్ మౌర్యలో బైడెన్‌కు వసతి కల్పించారు. భారత్ మూలాలు కలిగిన రుషి సునాక్ ప్రధాని హోదాలో తొలిసారి ఇండియాకు వస్తున్నారు.

43 ఏళ్ల రుషి షాంగ్రిలా హోటల్‌లో బస చేయనున్నారు. కెనడా ప్రైమ్ మినిస్టర్ జస్టిన్ ట్రూడో ప్రస్తుతం ఇండోనేషియాలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న ఏసియన్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటున్నారు. ఇక్కడి నుంచి ఆయన నేరుగా ఢిల్లీకి చేరుకుని ది లలిత్ హోటల్‌లో స్టే చేస్తారు. ఇండోనేషియా పర్యటను ముగించుకుని భారత్‌కు వస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్‌లో బస చేస్తారు. ఈ సమావేశాలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. జి20 సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు గైర్హాజరు కానుండటం ఇదే తొలిసారి. లి కియాంగ్ నేతృత్వంలో చైనా బృందం సమావేశాలకు హాజరుకానుంది. తాజ్ హోటల్‌లో వీరికి వసతి ఏర్పాట్లు చేశారు.



గురువారం భోపాల్‌లో జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# కిలో టమాటా రెండున్నర!

టమోటాలను రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. పత్తికొండ మార్కెట్‌లో కొనేవారు లేక బస్తాలు అలాగే వదిలివేశారు. మొన్నటి వరకు సెక్యూరిటీతో టమోటాల రవాణా జరగ్గా ప్రస్తుతం పట్టించుకునే వారులేకుండా పోయారు. కర్నూలులో పత్తికొండ, డోన్, ప్యాపిలిలో టమోటాలు అధికంగా విక్రయాలు జరుగుతాయి. అదేవిధంగా కడప జిల్లా మదనపల్లిలో కూడా అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్ ఉంది. సుమారు ఆరేడు నెలల క్రితం వర్షాభావ పరిస్థితుల వల్ల టమోటా పంట దిగుబడి లేకుండా పోయింది. డిమాండ్‌కు సరిపడా టమాటా ఉత్పత్తి కాకపోవడంతో ధరలు ఆకాశాన్నంటాయి. రికార్డు స్థాయిలో 250 రూపాయలకు వరకు కిలో టమాటాను విక్రయించారు. లారీలకు సెక్యూరిటీలను ఏర్పాటుచేయాల్సి వచ్చింది. అదేవిధంగా పంటచేల వద్ద రైతులు గస్తీ తిరుగుతూ టమోటాలు చోరీకి గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. టమాటా పంట వేసిన చాలా మంది రైతులు లక్షాధికారులు అయ్యారు. మదనపల్లెలో ఒక రైతు సుమారు కోటి రూపాయల లాభాన్ని ఆర్జించాడు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా టమాటాను సాగుచేయడం ప్రారంభించారు. వర్షాలు విస్తారంగా కురియడంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో టమాటా ఉత్పత్తి జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌లకు పెద్ద సంఖ్యలో టమాటా లోడ్‌లు వచ్చి చేరుతున్నాయి. అయితే ఉత్పత్తి పెరగడంతో ఒక్కసారిగా ధర పడిపోయింది. ఎంతగా పడిపోయిందంటే కనీసం కోత ఖర్చులు కూడా రైతులకు రావడం లేదు. వారం క్రితం వరకు కిలో టమాటా కనీసం 25 నుంచి 30 రూపాయలు పలికింది. అయితే బుధ, గురువారాల్లో ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. ఇవి మరింతగా పడిపోయే అవకాశం ఉందని మార్కెట్‌లో వర్తకులు చెబుతున్నారు. రైతు వద్ద సుమారు రెండున్నర రూపాయలు పలుకుతున్న టమాటాను నగరాల్లో మాత్రం ఇంకా 20 నుంచి 25 రూపాయలకు విక్రయిస్తున్నారు. ధరలు పెరిగినప్పుడు వినియోగదారులు, తగ్గినప్పుడు రైతులు నష్టపోవడం పరిపాటిగా మారింది. మధ్యదళారులు మాత్రం తెలివిగా వ్యవహరిస్తూ ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు రైతుల పరిస్థితి అర్థం చేసుకుని పంట చేల నుంచి నేరుగా మార్కెట్‌కు సరుకును తరలించి విక్రయిస్తే కొంత ప్రయోజనం ఉంటుందని రైతులు కోరుతున్నారు.

# ఆలయాలకు ప్రత్యేక భద్రత

ద్దిని నిర్లక్ష్యం చేసిందన్నారు.రూ.400కోట్లతో విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి,శ్రీశైల భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానాల అభివృద్ధి పనులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.విజయవాడలోని శ్రీదుర్గా మల్లేశ్వర దేవస్థానం రూ.225 కోట్లును కేటాయించారు. శ్రీశైల శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రూ.175 కోట్లు నిధుల కేటాయించారు.సనాతన హిందు ధర్మం యొక్క ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని నేటి తెలియజేయాలనే లక్ష్యంతో అక్టోబరు నుండి మార్చి వరకు 175 6(ఏ) దేవాలయాల్లో సనాతన హిందు ధర్మ ప్రచారం చేసేదిశలో దేవాదాయశాఖ నిర్ణయం తీసుకుంది.దేవాలయాల భద్రత,అభివృద్ధికి అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో అంతర్వేదిలో రథాన్ని కాల్చివేసిన శక్తులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించాయన్నారు.తరువాత దశలో ఎన్నో దుశ్చర్యలకు ఈ శక్తులు పాల్పడ్డాయన్నారు.ఈ చర్యలను తమ ప్రభుత్వ సమర్ధవంతంగానే ఎదుర్కొందన్నారు. అంతర్వేదిలో నిర్దిష్ట వ్యవధిలో నూతన రథాన్ని నిర్మించామన్నారు.రామతీర్ధంలోను ఆలయ పునరుద్ధరణ, నూతన విగ్రహాల ఏర్పాటు విషయంలోను ప్రభుత్వం సత్వర ఏర్పాట్లు చేసిందన్నారు. ఆలయాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ప్రతి ఆలయం వద్ద నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా సిసి కెమారాలు, ఇతర సాంకేతిక చర్యలను తీసుకుందన్నారు. నూతనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన టెంపుల్ మెనేజ్‌మెంట్ వ్యవస్థ ఆలయాల కార్యనిర్వాహణల్లోను, భక్తులకు సేవలు అందించడంలోను సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. ఆలయాల్లో కార్య నిర్వాహణ సజావుగా సాగేదిశలో అధికార యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించా లన్నారు. నూతనంగా అమలులోకి తీసుకుని వచ్చిన వ్యవస్థను సద్వినియోగం చేసుకునే దిశలో భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.ఆన్‌లైన్ సేవలను వినియోగించుకునే దిశలో వారికి అవసరమైన సమాచారాన్ని అందివ్వా లన్నారు.ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించిన అంశాలపైన భక్తులను అవగతమయ్యే దిశలో సమాచారాన్ని ఇవ్వాలన్నారు.ఆలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తాయన్నారు.ఆలయాల అభివృద్ధితో పాటు,ప్రసిద్ధ దేవాలయాలున్న ప్రదేశాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పర్యాటక అభివృద్ధి జరగాలన్నారు దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు.

వీటి విశిష్టతను కాపాడు కోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఆధ్యాతికత చింతనకు,అలౌకిభావనానంద చింతనకు ఇవి నిలయాలన్నారు. వీటి అభివృద్ధితోపాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాల యాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడా అవినీతికి అవకతవ కలకు అవకాశం ఉండకూడదన్నారు.ఆలయాలకు వచ్చే ఆదాయం,అక్కడ దైవ పరమైన అన్ని సేవలు, దేవాయాల సమాచారం,ఆన్‌లైన్ సర్వీ సులు, యాత్రికులకు అవసరమైన సేవలు, దేవాలయాల ప్రొఫైల్స్,ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు, డాష్‌బోర్డు,సిబ్బంది వివరాలు అన్నికుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు.ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు,సమాచారశాఖ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ప్రతి దేవాలయానికి ప్రత్యేక భద్రత కల్పించాలని కీలకాదేశాలు జారీచేసారు. దేవాదాయ శాఖాధికారులకు ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి మార్గదర్శకాలను అందిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం. రాష్ట్రంలోని మొత్తం 11 ప్రధాన దేవాలయాల్లో ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.భక్తులరద్దీ అధికంగా ఉండే ఆలయాల్లో ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇదే సందర్భంగా దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టెంపులు మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తోంది .ఇప్పటికే ప్రారంభించిన మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఫలితాలను అప్డేట్‌గా నివేదికల రూపంలో తెలుసుకుంటున్నారు. భక్తులు ఇ-హుండీ కానుక లను సమర్పించే అవకాశం లభిస్తోందన్నారు. ఆన్‌లన్ పెమెంట్ వ్యవస్థను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించనున్నదన్నారు.. ఈ విషయంలో కార్యచరణ ప్రణాళిక అవసర మన్నారు.

# భద్రతా వలయంలోకి దేశ రాజధాని

లోని ప్రగతిమైదాన్ భారత మండపంలో ఈ సదస్సు జరుగుతుంది. అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషిసునక్‌తోపాటు ఫ్రాన్స్, సౌదీ యువరాజు వంటి అగ్రనేతలందరూ ఈ సదస్సులో పాల్గొంటున్నారు. మొత్తం 1.40 లక్షలమందిని బందోబస్తుకు వినియోగిస్తే కేవలం ప్రగతి మైదాన్ పరిసరాల్లోనే 40 వేలమంది సిబ్బంది రక్షణవలయంగా ఉంటారు. కర్తవ్యపథ్, ఇండియాగేట్ లాంటి కీలకప్రాంతాల్లోరాకపోకలన్నీ నిషేధించారు. మెట్రోరైళ్లు, విమానాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, స్విగ్గీ, జొమాటో వంటి సరఫరాసేవలపైనా ఆంక్షలు ప్రకటించారు. ఒకవిధంగా అప్రకటిత అత్యవసర స్థితిగా నెలకొంది. వచ్చే మూడురోజుల్లో ఢిల్లీ విమానాశ్రయంనుంచి 160 దేశీయ విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ఛార్టర్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు అనుమతి నిరాకరించారు. నిబంధనల దృష్ట్యా ప్రయాణీకులు తొందరగా విమానాశ్రయానికి చేరుకోవాలని చెక్‌ఇన్‌కౌంటర్లు గంటముందే మూసివేస్తామని స్పైస్‌జెట్ వివరించింది. మూడురోజులపాటు మొత్తం 207 రైళ్లనురద్దుచేస్తున్నట్లు ఉత్తర రైల్వే ప్రకటించింది. మరో 36 రైళ్ల మార్గాన్ని బదలాయించారు. సుప్రీంకోర్టు, పటేల్‌చౌక్, ఆర్కే ఆశ్రమ్‌మార్గ్ మెట్రోస్టేషన్లలో 8వ తేదీ ఉదయం నాలుగునుంచి 11వ తేదీ మధ్యాహ్నం వరకూ పార్కింగ్‌లు నిషేధించారు. బస్సు, క్యాబ్‌ప్రయాణాలపైనా ఆంక్షలున్నాయి. ప్రజలు ఉద్యోగులు మెట్రోరైళ్లనే వినియోగించుకోవాలని సూచించారు. 8 నుంచి 10వ తేదీవరకూ దేశరాజధాని అన్ని విద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. ప్రైవేటు కార్యాలయాలకు వర్క్‌ఫ్రంహోం చేసుకోవాలనిసూచించారు. విదేశీ అతిథులకు ఎలాంటి ఆరోగ్య పరిస్థితి తలెత్తినా తక్షణసేవలకోసం వివిఐపిల కాన్వాయ్‌ల వెంట 130 అంబులెన్సులు, 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. వివిఐపి కాన్వాయ్‌ల వెంట 130 అంబులెన్సులు 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ముఖ్యకూడళ్లలో 35 అగ్నిమాపక వాహనాలతోపాటు 500 మంది సిబ్బందిని మొహరించారు.

జి-20 శిఖరాగ్ర సదస్సు వేదిక ముందు దేశ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే 28 అడుగు ఎత్తయిన నటరాజ విగ్రహం ఏర్పాటుచేసారు. ప్రపంచ మంతా భారత్‌కు వస్తున్న వేళ మన దేశ కళాత్మకత, సాంప్రదాయాలకు ఇది నిదర్శనం అని ప్రధాని మోడీ స్వయంగా చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అష్టధాతు విగ్రహాలను తయారుచేసిన పద్ధతిలో రూపొందించారు. వెండి, బంగారం, జింకు రాగి, సీసం, తగరం, పాదరసం, ఇనుము మిశ్రమంతో తయారయిన విగ్రహాలను అష్టధాతు విగ్రహాలుగా పిలుస్తారు. చోజళుల కాలంనుంచి నాటిమైనపు కాస్టింగ్ అనే శిల్పపద్ధతిని ఉపయోగించి దీన్ని నిర్మించారు. అంటే ఎక్కడాకూడా అతుకులులేని విగ్రహంగా నటరాజ విగ్రహాన్ని రూపొందించారు.

## వారం - వర్జ్యం

**8-9-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
నవమి రా.07-42; మృగశిర మ.03-34
వర్జ్యం రా.12-26 ల 02-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతి ఏర్పాటు చేసుకుంటారు.

**మిథునం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విద్యార్థులకు విజయం లభిస్తుంది.

**తుల:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ప్రశాంతత కరువవుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** బంధువులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** వృత్తి ఉద్యోగులకు ఆశాజనకం. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ప్రయాణ సూచన.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:07/09/23

| DAY - SINGAM SERIES Dr No:203 | DAY - KUIL SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 645773 | 1st Prize Rs.100000/- 719928 |
| 2nd Prize Rs.7000/- 29023 | 2nd Prize Rs.7000/- 35128 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13585 13795 22242 51882 55824 | 06199 11905 18273 20076 60038 |
| 67199 68693 81041 89527 91628 | 65231 71936 83984 84653 86093 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2187 2568 2916 3201 3671 4045 5190 | 0890 1120 1585 3022 3351 6407 7381 |
| 7296 7897 8313 | 7547 8027 8835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0626 0989 1894 2609 3405 3409 3717 | 0437 1204 2038 2094 3924 4453 6577 |
| 6295 8089 9282 | 6730 8577 9687 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0340 2278 3929 5165 6514 7424 9357 | 0010 2035 3435 5076 6454 7436 9107 |
| 0617 2349 3944 5167 6529 7481 9362 | 0022 2316 3601 5082 6531 7502 9494 |
| 0740 2378 4022 5269 6584 7547 9544 | 0061 2325 3860 5172 6589 7692 9526 |
| 0789 2660 4034 5296 6627 7864 9649 | 0144 2335 3935 5296 6614 7767 9545 |
| 0852 2707 4327 5477 6651 7909 9655 | 0227 2368 3965 5356 6778 7917 9604 |
| 1497 2711 4364 5652 6762 7923 9660 | 0432 2645 4121 5370 6840 7958 9660 |
| 1843 2792 4389 5734 6786 7981 9711 | 0456 2706 4163 5534 6848 7983 9768 |
| 1883 2816 4430 5916 6844 8150 9837 | 0638 2759 4348 5597 6874 8025 9807 |
| 1939 2964 4518 5985 6941 8368 9911 | 0736 2815 4523 5933 6993 8142 9883 |
| 1953 3114 4688 6038 7026 8397 9934 | 1327 2825 4587 5995 7155 8197 9891 |
| 2074 3395 4862 6165 7037 8628 | 1422 2965 4631 6166 7178 8274 |
| 2122 3421 4868 6328 7156 8730 | 1483 3094 4722 6168 7183 8294 |
| 2145 3442 5016 6332 7317 8960 | 1657 3260 4920 6220 7185 8336 |
| 2191 3739 5052 6339 7357 9049 | 1706 3333 4945 6240 7212 8581 |
| 2213 3797 5076 6373 7404 9280 | 1941 3363 4986 6392 7239 8833 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:07/09/23

| DAY - ROSA SERIES Dr No:203 | DAY - DEAR SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 961497 | 1st Prize Rs.100000/- 257108 |
| 2nd Prize Rs.7000/- 86512 | 2nd Prize Rs.7000/- 76593 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10857 16266 20422 27018 45141 | 11891 12268 17918 19678 21043 |
| 59352 68305 68951 69299 82859 | 29604 44174 68201 73449 77825 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0107 0875 1861 2129 2497 4483 6982 | 1536 1702 1923 2253 2361 3653 5565 |
| 7910 8651 9490 | 6095 7361 9967 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0997 1539 1573 2937 4098 6300 8243 | 0200 1035 1064 1156 3940 6395 8984 |
| 8354 8489 8617 | 9244 9698 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1087 2163 3790 5917 6823 8937 | 0065 1465 3015 3939 5344 7705 9548 |
| 0150 1111 2175 3900 6035 6914 9033 | 0079 1554 3107 4055 5384 7801 9580 |
| 0213 1221 2286 4135 6138 7075 9087 | 0315 1718 3128 4172 5515 8081 9622 |
| 0275 1439 2335 4555 6143 7160 9120 | 0490 1848 3222 4173 5528 8132 9653 |
| 0302 1446 2544 4613 6275 7311 9188 | 0515 1930 3228 4393 5567 8255 9671 |
| 0305 1547 2768 4663 6277 7485 9190 | 0525 1991 3234 4499 6039 8500 9697 |
| 0340 1594 2863 4699 6282 7532 9247 | 0687 2166 3239 4569 6210 8518 9726 |
| 0432 1733 3005 4781 6308 7731 9353 | 0823 2356 3399 4655 6689 8577 9747 |
| 0446 1750 3019 4983 6482 7943 9466 | 0863 2371 3430 4717 7085 8850 9802 |
| 0463 1795 3116 5211 6499 8204 9685 | 0953 2424 3464 4800 7258 8880 9986 |
| 0507 1798 3134 5248 6511 8375 | 1087 2486 3501 4830 7358 8990 |
| 0532 1839 3250 5266 6643 8550 | 1088 2528 3639 4891 7461 9096 |
| 0761 1857 3531 5328 6680 8657 | 1241 2557 3711 4939 7487 9337 |
| 0878 1981 3622 5597 6681 8663 | 1335 2697 3790 5078 7623 9417 |
| 0936 2030 3780 5643 6798 8772 | 1443 2968 3821 5277 7627 9451 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:07/09/23

| DAY - THANGAM SERIES Dr No:203 | DAY - VAIRAM SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.100000/- 186400 | 1st Prize Rs.50000/- 681235 |
| 2nd Prize Rs.7000/- 45704 | 2nd Prize Rs.7000/- 08537 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10013 13912 18255 20480 60457 | 01486 02122 13775 17517 21366 |
| 60577 67328 67343 85667 96577 | 47856 53896 60621 66887 93123 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1566 1978 2330 2386 4190 4315 6775 | 1357 1935 2267 3106 3139 4047 4845 |
| 7678 8537 9484 | 5033 5986 9253 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0117 0316 1508 1517 2007 2987 3295 | 1452 2666 4740 4829 7023 8362 8496 |
| 6015 6229 7731 | 8844 9141 9883 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1641 2699 3620 5076 6847 8528 | 0024 2097 3468 5095 6436 8160 9139 |
| 0077 1741 2727 3743 5197 7113 8764 | 0108 2214 3500 5097 6444 8174 9274 |
| 0197 1751 2749 3812 5199 7205 8835 | 0248 2356 3510 5157 6628 8227 9421 |
| 0257 1808 2765 3874 5234 7216 8873 | 0579 2458 3589 5238 6642 8304 9437 |
| 0278 1844 2946 3999 5238 7422 9060 | 0657 2514 3692 5284 6724 8426 9444 |
| 0412 1957 2968 4012 5429 7703 9458 | 0814 2536 3811 5300 6934 8452 9512 |
| 0606 1982 3030 4149 5476 7778 9673 | 1096 2544 3822 5409 7511 8495 9642 |
| 0651 2019 3089 4171 5602 7867 9756 | 1101 2589 4020 5590 7615 8540 9814 |
| 0670 2057 3117 4242 5824 7970 9901 | 1106 2655 4208 5614 7627 8670 9943 |
| 0758 2141 3136 4284 5943 8034 9917 | 1298 2710 4437 5662 7726 8842 9977 |
| 0765 2263 3412 4399 6008 8075 | 1392 2795 4488 5820 7783 8856 |
| 0871 2301 3431 4482 6200 8281 | 1520 2883 4585 5863 7915 8998 |
| 0930 2312 3441 4606 6232 8284 | 1793 2894 4616 5893 7937 9070 |
| 1193 2347 3445 4675 6610 8334 | 1825 2910 4834 6167 8044 9074 |
| 1549 2606 3491 4917 6774 8364 | 1872 3201 5022 6234 8074 9117 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:07/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:203 | DAY - MANI SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 326914 | 1st Prize Rs.50000/- 276122 |
| 2nd Prize Rs.7000/- 99564 | 2nd Prize Rs.7000/- 08949 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02902 32167 33108 33554 77743 | 07626 07670 23815 25493 28822 |
| 79944 80181 84164 91476 91933 | 36438 36974 49336 67981 77856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2347 5022 5509 5916 6508 6893 7451 | 0884 2825 2923 3819 4766 5189 6601 |
| 7906 9383 9450 | 6960 7656 9983 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0270 1816 4193 7926 8228 8379 8467 | 0822 1875 3047 3415 4177 4704 4825 |
| 8661 8847 9047 | 6485 7954 9440 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1694 3202 4132 5498 7141 8281 | 0090 1374 2278 3766 5204 6525 8164 |
| 0148 1959 3230 4232 5552 7155 8490 | 0208 1406 2282 3820 5237 6641 8700 |
| 0208 1993 3258 4303 5672 7205 8535 | 0263 1502 2461 3844 5364 6690 8944 |
| 0485 2053 3362 4463 5762 7318 8834 | 0639 1504 2550 3865 5379 6811 9064 |
| 0535 2172 3392 4650 5875 7393 8971 | 0787 1520 2575 4097 5647 6973 9310 |
| 0675 2335 3553 4760 5921 7397 9087 | 0812 1549 2621 4383 5709 7022 9631 |
| 0750 2358 3673 5098 6022 7471 9416 | 0828 1579 2838 4462 5713 7039 9842 |
| 0833 2405 3681 5151 6475 7499 9419 | 0843 1599 3023 4477 5886 7100 9855 |
| 0910 2474 3701 5165 6563 7506 9876 | 0879 1871 3070 4509 5939 7216 9914 |
| 0999 2545 3774 5168 6630 7507 9972 | 0889 1911 3117 4593 5996 7270 9965 |
| 1136 2684 3951 5258 6749 7759 | 0956 2145 3213 4817 6262 7484 |
| 1148 2766 3960 5296 6986 7946 | 0970 2152 3237 4944 6267 7529 |
| 1177 2872 4094 5415 7000 7947 | 0975 2162 3457 5008 6285 7567 |
| 1291 2880 4120 5447 7063 7979 | 1139 2207 3520 5022 6446 7721 |
| 1365 3017 4123 5464 7118 7991 | 1267 2256 3589 5148 6474 7784 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:07/09/23

| DAY - KUMARAN SERIES Dr No:203 | DAY - VISHNU SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.50000/- 124447 | 1st Prize Rs.50000/- 145595 |
| 2nd Prize Rs.7000/- 55721 | 2nd Prize Rs.7000/- 36832 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02378 05609 11750 22983 27459 | 01348 10599 32913 44465 45747 |
| 30856 53825 68195 71735 88668 | 53377 56241 77312 83729 87388 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 2632 3095 4117 5720 7075 7282 | 0065 2549 2677 4488 6807 7588 7802 |
| 8320 9627 9981 | 8038 8889 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0413 0540 1205 3450 4095 4439 7412 | 0253 1088 1263 1840 2683 4543 4877 |
| 7936 8046 9967 | 4923 5599 8660 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1259 2045 3846 5240 6882 8269 | 0038 2053 4406 5424 6558 7763 9155 |
| 0322 1264 2357 3921 5292 6894 8597 | 0043 2254 4477 5570 6566 8124 9175 |
| 0349 1322 2456 4168 5422 6962 8659 | 0237 2337 4512 5594 6578 8274 9225 |
| 0728 1338 2522 4248 5662 6969 8823 | 0297 2664 4528 5676 6686 8370 9359 |
| 0824 1349 2542 4293 5692 7062 8949 | 0699 2870 4574 5690 6726 8384 9520 |
| 1013 1406 2657 4294 5756 7221 9115 | 0713 2957 4708 5698 6815 8438 9616 |
| 1017 1447 2724 4297 5807 7285 9480 | 0809 3271 4709 5704 6997 8496 9651 |
| 1028 1497 3104 4371 6239 7355 9567 | 0831 3274 4796 5708 7260 8548 9770 |
| 1121 1549 3110 4411 6243 7509 9725 | 0910 3316 4859 5883 7278 8657 9812 |
| 1154 1601 3251 4527 6291 7528 9946 | 0920 3666 4873 5963 7415 8702 9825 |
| 1157 1622 3314 4570 6412 7625 | 0957 3710 4914 6086 7437 8723 |
| 1190 1766 3482 4571 6494 7628 | 1162 3740 5030 6113 7500 8746 |
| 1213 1918 3565 4693 6711 7767 | 1253 4009 5095 6245 7503 8766 |
| 1217 1931 3581 4706 6756 8091 | 1574 4193 5188 6295 7551 8852 |
| 1238 1947 3779 4764 6786 8111 | 1602 4200 5291 6433 7678 8975 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:07/09/23

| SWARNALAXMI SERIES Dr No:203 | DAY - LION SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625262 | 1st Prize Rs.50000/- 135965 |
| 2nd Prize Rs.7000/- 47261 | 2nd Prize Rs.7000/- 79502 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14237 25541 36313 47741 58707 | 13628 24503 35467 46582 57143 |
| 69607 71105 71941 82830 93721 | 57805 68251 68977 81236 81489 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0822 1075 3074 5015 5918 6734 7201 | 0166 2451 3155 3513 4343 5468 6335 |
| 7819 8114 8309 | 8414 8875 9419 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0033 0485 2178 2954 3692 3943 4500 | 0867 1751 1788 2260 3684 4701 4818 |
| 5078 5771 8969 | 7706 8426 9512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0266 1761 3505 4542 5923 7710 8717 | 0028 1642 2929 4549 6034 7099 9107 |
| 0302 1786 3560 4625 5938 7751 8742 | 0274 1949 3001 4640 6165 7253 9149 |
| 0310 1938 3760 4641 6161 7797 8966 | 0309 1950 3017 4806 6204 7293 9157 |
| 0317 2150 3804 4644 6360 7874 9022 | 0404 2082 3048 4903 6239 7514 9243 |
| 0359 2498 3807 4724 6441 8004 9163 | 0593 2169 3489 4931 6269 7582 9290 |
| 0769 2725 3997 4795 6580 8209 9237 | 0676 2190 3534 4992 6382 7950 9528 |
| 0871 2789 4035 4824 6599 8244 9297 | 0801 2203 3606 5064 6441 7957 9534 |
| 0924 2806 4084 5012 6666 8261 9322 | 0815 2245 3659 5197 6525 8039 9584 |
| 1081 2923 4172 5097 6731 8336 9892 | 0827 2498 3669 5335 6622 8224 9806 |
| 1106 2960 4178 5487 6794 8376 9988 | 0926 2592 3984 5402 6714 8294 9988 |
| 1116 3038 4320 5579 7096 8479 | 0967 2609 4003 5521 6715 8528 |
| 1144 3100 4339 5605 7450 8520 | 0997 2792 4174 5615 6989 8651 |
| 1169 3192 4459 5700 7593 8603 | 1036 2841 4178 5673 7014 8732 |
| 1221 3251 4465 5818 7616 8613 | 1284 2907 4252 5794 7016 8903 |
| 1279 3325 4531 5836 7676 8703 | 1481 2921 4433 5925 7097 8910 |

# 'ఆరోగ్య ఆంధ్ర'గా తీర్చిదిద్దేందుకు 'జగనన్న సురక్ష'

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించనున్న జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం సచివాలయంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశ్రీ ట్రస్టు,పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని లైన్ డిపార్టుమెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషిచేయాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షను లైన్ డిపార్టుమెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, ఈ నెల 16 నుంచి ఏఎన్ఎం/సిహెచ్ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యా తిరుమల కృష్ణ బాబుకు సీఎస్ జవహర్‌రెడ్డి సూచించారు.ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు.

ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు,గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి కి ఆయన సూచించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు ఆయన సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నున్న మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి,ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని సెర్ప్ సిఇఒ ఇంతియాజ్‌ను సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు.

ఈ నెల 30 నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 685 మండలాల్లో ప్రణాళికా బద్ధంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు ఆయన సూచించారు.ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు, ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు. అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు.

అందుకు తగ్గట్లుగా ముందుగానే తగిన పరిమాణంతో మందులను కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అనుమతులు,నిధులను సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయంలో వేడుకగా

# గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని గురువారం ఉదయం కలియుగవైకుంఠం వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం వేడుకగా నిర్వహించారు. తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో రాత్రి 8గంటలనుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తి,శ్రీదేవిభూదేవి సమేత శ్రీకృష్ణస్వామికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశ ఆరాధన నిర్వహించారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం జరిపించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

**కాళీయమర్ధనుడికి విశేష అభిషేకాలు:**
శ్రీకృష్ణజన్మాష్టమిలో భాగంగా ఉదయం గోగర్భం డ్యామ్ వద్దవున్న ఉద్యానవనంలోని కాళీయ మర్ధనుడు శ్రీకృష్ణునికి పంచాభిషేకాలు చేశారు. అక్కడ ఉట్లోత్సవం జరిపించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, విజిఒ బాలిరెడ్డి దంపతులు, అధికారులు పాల్గొన్నారు. నేటి సాయంత్రం స్వామిఅమ్మవార్ల సమక్షంలో ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.

# గురువుకు హోమాలు, గోపాలునికి పూజలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తి లో గురువారం గురుదక్షిణామూర్తికి విశేష హోమాలు నిర్వహించారు.అలాగే ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోకులంలో గోవులకు, గోపాలునికి పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న గోశాలలో ఉన్న కృష్ణుని విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. దీపధూప నైవేద్యాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,ఉప కార్యనిర్వాహణాధికి ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, జె.వెంకట సుబ్బయ్య, ఇఇ నూకారత్నం గోశాల ఇన్‌చార్జి సురేష్‌రెడ్డిలు హాజరయ్యారు.

**దక్షిణామూర్తికి షోడశాభిషేకాలు**
చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతు దోష నివారణ పూజలకుకూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకరణలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు.

అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వ హించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద భక్తులు వరుసకట్టారు. ఉదయం ఆలయ ప్రధానా ర్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయంఎదుట కలశస్థాపన గావించారు.తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు.

# తిరుమలేశుని ఆలయం మీదుగా విమానాలు

## అభ్యంతరాలను పట్టించుకోని విమానయానశాఖ



**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలోని ఆనందనిలయం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణించడం, చక్కర్లు కొట్టడం నిషేధం. అయితే ఈ నిబంధనలను అతిక్రమించి తరచూ ఇటీవల విమానాలు ఆలయం మీదూగా ప్రయాణిస్తున్నాయి. ఇదీ వైఖానస ఆగమానికి విరుద్ధమని ఆగమసలహామండలి ఆందోళన వ్యక్తం చేస్తున్నా విమానయానశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తిరుమల ఆలయం మీదూగా విమానాలు వెళ్లడం నిషేదించింది. ఆ తరువాత గత నాలుగేళ్లుగా తరచూ విమానాలు ఆలయం మీదుగా వెళుతున్నా అభ్యంతరాలను విమానయానశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని శ్రీవారి భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం ఓ విమానం ఆలయంమీదుగా వెళ్లింది. బుధవారం సాయంత్రం 6గంటల సమయంలో విమానం ఆలయంపైనే వెళ్లడంతో భక్తులు, అర్చకులు ఆందోళన చెందుతున్నారు. సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండలవాడు విమాన వేంకటేశ్వరస్వామిగా కొలువై ఉన్నాడు. ఆనందనిలయంపై విమానాలు వెళ్లడం నిషేధం. టిటిడి అధికారులు కూడా ఇదే అభ్యంతరం తెలిపారు.

అయినా అటు విమానయానశాఖ గానీ, ఇటు టిటిడి అధికారులుగానీ కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అయితే తిరుపతి రేణిగుంట విమానాశ్రయం అధికారుల సమాచారం మేరకు ఎటిసి నుండి సంబంధిత విమాన పైలెట్లుకు సమాచారం అందిస్తున్నా ఆలయంమీదుగానే నడుపుతున్నారని చెబుతున్నారు.

# భక్తులకు ఇతోధిక సేవలు

## తెలంగాణా స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్ రవిప్రసాద్



**తిరుమల, సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని ఆలయాలకు విచ్చేసే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించి, మెరుగైన సేవలందించేందుకు కృషి జరుగుతుందని తెలంగాణారాష్ట్ర టిటిడి స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్ వై.రవిప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్మన్‌గా నియమితులైన ఆయన గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నియమాక ఉత్తర్వులను భూమన అందజేశారు.

# మందుల హోల్‌సెల్ దుకాణాలపై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు

## విజయవాడలో భారీగా బయటపడిన నాసిరకం మందులు, ఇద్దరిపై కేసు నమోదు

## వివిధ జిల్లాల్లోను మెడికల్ షాపులపై దాడి



పట్టుబడిన నాసిరకం మందుల్లో కొన్ని

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పలు మందుల దుకాణాలపై ఔషధ నియంత్రణ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భారీగా కాలం చెల్లిన,నాసిరకం మందులను గుర్తించి స్వాధీనంచేసుకున్నారు.మందులను,దుకాణాలను సీజ్ చేసారు.విజయవాడలో నాసిరకం మందుల దండా యధేచ్ఛగా సాగుతుంది. బ్రాండెడ్, జనరిక్ మందుల ముసుగులో వీటిని విరివిగా విక్రయిస్తున్నారు.ఈ అంశంపై ఔషదాల వినియోగదారులనుంచి భారీగా విమర్శలు వెల్లువెతున్నాయి.ఈ నాసిరకం మందులను భారీ ధరలకు తెలివిగానమ్మించి రిటైలర్స్ అమ్ముతున్నారు.ఇవి రోగనియంత్రణకు ఉపకరించని పరిస్థితి నెలకుని ఉంది.దీనిపై ఔషధ నియంత్రణశాఖకు ఫిర్యాదులు అందాయి.విజయవాడకు మందులు తెలంగాణా ప్రాంతం నుంచి తీసుకుని వస్తున్నారనే అభియోగాలు వచ్చాయి.దానికి తగినట్లుగానే తెలంగాణలో నాసిరకం మందులు కుంభకోణం ఇటీవల వెలుగులోకి వచ్చింది.ఈ క్రమంలో వన్‌టౌన్(పాతబస్తీ),గొల్లపూడిలోని వాసవీ ఫార్మా కాంప్లెక్స్‌ల్లోని దుకాణాల్లో ఔషధ నియంత్రణ అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు, ఏ మాత్రం అనుమానం రాకుండా ఏకకాలంలో అధికారులు జరిపిన తనిఖీల్లో రూ.లక్షలు విలువ చేసే నాసిరకం మందులను పట్టుకున్నారు.మందులను హోల్‌సేల్‌లో విక్రయించే వ్యాపారులు హైదారాబాద్ నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా ఈ ఔషదాలను కొనుగోలు చేసి,విజయివాడ నగరంతో సహా ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు తదితర జిల్లాల్లో రిటైల్ మందుల వ్యాపారులకు విక్రయిస్తున్నారు.వీరి నుంచే విజయవాడతో సహా పలు నగరాల్లో శాఖలున్న కొన్ని కార్పోరేట్ వైద్యశాలల ఫార్మావిభాగాలు మందులు కొనుగొలు చేస్తున్నట్లు సమాచారం.ఈ మందుల్లో గుండె సంబంధిత వ్యాధులకు, క్యాన్సర్, మధుమేహంకు, రక్తపోటుకు వినియోగించే ఔషదాలను సైతం డ్రగ్స్ కంట్రోల్ అధికారులు గుర్తించినట్లు సమాచారం.

ఔషధాలకు సంబంధించి నమునాలను ల్యాబ్స్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన మందుల్లో ఎక్కువ మందులను జనరిక్ మందులు పేరుతో అమ్ముతున్నారు.కొన్నింటిని బ్రాండెండ్ కంపెనీ మందుల పేరుతోమ అమ్ముతున్నారు.విజయవాడలో దాడులు జరుగుతున్న నేపథ్యంలోనే కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో డ్రగ్స్ కంట్రోలు అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో రూ.లక్షలు విలువ చేసే మందులు డ్రగ్స్ నియంత్రణాధికారులు స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ కంట్రోలు అధికారుల ఫిర్యాదును అనుసరించి ప్రస్తుతానికి విజయవాడ భవానిపురం పోలీసులు ఇద్దరు హోల్‌సెల్ మందుల వ్యాపారులపై కేసులు నమోదు చేసారు.

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో దేశంలోనే ఫస్ట్

## ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

## నిర్దేశిత లక్ష్యానికి మించి 1,24,311 కనెక్షన్లు మంజూరు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో మన రాష్ట్రం దేశంలోనే తొలిస్ధానంలో నిలిచింది, 2022-23 ఆర్థికసంవత్సరంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని అత్యధి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.ఇంధన శాఖ ప్రత్యేకకార్యాదర్శి కె.విజయానంద్ మీడియాకు తెలిపారు. 20 సూత్రాల అమలు కార్యక్రమం, 2022-23 ఫలితాల నివేదికను కేంద్రం విడుదల చేసిందని తెలిపారు. ఈ నివేదికను అనుసరించి వ్యవసాయ విద్యుత్తుకనెక్షన్లు మంజూరులో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో 24,852 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయాలని ఇంధన శాఖ లక్ష్యమన్నారు. అయితే 1,24,311 కనెక్షన్లను రైతులకు మంజూరు చేసామని వివరించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి,ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల ప్రోత్సహం,సహకారంతోనే ఇది జరిగిందన్నారు..దేశవ్యాప్తంగా 4,54,081 వ్యవసాయ పంపుసెట్లును విద్యుదీకరించాలని లక్ష్యం నిర్దేశించుకోగా 7,35,338 కనెక్షను మంజూరు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారన్నారు. అందులో 1.24 లక్షలు ఏపీలోనే ఉన్నాయన్నారు. ఇది మనరాష్ట్రం సాధించిన ప్రగతి అంశాల్లో ఒక్కటన్నారు. రాజస్థాన్ 44,770 కనెక్షన్లలక్ష్యంగా పెట్టుకోగా 99,137 కనెక్షన్లు మంజూరు చేసి ద్వితీయ స్ధానంలో, తెలంగాణ 25,148కిగాను 89,183 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేసి తృతీయ స్దానంలో ఉందన్నారు.పంజాబ్ కేవలం 524 కనెక్షన్లు మాత్రమే ఇచ్చిందన్నారు. పాండిచ్చేరి 45 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చి చివరి స్దానంలో నిలిచిందన్నారు.

# అతిసారంతో 50 మందికి అస్వస్థత

## పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స

## గ్రామాలకు కదలివచ్చిన అధికారులు



అతిరాసవ్యాధిగ్రస్తులను పరిశీలిస్తున్న అడిషినల్ డిఎం ఆండ్ హెచ్ఒ

**పగిడ్యాల, సెప్టంబరు 7,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం అంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాలలో అతిసార విజృంభించడంతో 50మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో రెండురోజులుగా చికిత్సపొందుతున్నారు. కొందరు నందికొట్కూరు పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలియడంతో గురువారం జిల్లా అధికారులు తరలివచ్చారు. బుధవారం రాత్రి నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ బీరవోలుగ్రామాన్ని సందర్శించి అతిసార రావడానికి కారణాలపై అరాతీశారు. తాము అప్రమత్తం చేసేవరకు సమాచారం ఎందుకు ఇవ్వలేదనీ ఆశాకార్యకర్త, ఎఎన్ఎంపై డిఎంఆండ్‌హెచ్ఓ అసహనం వ్యక్తం చేశారు.అతిసరా అదుపులోకి తేచ్చేందుకు జాపాడుబంగ్లా, బ్రహ్మణకొట్కూరు, పారుమంచాల ప్రాథమిక అరోగ్యకేంద్రాలను నుంచి వైద్యులను, సిబ్బందిని పిలిపించాలనీ ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్‌ను అదేశించడంతో తెల్లవారేసరికి ఆయా ప్రాథమిక అరోగ్యకేంద్రాల నుండి వైద్యులు, అరోగ్యసిబ్బంది వచ్చి చికిత్సలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది అయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తాగునీటివల్ల అతిసార వచ్చిందనీ అర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచిండంతో అప్రమత్తమై తాగునీటి కారణంగా అతిసార వచ్చిందాలేకా మరేమైనా కారణాలు ఉన్నాయాఅనీ నీటిని పరీక్షల నిమిత్తం లేరేటరీకి పంపారు. అంతటితో అగకుండా నీటిసరఫారాను పూర్తిగా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేపట్టాలనీ డిఎంఅండ్ హెచ్ఎం సూచనమేరకు నీటిసరఫరా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు సర్పంచ్ శేషన్న, పిఎస్ ఉపేంద్రారెడ్డిచేపట్టారు.

గ్రామపంచాయతీ సిబ్బంది వీధులను శుభ్రం చేయించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా అరోగ్యసిబ్బంది వీధుల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నీటిని కాచి చల్లార్చి తాగాలనీ సూచిస్తున్నారు. అనారోగ్యాల బారిన పడిన వారికి వారి ఇంటివద్దనే మందులు అందజేస్తున్నారు. సమాచారం తెలియడంతో ఎంఎల్‌ఏ ఆర్థర్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించి అతిసార సోకిన బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా వైద్యాధికారి డాక్టర్ మోహన్‌తో మాట్లాడి వైద్యులు సిబ్బంది అవసరమైతే జిల్లా వైద్యాధికారితో మాట్లాడుతాను అతిసరా అదుపులోకి తెచ్చేందుకు తగిన చర్యలుతీసుకోవాలనీ ఎంఎల్‌ఏ సూచించారు.

జిల్లా అడిషినల్ డిఎంఅండ్ హెచ్ఎం కాంతారావు నాయక్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. 24గంటలు అందుబాటులోవుంది వైద్య సేవలు అందించాలనీ డాక్టర్ మోహన్‌కు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి మంజుల వాణి అంజనేయనగర్, బీరవోలు గ్రామాలను సదర్శించారు. అంజనేయనగర్‌లో నీటిని సరఫరాచేసే విద్యుత్‌మోటర్ వద్ద, ట్యాంక్‌లవద్ద పైపులైన్ లీకేజి వల్ల నీటికారణంగా అతిసరావచ్చిందనీ గ్రామస్తులు చెపుతున్నారనీ పైప్‌లైన్ లీకేజిలేకుండా ట్యాంక్‌ల వద్ద పరిశుభ్రంగా వుండేవిధంగా చూసుకోవడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎంపిడిఓ బివి.రమణకు సూచించారు.

నీటిసరఫరాలో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో తెలియడంలేదనీ నిశితంగా పరిశీలిస్తున్నామనీఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యధికారి మోహన్ అతిసారా అదుపులోకి వస్తుందనీ తెలిపారు.

# అనంత కోర్టు ఉద్యోగిని హేమలత నిజాయితీ

## తమిళనాడు భక్తుల బంగారు గొలుసు అప్పగింత



**తిరుమల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ క్యూలైన్‌లో వెళుతున్న అనంతపురంకు చెందిన హేమలత,తలారి రామాంజనేయులు దంపతులకు బంగారు గొలుసు కనిపించింది. ఈ బంగారు గొలుసును దంపతులు నిజాయితీగా అక్కడి సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించి బాధిత భక్తులకు అందించేలా చూశారు.

గురువారం ఉదయం అనంతపురం జిల్లా కోర్టులో స్టెనోగా పనిచేస్తున్న హేమలత, భర్త రామాంజనేయులు శ్రీవాణిబ్రేక్ దర్శనంలో క్యూలైన్‌లో వస్తుండగా 2.5తులాల బంగారు చైను కనిపించింది. ఈ చైనును భర్త సహకారంతో అక్కడ విదుల్లో ఉన్న భద్రత సిబ్బందికి అప్పగించారు. సిసిటివి ఫుటేజీ ఆధారంగా తమిళనాడుకు చెందిన భక్తులు పోగోట్టుకున్నట్లు గుర్తించారు. వెంటనే బాధిత భక్తులకు ప్రసారసాధనం ద్వారా తెలియజేశారు.

ఆలయం వెలుపల దర్శనానంతరం ఈ బంగారు చైనును హేమలత దంపతుల సమక్షంలోనే భద్రత సిబ్బంది బాధిత భక్తులకు అప్పగించారు. తమ గొలుసును నిజాయితీగా తెచ్చి ఇచ్చినందుకు ఆ దంపతులకు తమిళనాడు భక్తులు, భద్రత సిబ్బంది అభినందించారు.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. యావత్ మానవాళి జీవనాన్ని ఛిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి ఛాయలు ఇంకా వదిలిపోలేదనే చెప్పొచ్చు. అక్కడక్కడ రకరకాల రూపంలో కన్పిస్తూనే ఉన్నది. మరొకపక్క సీజన్ మారినప్పుడల్లా వచ్చే వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా డెంగ్యూ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి సోకింది. వీటన్నింటి కంటే మించి కేన్సర్ వ్యాధి విస్తరించడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసలు భారత్‌లో ప్రజారోగ్యం కాపాడడంలో ఎంత సమర్థవంతంగా వైద్యవ్యవస్థ ఉందో మొన్న కరోనా టైమ్‌లో బయటపడింది. ఎందుకోఏమోకానీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించడంలో, మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కరోనా రక్కసి విజృంభణ సమయంలో కనీస వసతుల సంగతి దేవుడెరుగు. ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థ ఎలావుందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీస వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారిలోనే కేన్సర్ లాంటి వ్యాధులు వేగంగా వ్యాప్తి చెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. పొగతాగే వారేకాదు వారు పీల్చివదిలేసిన బీడీ, సిగరెట్ పొగలను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా యేటా అసువులు బాస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల్లో రకరకాల వ్యాధులు సోకుతున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోవడం లేదు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడమే. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలుగూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? ఆ అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం నేటికీ అమలుకు నోచుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగే వారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. ఒక్క భారత్‌లోనే 2030 నాటికి ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్ పొగలో 4,500 ప్రమాదకరమైన విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. దీనిని పారద్రోలేందుకు చట్టాలు చేసినా అందువల్ల ఉపాధికోల్పోయేవారి గూర్చి పట్టించుకోకపోవడంతో ఆ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు ఉత్పత్తులను, వినియోగాన్ని తగ్గించాలనుకోవడం అవివేకమే అవుతుంది. పొగాకు మూలంగా సంభవిస్తున్న అర్థాంతర మరణాల వల్ల కోటిముప్పైరెండు లక్షల కోట్ల వరకు దేశం నష్టపోతున్నదని అంచనా. విషతుల్యమైన ఈ పొగాకు సాగులో భారత్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. ఇప్పటికీ దేశంలో పదకొండు లక్షల ఎకరాల్లో పొగాకును పండిస్తున్నారు. దాదాపు ఆరువేలఐదువందల కోట్ల రూపాయలకుపైగా విదేశీ మారకద్రవ్యాలను సంపాదిస్తున్నదని పొగాకు బోర్డే చెప్పుకుంటున్నది. మరొకపక్క ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు,ప్రదేశాలు లేవు. పొగాకుపై ఆధారపడి ప్రత్యక్షంగానో, పరోక్షంగానోదాదాపు నాలుగున్నర కోట్ల మంది జీవిస్తున్నారు. వీరిలో పొగాకు పండించే రైతులు అరవైలక్షల మందికిపైగా ఉండగా మరో రెండు కోట్లమంది కూలీలు పొగాకు సాగులో పని చేస్తున్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అమలు చేయలేని, ఆచరణ సాధ్యం కానీ చట్టాలు చేస్తే నవ్వులపాలవుతారు.

# అక్షరాస్యత ప్రయోజనాలపై అవగాహన పెంచాలి

**ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడిబయట పిల్లలసంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచబ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతులేకపోవడం, చదువుమానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు, పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థంచేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

అక్షరాస్యత అంటే చదవడం,రాయడం, సంఖ్యా నైపుణ్యాల పెంచుకోవడానికే కాదు జీవితాన్ని ఫలవంతం చేసుకోవడానికి అని యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) తొలిగా 1965లో ఆలోచన చేసింది. ఆ తర్వాత ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన నిరక్షరాస్యత నిర్మూలనపై మంత్రిత్వశాఖ ప్రపంచ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈఅంశాన్ని చర్చకు తీసుకువచ్చింది.ఆ తర్వాత 1966వ సంవత్సరంలో యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ సెప్టెంబర్ 8వ తేదీన ప్రపంచ లేదా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించింది.అక్షరాస్యత అంటే చదవడం,రాయడం,సంఖ్యాశాస్త్రం తెలుసుకోవడానికే కాదు మూఢత్వం నుంచి మనిషి విముక్తి కావడానికి దోహదపడుతుందని కూడా యునెస్కో ప్రకటించింది. కాని ప్రపంచవ్యాప్తంగా ఎన్నిదేశాలు ఈ ప్రాధాన్యతను గుర్తించి ఆచరణలో పెట్టాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.2023 సంవత్సరంపు తాజా సమాచారం ప్రకారం 204ప్రపంచ దేశాల సగటు అక్షరాస్యత శాతం 86.3 శాతం. మొత్తం 132 దేశాలలో గ్రీన్‌లాండ్, ఉత్తరకొరియా, ఉజ్బె కిస్థాన్ అనేమూడు దేశాలలో మాత్రం నూరు శాతం అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఆ తర్వాత వరుసగా 99.97 శాతంతో ఉక్రె యిన్, 99.92 శాతంతో శాన్‌మేరినో,99.89 శాతంతో లెవియా, 999.89 శాతంతో ఎస్టోవియా, 99.83 శాతంతో జెకో రిపబ్లిక్,99.82 శాతంతో లిథియానియా, 99.80 శాతంతో తజకిస్థాన్, 99.77 శాతంతో అజర్‌బైజాన్, 99.78 శాతంతో కజికిస్థాన్ దేశాలు తర్వాత స్థానంలో ఉన్నాయి. అత్యల్ప అక్షరాస్యత రేటు కలిగిన10దేశాలు ఎక్కువగా ఆఫ్రికా ఖండంలోనే ఉన్నాయి. నైజర్,గినియా, సౌత్ సుడాన్, మాలి,సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, బుర్కినా,ఫాసో, సోమాలియా, ఆఫ్ఘనిస్థాన్, బెనిన్,చాద్ దేశాలు అత్యల్ప అక్షరాస్యత రేటును కలిగి ఉన్నాయి. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఏవిధంగా జరుపుకోవాలో కూడా యునెస్కో తెలియచేసింది.అందులో మొదటిది రీడథాన్ నిర్వహించడం.అంటే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పొరుగువారిని సమీ కరించి రీడథాన్‌ను నిర్వహించడం. ఇందులోపాల్గొనేవారు కొంత సమయం లేదా కొన్ని పేజీలు చదవమని నిర్దేశించడం. ఆపైవారు చదివిన వాటి గురించి చర్చించేలా వారిని ప్రోత్సహించడం.రెండో అంశం పుస్తకాలను దానం చేయడం. పుస్తక విరాళాలను అంగీక రించే మీస్థానిక లైబ్రరీలేదా కమ్యూనిటీ సెంటర్‌ను ఎక్కడఉందో తెలుసుకొని మీ పాతపుస్తకాలలో కొన్నింటిని విరాళంగా ఇవ్వడం. మీరు మీ ప్రాంతంలోని వెనుకబడిన పాఠశాలలకు కొత్తపుస్తకాలను అందించడం ద్వారా అక్షరాస్యతకు మద్దతు ఇవ్వవచ్చు.మూడో అంశం పుస్తకాల షాపును సందర్శించడం.మీకు ఇష్టమైన పుస్తకాల షాపుకు వెళ్లడం,మీకు ఆసక్తిని కలిగించే పుస్తకాలను కొనుగోలు చేయడం. అదేవిధంగా మీ ప్రాంతంలోని పుస్తక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం ప్రోత్సహించాలి. నాలుగో అంశం కొత్త భాష నేర్చుకోవడం. అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపరచడానికి కొత్త భాషనేర్చుకోవడం గొప్పమార్గం. ఆన్‌లైన్‌లో మీరు నేర్చుకోవాలను కొనేభాషకు కోర్సుల వివరాలు తెలుసుకొని నేర్చుకోవడం ప్రారంభించాలి. మీరునేర్చుకొనే భాషలో చదవడం, రాయడం, మాట్లాడటం ప్రారంభించాలి. అయిదో అంశం లైబ్రరీలో వలంటీర్‌గా చేరడం, లైబ్రరీలకు వెళ్లి మీకుతెలిసిన భాష గురించి ఇతరులకు చెప్ప డం, పుస్తకాలు చదవాలనుకొనే వారికి సహకారం అందించడం, చదవడం, రాయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలియచేయడం వంటిపనులు నిర్వహించడం. ఇక భారతదేశం విషయానికి వస్తే సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు పథకాలు రూపొందిస్తున్నప్పటికీ లక్ష్యం



సాధిస్తామనే నమ్మకం కనుచూపు మేరలో కనిపించడం లేదు. భారతదేశంలో మొత్తంగా సగటున 70.3శాతం అక్షరాస్యత ఉండగా దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన 10రాష్ట్రాల జాబితాలో 94 శాతంతో కేరళ ప్రథమ స్థానంలో ఉంది.86.2 శాతంతో ఢిల్లీ 2వస్థానంలో, 86శాతంతో ఛండీఘర్ 3వస్థానంలో,82.8 శాతంతో హిమాచల్ ప్రదేశ్ 4వస్థానంలో 82.3 శాతంతో మహారాష్ట్ర 5వస్థానంలో, 80.1 శాతంతో తమిళనాడు 6వస్థానంలో, 78.8 శాతంతో ఉత్తరాఖండ్ 7వస్థానంలో,78శాతంతో గుజరాత్ 8వ స్థానంలో, 76.3 శాతంతో పశ్చిమబెంగాల్ 8వస్థానంలో, 75.8 శాతంతో పంజాబ్ 9వస్థానంలో, 75.6శాతంతో హర్యానా 10వ స్థానంలోఉంది. మిగి లిన రాష్ట్రాల విషయానికి వస్తే కర్ణాటకలో 75.4 శాతం, మేఘాలయలో 74.4శాతం, ఛత్తీస్‌ఘర్‌లో 70.3 శాతం, మధ్యప్రదేశ్‌లో 69.3 శాతం,ఉత్తరప్రదేశ్‌లో 67.7శాతం, జమ్మూకాశ్మీర్‌లో 67.2శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 67శాతం, జార్ఖండ్‌లో 66.4 శాతం, రాజస్థాన్‌లో 66.1 శాతం, బీహార్‌లో 61.8 శాతంఉంది. అణగారిన వర్గాల సభ్యులను అక్షరాస్యత శక్తి ద్వారా ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం ద్వారా కేరళ ఈ ఘనతను సాధించింది. నాలుగు సంవత్సరాల వ్యవధిలో అంటే 2016 నుండి 2020వరకు ఆ రాష్ట్రంలో 1,08,057మంది నిరక్షరాస్యులు అక్షరాస్యుల సమూహంలో చేరారు. అక్షరాస్యులుగా మారిన వారిలో గిరిజన సమాజం కూడా ఉంది. 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ అక్షరాస్యత ఉద్యమంలో లక్ష్యాలను సాధించగలిగింది. ఆనందించాల్సిన విషయం ఏమిటంటే కేరళవాసులేకాదు, రాష్ట్రానికి వలస వచ్చిన వారు కూడా కనీస అక్షరాస్యత స్థాయిని సాధించారు. ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన ఢిల్లీలో అందరికి అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య కారణంగా86.2 శాతం అక్షరాస్యత స్థాయికి చేరుకొంది.ఢిల్లీ ప్రభుత్వం ఆన్‌లైన్ పాఠశాలను ప్రారంభించడంవంటి దూరదృష్టి కార్యక్రమాలతోపాటు విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన మౌలికమార్పుల నేపథ్యంలో సానుకూల మార్పువచ్చింది.ఢిల్లీ 86.2శాతం అక్షరాస్యతతో భారత దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన టాప్ 10రాష్ట్రాల జాబితాలో 2వస్థానంలో ఉంది. కేంద్రపాలిత ప్రాంతమైన ఛండీఘడ్ 100 ప్రభుత్వపాఠశాలల్లో బాల ప్రాజెక్టును ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టు కింద కొత్త లాంగ్వేజ్ ల్యాబ్‌లు, సోషల్ సైన్స్ ల్యాబ్‌లు, స్టడీటూర్లు,నాలెడ్జ్‌పార్కులు మొదలైన కార్యక్రమాలు విద్యార్థులలో అభ్యాస ఫలితాలను మెరుగుపరుచుకుంది. మారుతున్న ప్రపంచ పోకడలను గమనించిన కొన్నిరాష్ట్రాలు చెప్పుకోదగ్గ అభివృద్ధిని కనబరచగా, మరికొన్ని ఇప్పటికీ అక్షరాస్యత శాతం మెరుగుపర్చుకోవడానికి కష్టపడుతూనేఉన్నాయి. భారతదేశంలో బీహార్, ఆంధ్రప్రదేశ్,రాజస్థాన్‌లలో అక్షరాస్యతశాతం మెరుగుపడాల్సిన అవసరంఉంది. ప్రపంచంలో 140కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం అంత సులభం కాదు.అయినా భారతదేశం ఎప్పటికప్పుడు తనఅక్షరాస్యతా స్థానాన్ని మెరుగు పర్చుకొనే ప్రయత్నంచేస్తూనే ఉంది. అందులో భాగంగానే కేంద్రప్రభుత్వం కొత్త కేంద్రప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది. 2022-23 మొదలుకొని 2026-27 వరకు ఐదేళ్ల కాలం అమలు పరిచేలా 'న్యూఇండియా లిటరసీ ప్రోగ్రామ్' ప్రారంభించింది. మొత్తం రూ.1037.90 కోట్ల ఆర్థికవ్యయంతో దీనిని అమలు చేయనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ. 700 కోట్లు. మరో రూ.337.90 కోట్లు రాష్ట్రాలవాటాగా దీనిని అమలు చేయనున్నారు. 15ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సుగల 500 కోట్ల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వీలుగా దీనిని అమలు చేయడం ఎన్.ఎల్.పి లక్ష్యం.ఈ పథకంలో ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాశాస్త్రం, క్లిష్టమైన జీవన నైపుణ్యాలు, వృత్తినైపుణ్యాల అభివృద్ధి, ప్రాథమిక విద్య, నిరంతరం విద్య అనే ఐదు భాగాలు ఉన్నాయి. ఈపథకం లబ్ధిదారులను రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోని సర్వేయర్లు మొబైల్ యాప్‌లో ఇంటింటికి సర్వే చేసి గుర్తిస్తారు.అక్షరాస్యులు కాని వారు మొబైల్ యాప్ ద్వారా ఎక్కడినుండైనా నేరుగా నమోదు చేసుకోవడం ద్వారా కూడా పథకం ప్రయోజనాన్ని పొందవచ్చు. భారతదేశంలో అక్షరాస్యత శాతం కొంత కాలంగా మెరుగుపడింది. రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ విధానాల రూపకర్తలు దీన్నిమరింత మెరుగ్గా చేయడానికి పెద్ద ప్రణాళికలను కలిగి ఉన్నారు. ప్రభుత్వం 2025 నాటికి ప్రాథమిక పాఠశాలలో సార్వత్రిక పునాది అక్షరాస్యత.సంఖ్యాజ్ఞానాన్ని సాధించడం అత్యవసర లక్ష్యంగా జాతీయ మిషన్‌గా ప్రకటించింది. ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడి బయట పిల్లల సంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతు లేకపోవడం, చదువు మానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు,పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థంచేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది. ●

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



అబ్రహాం లింకన్

# సంపద వికేంద్రీకరణే సమస్యకు పరిష్కారం!

గడీల సుధాకర్‌రెడ్డి

పేదరిక నిర్మూలనకు కృషి ఏ మాత్రం జరగకుండానే ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు వస్తూన్నాయి, పోతూన్నాయి. పేద వాళ్ల నిరుపేదలుగా మారుతూ కటిక దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతూ నరకప్రాయ జీవితాలను అనుభవిస్తున్నారు. సరైన కూడు, గుడ్డ,వసతి లేక జీవితాలను వెళ్లదీస్తున్నారు. అన్నమో రామచంద్రా అంటున్న అభాగ్యులకు ఈ దేశం ఆలవాలమైపోతున్నదనడానికి ఈ రోజుల్లో నగరాల్లోని, పట్టణాల్లోని అన్నదాన కార్యక్రమాలే ప్రత్యక్ష ఉదాహరణ. నిత్యాన్నదాన కేంద్రాలు ఈ దేశంలో కోకొల్లలు.చేపను పట్టివ్వడంకంటే చేపను సొంతంగా పట్టుకోవడం నేర్పాలనే చైనా సామెత స్ఫూర్తి మనదేశ రాజకీయనాయకుల మెదళ్లకు ఎందుకు ఎక్కడం లేదో? కల్తీ ఆహారంతో దేశ ప్రజలందరూ రోగగ్రస్త జీవనం వెళ్లదీస్తున్నారు.పాలకులకు అన్నిరకాల కల్తీ నివారణపై పట్టింపులేదు ఎందుకనో. మౌలిక సదుపాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికొదిలేసి అనుచిత ఉచిత పథకాలు అమలు చేయడం ఈ దేశ రాజకీయాలకు పట్టిన దరిద్రం. మొదట అది తొలగిపోతేనే ప్రజాపక్ష రాజకీయాల ద్వారా ప్రజల సంక్షేమానికి అసలైన దారులు వేయబడతాయి. మన 77యేళ్ల స్వాతంత్ర్యానికి అర్థం పరమార్థం. ఎంత వరకైతే ప్రజలు ఉచిత పథకాల కోసం ఆశపడతారో అంతవరకు ఈ దేశ అభివృద్ధి అర్థరహితంగానే మారుతుంది అనేది నగ్నసత్యం. ఇప్పుడు ఓట్లకొరకు మీ గడప దగ్గరికి వస్తున్ననాయకులను ఉచిత విద్య, వైద్య, ఉచిత మంచి నీళ్లు, ఇంకా అందరికి ఆహ్లాదకరమైన వసతి గృహాలు ఇంకెప్పుడు అని అడగాలి. ఎన్నికల దుబారా ఖర్చులను నిలిపివేసేలా ప్రజలు ముందుకొచ్చి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసేలా నాయకుల్లో మార్పును తీసుకురావాలి. అప్పుడే సామాన్యునికి మేలు జరుగుతుంది. పాలకులు ధనతంత్రానికి స్వస్తి పలకాలి. జనతంత్రానికి దారులువేయాలి. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి నీతి నిజాయితీతో ముందుకెళ్లి పేదల గుండెల్లో నిలిచిపోవాలి. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేసిన దాఖలాలు లేవు. ఎంతసేపు ధన వ్యామోహంతో ప్రపంచ కుబేరులుగా మారడానికే ప్రైవేటీకరణ పెట్టుబడి విధానాలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడమే గాక అన్నదాతలను విద్యార్థులను ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పాలకులు మారినా పాలసీలు మారకపోవడం గత మూడు దశాబ్దాలుగా కొనసాగడం ఈ దేశ సామాన్య ప్రజల దురదృష్టం. పేద, ధనిక తేడాలు హస్తిమశకాంతరంగా పెరుగుతున్నాయి. అయినా మోసకారి ధన పిపాస రాజకీయ నాయకుల స్వభావంలో ఇసుమంత మార్పు కన్పించడం లేదు. ప్రపంచ కుబేరుల సరసన చేరే దురదృష్ట రాజకీయాల వల్ల గ్రామాలు మద్యపాన వధ్యశిలకు బలవుతుండగా నగరాలు,పట్టణాలు కాలుష్య కాసారాలై ప్రకృతి విధ్వంసంతో పర్యావరణ అసమతుల్యతతో కరోనా లాంటి మరెన్నో మహమ్మారులకు మానవ జాతి బలికావడం జరుగుతుంది. సగటు మనిషి జీవనంలో అసంతృప్తి. ఎందుకు బతుకుతున్నాంరా ఈ దుష్ట ప్రపంచంలో కాలుష్యకాసార వాతావరణంలో అనేది ఆకాశానికెగసి పడుతుంది. అయినా అర్థం చేసుకుని ముందుకెళ్లే ప్రజాపక్ష, పర్యావరణ రక్ష రాజకీయాలు ఇంకెప్పుడు?వ్యక్తిగత ఆస్తులకు పరిమితి విధించే మౌలికసంస్కరణలు అత్యవసరం. రాజకీయ దుబారా ఖర్చులు అరికడితే అదే సర్వరోగ నివారిణిగా సమాజప్రగతికి సోపానమవుతుంది. పాలకులుమారాలి. ప్రజలుచైతన్యవంతులు కావాలి. అప్పుడే దేశంలో అపసవ్య పోకడలనుండి విముక్తిపొంది సవ్యదిశలో జీవనం గడపడానికి ఆస్కారం ఏర్పడి రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు రహదారి వేసినట్లవుతుంది. నదులు లేనిచోట వంతెనలు నిర్మాణంచేసే రాజకీయ హామీలకు స్వస్తిపలకాలి. స్వేచ్ఛా సమానత్వ సౌభ్రాతృత్వ పునాదికై నాయకులు కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## పోటాపోటీ పథకాలు వద్దు

**శాసనసభ** ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందుగానే రాజకీయ పార్టీలన్నీ గెలుపుకోసం అడ్డదారులు తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. అధికార పార్టీకి చెక్‌పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెన్షన్ డబ్బుల్ని నాలుగువేలకు పెంచుతాం అనగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగువేల పదహారుకు పెంచుతున్నట్టు కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే అమలు చేయడం ఆశ్చర్యం కలిగించింది. తాజాగా దళితబంధు రూపాయలు పది లక్షల్ని కాంగ్రెస్ 12 అనగానే 15 లక్షలకు మేము రెడీ అన్నట్లుగా బిఆర్‌ఎస్ ఆలోచనలు గుప్పుమన్నాయి. కేవలం ఓట్ల కోసమే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా, రైతుబంధు పథకాలవల్ల రాష్ట్రం దివాలా తీసిన విషయం తెలియనిది కాదు. పైగా ప్రతిసంక్షేమ పథకంలో అర్హుల కన్నా అనర్హులే అధికంగా ఉన్నారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలకు బానిసకావడం ఆందోళన కలిగిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అందరూ మోసగాళ్లే

**తెలంగాణ** ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్‌ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని విభజిత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నేనుండనని, దళితుడిని ఆ పదవిలో కూర్చుండబెడతానని,ఇలామాట్లాడిన కెసిఆర్ ఆ తరువాత తన మాటలను మరిచిపోయారు. రాష్ట్రం తనచేతుల్లోకి వచ్చాకసోనియాగాంధీ మొహం అయినాచూడలేదు. దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు.కానీ తనకుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. బిజెపి కూడాఎన్నోసార్లు మాట తప్పింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అంతరిస్తున్న జాతీయ పక్షి

**దేశవ్యాప్తంగా** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. తిరుపతి మహానగరంలోనూ ఇస్కాన్ సారథ్యంలో అతిపెద్ద ఎత్తున కోలాహలంగా తిరునాళ్లు నిర్వహణ జరుగుతున్న సందర్భంలో నెమలి పక్షి పింఛములను మోపులు మోపులుగా,హరేకృష్ణ రహదారిపై బాహాటంగా విక్రయిస్తున్నారు. అటవీ సమీప నివాసులు తమ ఉపాధి నిమిత్తం ఈ పక్షిజాతి అంతరింపునకు దోహదపడుతూ, పూజించతగ్గ జాతీయ పక్షి విలువ తెలియక తమ ద్రవ్య సంపాదనకు, వేటకై ఆరాటపడుతూ సంచరిస్తున్నారు.

-ఉ.ప్రభాకర్, తిరుపతి

## ప్రశ్నలకు జవాబు చెప్పగలరా?

**బిజెపి** నాయకుల్లారా ఎన్నికల ముందు రాష్ట్రాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు చేస్తున్నది, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నది మీరు కాదా! ధరలను అమాంతం పెంచేసి ఎన్నికల సమయంలో వాటిని తగ్గిస్తున్నది మీరుకాదా? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇలా చేస్తున్నది మీరు కాదా!తాజాగా వంటగ్యాస్ ధరలను రూ.200 తగ్గించింది. ఎందుకు? మహిళలపై ప్రేమతోనా? మహిళలపై మీకు నిజంగా అంత ప్రేమ ఉన్నట్టయితే ఈ పని ముందే ఎందుకు చేయలేదు? ప్రతిపక్షాల వారు నిలదీస్తే ధరలను పెంచడం తగ్గించడం మా చేతుల్లో ఉండదని గ్యాస్ కంపెనీలే ఆ పని చేస్తామని చెప్పి తప్పించుకునే మాట ఇప్పుడు మాత్రం గ్యాస్ ధరలను తగ్గించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇచ్చిన ఈ బహుమతిని వెనక్కు తీసుకోరని గ్యారంటీ ఏమిటి? కాంగ్రెస్ ఏం చేసినా తన స్వార్థం కోసం ఓటు రాజకీయాలు చేస్తుంటుందని ఆ పార్టీని విమర్శిస్తుంటే మీరు చేస్తున్నదేమిటి?

-మిథునం, హైదరాబాద్

## మహిళా విశ్వవిద్యాలయం పేరుమార్చాలి

**శతాబ్ది** ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేయాలి. మహిళా సాధికారత సాధనలోభాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ సూచన మేరకు మహిళల విద్య కోసం ప్రత్యేకంగా 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోని బాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.తర్వాత1950లో కోఠిలోని ప్రస్తుత భవనంలోనికి మార్చారు. గతయేడాది ఈ కాలేజీని రాష్ట్రంలో తొలి తెలంగాణమహిళా యూనివర్సిటీగా రాష్ట్ర ప్రభుత్వం రూపాంతరం గావించింది. శతాబ్ది ఉత్సవాలు, బతుకమ్మ పండుగ ఒకేసారి నిర్వహిస్తునందుకు బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం గావించుటకు విద్యావేత్తలు తోడ్పడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఇల్లలకగానే పండుగ కాదు

**ప్రతిపక్షాల** వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతి దాంట్లో వంకలు పెడుతుంటారు. అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే.ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకివస్తే వారూఇలాంటి పనులే చేస్తారు. ప్రస్తుత పరిస్థితులలో పాలనకన్నా కత్తిమీద సాము చేయడం సులభం.

-రాశి, హైదరాబాద్

# పేరులో ఏముంది.. జాతి గౌరవం ముఖ్యం!



డాక్టర్ తిరునవారి శేషు

పేరులో ఏముంది అనుకుంటారు కానీ పేరు వ్యక్తి ప్రాంతం, జాతి,ఔన్నత్యాన్ని , ఉనికిని మూలాలను తెలియచేస్తుంది. భారతదేశంలో జరగబోతున్న జి-20 దేశాల సమావేశానికి వస్తున్న విదేశీ ప్రతినిధులకు ఆహ్వానితులకు సెప్టెంబర్ 9న భారత రాష్ట్రపతి ఇస్తున్న విందుకి ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని కాకుండా ది ప్రెసిడెంట్ ఆఫ్‌భారత్ పేరుతో ఆహ్వానాలు పంపటం వివాదాస్పదం అవుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం సెప్టెంబర్ 18 నుండి నిర్వహించే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఇండియా పేరుని భారత్‌గా మార్చడానికి బిల్లులేదా తీర్మానం చేయబోతున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశాన్ని ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏ పేరుతో పిలవాలనే వివాదం రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంనుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగ ముసాయిదాని ఆమోదించే క్రమంలో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడైన హెచ్.వి కామత్ ఆర్టికల్ 1లో ప్రస్తావించిన ఇండియా దట్ ఈజ్ భారత్ అనే పదంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెండు పేర్లు కాకుండా భారతదేశాన్ని హిందుస్థాన్ భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు పెట్టాలని ప్రతిపాదించినవారు అప్పటినుండి పేరు విషయంలో వివాదం కొనసాగుతూనే ఉంది. అనేక సందర్భాలలో మన దేశాన్ని ఇండియా పేరు స్థానంలో భారత్ అనేపేరుతో పిలవాలని ప్రతిపాదనలు వచ్చినా అవి కార్యరూపం దాల్చలేదు. భారతదేశానికి జంబూ ద్వీపం,హిందుస్థాన్, ఇండియా,భారత్ అనే పేర్లు ఎలా వచ్చాయనే దానికి చాలా రకాలైన కథలు కథనాలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ భారతదేశాన్ని పర్షియన్లు హిందుస్థాన్ అని పిలిచేవారు. బ్రిటిష్ వలస పాలన మొదలయ్యే దాకా మనదేశాన్ని హిందుస్థాన్ అనే పిలిచేవారు కానీ భారతదేశంలో బ్రిటిష్ పాలన మొదలైన తర్వాత బ్రిటిష్ వారు మనదేశం పేరుని ఇండియాగా మార్చారు అనే అభిప్రాయం కూడా ఉంది. మెగస్తనీస్ రాసిన ఇండికా అనే గ్రంథం నుండి ఇండియాకి ఆ పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంటే దుష్యంతుని కుమారుడైన భరతుడు పరిపాలించిన దేశం కాబట్టి భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. భారతదేశానికి ఏ పేరు ఎలా వచ్చినా ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో అటు భారత్ ఇటు ఇండియా అనే పేరుని ప్రభుత్వ ప్రైవేట్ కార్యక్రమాలలో విరివిగానే వాడారు అనేది వాస్తవం. కాలానుగుణంగా ప్రపంచంలో అనేక దేశాలు అలాగే దేశంలోని అనేకరాష్ట్రాలు, నగరాలపేర్లు మారిన సందర్భాలను చూస్తూనే ఉన్నాం.ఇటీవల టర్కీ తన పేరుని తుర్కియే గాను, గతంలో పర్షియా పేరు ఇరాన్‌గాను మన పొరుగుదేశాలైన బర్మా పేరు మయన్మార్‌గాను, బ్రిటిష్ అన్నవాళ్లను చెరిపిస్తూ సిలోన్ పేరుశ్రీలంకగాను, మాసిడోనియా పేరుని నార్త్ మాసిడోనియాగాను మార్చుకున్నాయి. జకోస్లేవికియా విడిపోతున్న సందర్భంలో చెక్ స్లోవేకియాగా రెండు దేశాలు కొత్త పేర్లతో ఏర్పడ్డాయి.భారతదేశంలో కూడా వివిధరాష్ట్రాలు తమ రాష్ట్రాల పేర్లను మార్చుకున్నాయి. పశ్చిమబెంగాల్ పశ్చిమబంగా గాను, ఒరిస్సా ఒడిస్సాగాను అస్సాం అసోంగాను, ఉత్తరాంచల్ ఉత్తరాఖండ్‌గాను మద్రాస్ తమిళనాడుగాను ఇటీవల కేరళ రాష్ట్రం పేరుని కేరళంగాను మార్చుకున్నాయి. తమ దేశాల సంస్కృతిని చరిత్రను ప్రతిబింబించడానికి వలసవాద బానిసత్వ భావజాలం నుండి బయటపడటానికి అనేక దేశాలు తమ దేశాల పేర్లను మార్చుకుంటున్నాయి. అదే క్రమంలో బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వం నుండి బయటపడటానికి బ్రిటిష్‌వాళ్లు పెట్టిన ఇండియా పేరుని వాడకుండా భారత్ అనే ఒకేపేరుతో పిలవాలని ప్రభుత్వం పేరుమార్పు ప్రతిపాదనలు తెలుస్తున్నట్లుగా చెబుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇండియా దట్ ఈస్ భారత్ అని పేర్కొన్నారు. అంటే భారత రాష్ట్రాల సమాఖ్య అనిఅర్థం. రాజ్యాంగంలో భారత్ ఇండియా రెండు పేర్లకి ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. అయితే ఈ రెండు పేర్ల విషయంలో అనేక సందర్భాల్లో వివాదం ఏర్పడినప్పుడు కోర్టుల జోక్యాన్ని కోరినప్పుడు 2016లోను 2020లోనూ మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా మార్చాలని దాఖలైన పిటిషన్ల విషయంలో దేశాన్ని ఏ పేరుతోనైనా బేషుగ్గా పిలుచుకోవచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన టిఎస్ ఠాకూర్ జస్టిస్ బాబ్డేలు వ్యాఖ్యానించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రాజ్యాంగం గుర్తించిన రెండుఅధికారిక నామాలలో ఇండియాను తొలగించాలంటే ఆర్టికల్ వన్‌కి సవరణలు ప్రతిపాదించాలి. ఆ ప్రతిపాదన పార్లమెంటులో సాధారణ మెజార్టీతో కాకుండా టుథర్డ్ మెజార్టీతో (66 శాతం) ఆమోదించాలి. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పేరుమార్పు ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇటీవల జరిగిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో దేశంలోని మూడుక్రిమినల్ లాల పేర్లు భారత న్యాయ సంహిత,భారత సాక్ష్యబిల్,భారతీయ నాగరిక సురక్ష సంహితలుగా మార్చిన క్రమంలోనే మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా అధికారికంగా మార్చేప్రతిపాదన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో పెట్టబోతున్నారనే వార్తలు బలంగా వినపడుతున్నాయి. పేరు మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని విపక్షాలు ప్రశ్నిస్తుంటే మారిస్తే మీకు వచ్చే అభ్యంతరం ఏమిటని అధికార పక్షం ఎదురు ప్రశ్నిస్తుంది. పేరు మార్పు ప్రతిపాదన కూడా రాజకీయ రంగు పులుముకున్నట్లుగానే కనపడుతుంది. వలసవాద బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వంనుండి బయటపడటానికి పేరుమార్పు ప్రతిపాదన తెస్తున్నాం అని అధికారపక్షం చెబుతుంటే 28విపక్ష పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమిని దెబ్బతీసే రాజకీయ వ్యూహంలో భాగంగా దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించి ప్రజల ముందు చర్చకురాకూడదనే రాజకీయ వ్యూహంలో భాగంగానే పేరు మార్పు ప్రతిపాదన తెస్తున్నారని విపక్షాలు భావిస్తున్నాయి. కొన్ని అంశాల పట్ల రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో కాకుండా దేశం విశాల ప్రయోజనాల దృష్టితో ఆలోచన చేయాలి. పార్టీల ఎత్తుగడలు రాజ కీయ వ్యూహాలు ఎలా ఉన్నా ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల మనోగతమే ప్రభుత్వాల ఆచరణాత్మకం కావాలి. పేరుమార్పు దేశ ప్రతిష్ట జాతి గౌరవాన్ని పెంచేది అయితే అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదు. ●

# దృష్టి మరల్చేందుకే సనాతన రగడ

## కేసులన్నీ చట్టపరంగా ఎదుర్కొంటా

### తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 7:** సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను బిజెపి వక్రీకరిస్తోందని డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నారు. ఈ విషయంలో తనపై నమోదైన అన్ని కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని తెలిపారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం తెలిసిందే. బిజెపి శ్రేణుల నుంచి తీవ్రస్థాయిలో ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఆయన స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీని ఉదయనిధి విమర్శించారు. ఆయనను ప్రపంచ యాత్రికుడు అంటూ ఎద్దేవా చేశాడు. మణిపూర్‌లో జరుగుతున్న హింసపై ప్రశ్నలను ఎదుర్కొవడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లుగా బిజెపి ఇచ్చిన హామీలేవీ నెరవేర్చలేదు. ప్రజా సంక్షేమానికి మీరు ఏం చేశారన్నదే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతున్న ప్రశ్న. ఈ నేపథ్యంలోనే బిజెపి నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. దీన్ని వారు తమని తాము రక్షించుకోవడానికి ఆయుధంగా వాడుకొంటున్నారు అని ఉదయనిధి అన్నారు. గౌరవప్రదమైన పదవుల్లో ఉండి ఇలా అపవాదులు మోపుతున్నందునకు నేనే మీ పై కేసులు పెట్టాలి. కానీ మీ మనుగడ కొనసాగానికి ఇదే ఆధారమని నాకు తెలుసు. బతుకుతెరువుకు మీరు మరో మార్గం తెలియదు. అందుకే మీపై కేసులు పెట్టొద్దని నిర్ణయించుకున్నా. మేం డిఎంకె వ్యవస్థాపకుడు, ద్రవిడ దిగ్గజం అన్నాదురై రాజకీయ వారసులం. మేం ఏ మతానికి వ్యతిరేకం కాదని అందరికీ తెలుసు అని ఉదయనిధి అన్నారు. ఏ మతమైనా ప్రజలను సమానత్వం వైపు నడిపిస్తూ, సౌభ్రాతృత్వాన్ని బోధించినట్లయితే నేనూ ఆధ్యాత్మికవాదినే. ఒకవేళ ఏదైనా మతం కులాల పేరిట ప్రజలను విభజిస్తూ అంతరానితనం, బానిసత్వాన్ని బోధిస్తే అలాంటి మతాన్ని వ్యతిరేకించే వారిలో నేను ముందుంటాను అని గతంలో అన్నాదురై అన్నట్లు తెలిపారు. బిజెపి వీటిని అర్థం చేసుకోకుండా కేవలం బురదజల్లే ప్రయత్నాల్లో మాత్రమే ఉందని ఉదయనిధి అన్నారు. మోడీ, ఆయన బృందం పూర్తిగా ఈ కార్యక్రమాల్లోనే నిమగ్నమైందని విమర్శించారు. తమిళనాడులో డిఎంకె తరహాలో కేంద్రంలో బిజెపి ఒక్క ప్రగతిశీల పథకమైనా ప్రవేశపెట్టిందా? అని ప్రశ్నించారు. మణిపూర్ హింస వంటి అంశాల నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించేందుకు మోడీ, ఆయన బృందం తన వ్యాఖ్యల్ని ఆయుధంగా మలచుకుంటోందన్నారు.



## చంద్రుడిపై ఎకరం స్థలం రూ.10వేలు

### భార్యకు ఇచ్చిన కానుక

**కోల్‌కతా, సెప్టెంబరు 7:** ఇటీవల భారత్ చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతం అయిన నేపథ్యంలో జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు చంద్రుడిపైకి తమ స్పేస్ క్రాఫ్టులను పంపాలని నిర్ణయించాయి. త్వరలోనే చంద్రుడిపై ల్యాండర్లు, రోవర్ల ట్రాఫిక్ అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ సంగతి అలా ఉంచితే ఓ భర్త తన భార్యకు చంద్రుడిపై ఎకరం స్థలాన్ని కానుకగా ఇవ్వడం ఆసక్తిగొలుపుతోంది. లూనా సొసైటీ ఇంటర్నేషనల్ అనే సంస్థ చంద్రుడిపై స్థలం అమ్మకాలు సాగిస్తోంది. పశ్చిమబెంగాల్‌లోని ఝర్ గ్రామ్ జిల్లాకు చెందిన సంజయ్ మహతో, అనుమిక దంపతులు. వాళ్లది ప్రేమ వివాహం. చందమామను అందిస్తానని పెళ్లికి ముందు సంజయ్ మహతో అనుమికకు హామీ ఇచ్చాడట. తన భార్య పుట్టినరోజు రావడంతో లూనా సొసైటీ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అతడు ఎకరం స్థలాన్ని రూ.10వేలకు కొని, ఆ సర్టిఫికెట్‌ను భార్యకు కానుకగా ఇచ్చాడు.

భార్య అనుమిక కళ్లలో ఆనందం చూసి సంజయ్ మహతో ముగ్ధుడయ్యాడు. కాగా చంద్రుడిపై ప్లాట్ కొనుగోలుకు ఏడాది పట్టిం దట. చంద్రుడిపై స్థలం ఎవరికీ చెందినది కాక పోవడంతో, అక్కడ ప్రైవేట్ ఓనర్ షిప్ సాధ్యం కాదు. అయితే కొన్ని సంస్థలు చంద్రుడిపై స్థలాన్ని విక్రయిస్తూ, వినియోగదార్లకు ఆ స్థలం తాలూకు సర్టిఫికెట్లను అందిస్తున్నాయి. ఇది చెల్లుబాటు అవు తుందా; లేదా అని ఆలోచించకుండా కొందరు కొను గోళ్లకు ముందుకు వస్తుండడం ఆశ్చర్యం కలిగించే అంశం.

## రాజ్యసభలో 25వరకూ పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్లులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** రాజ్యసభలో 25 ప్రభుత్వ బిల్లులు ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లోఉన్నాయి. పంచాయతీ ఎన్నికల కోసం 1992లో ప్రతిపాదించిన ఇద్దరుపిల్లల నిబంధన బిల్లుకూడా ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉంది. ఇతరత్రా ఢిల్లీ అద్దె సవరణ బిల్లు 1997 కూడా ఆమోదం పొందలేదు. అద్దె, మరమ్మతులతోపాటు అద్దెకున్నవారిని ఖాళీచేయించే విధానాలను రూపొందించిన బిల్లును కూడా సవరణబిల్లు తెచ్చారు. ఇక టెలికామ్ రెగ్యులేటరీ అధారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ చట్టంలో కూడా కొన్ని సడలింపులు తెస్తున్నారు. రెగ్యులేటర్ల నియామకానికి సంబంధించి ఈ సడలింపులు తెస్తోంది. సహజంగా బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులు సభ రద్దుకావడంతో మురిగి పోతాయి. అయితే రాజ్యసభలో మాత్రం రద్దుతో సంబంధంలేకుండా ఈ బిల్లులు ఉంటాయి. ఈ సభలో ప్రవేశపెట్టిన అన్ని పెండింగ్ బిల్లులు లైవ్ రిజిష్టరుతో ఉంటాయి. ప్రభుత్వం ఉపసంహరించుకుంటే తప్ప ఈ బిల్లులన్నీ సజీవంగానే ఉంటాయి. 1992లోని రాజ్యాంగం 79వ సవరణ బిల్లులో పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఇద్దరుపిల్లల నిబంధనను పాటించాలి. ఈ బిల్లుకు సవరణలు తెచ్చే అంశంపై ఉన్న బిల్లు పార్లమెంటులోనే పెండింగ్‌లో ఉంది. రాజకీయ పార్టీలమధ్య ఏకాభిప్రాయ సాధన లేకపోవడంతో ఈబిల్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. 2005లో లోక్‌సభలో సమాజ్‌వాదినేత అఃలేష్ యాదవ్ ఇచ్చిన ప్రశ్నకు లిఃతపూర్వక సమాధానం ఇచ్చింది. ఇతర బిల్లులు పరంగా చూస్తేమున్సిపాలిటీల షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణ బిల్లు 2001, విత్తన బిల్లు 2004, భారతీయ వైద్యం, హోమియోపతి, ఫార్మసీ బిల్లు 2005, ట్రాయ్ సవరణ బిల్లు2008, గనులశ్శాఖ సవరణ బిల్లు 2011, అంతర్‌రాష్ట్ర వలసకార్మికుల క్రమబద్దీకరణ ఉపాధి, సేవా నిబంధనల సవరణ బిల్లు 2011 వంటివి ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉన్నాయి. తమిళథనాడులో శాసనమండలి రద్దుబిల్లు 2012, భవనం ఇతర నిర్మాణరంగ కార్మికుల సంబంధిత చట్టాల సవరణ బిల్లు 2013, ఉపాధికల్పన కార్యాలయాలు విధిగా వేకెన్సీల ప్రకటన2013 బిల్లు, రాజస్థాన్ శాసనమండలి బిల్లు 2013, రిజిస్ట్రేషన్ 2013నాటి బిల్లుకు సవరణ తెచ్చే బిల్లు, ఢిల్లీ రెంట్ రద్దుబిల్లు 2013 వంటివి ఉన్నాయి. వీటితోపాటే 2013నాటి అస్సాం శాసనమండలి బిల్లు, 2013 నాటి ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలో ప్రాతినిధ్యం, తిరిగి సర్దుబాట్లు మూడో బిల్లు, వక్ఫ్ ఆస్తులు, తొలగింపు, ఆక్ర మణలు సవరణల బిల్లు 2014, రాజ్యాంగంలోని ఎస్టీ ఉత్తర్వుల సవరణ బిల్లు 2019 అస్సాంకు సంబంధించిన బిల్లుపెండింగ్‌లో ఉంది.

## 'నిషిమురా' తోక చుక్క మళ్లీ 400 యేళ్లకు కానీ కనిపించదు!



**టోక్యో, సెప్టెంబరు 7:** సౌర వ్యవస్థలో ఓ అరుదైన తోక చుక్క ఈ నెల 12న కనిపించనుంది. దీని పేరు నిషిమురా. జపాన్ శాస్త్రవేత్త హిడియో నిషిమురా దీన్ని ఈ యేడాది ఆగస్టు 12న తొలిసారి కనిపెట్టారు. ఇది కిలోమీటర్‌పరిమాణంలో ఉంటుంది. భూమికి 80మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ నెల 12న ఇది వెళ్లనుంది. ఉత్తరార్ధ గోళంలోని వారికి ఇది స్పష్టంగా కనిపించనుంది. ఇప్పుడు దీన్ని చూడలేని వారికి మరో అవకాశం ఉండదు. ఎందుకంటే 400 ఏళ్ల తర్వాతే మళ్లీ ఇది భూమికి సమీపంగా వస్తుంది. నేరుగా కంటితో కాకుండా ఏదైనా పరికరం సాయంతో దీన్ని స్పష్టంగా చూడవచ్చు. ఆకాశంలో ఇది ఉన్న స్థానం దృష్ట్యా నేరుగా కంటితో చూస్తే అస్పష్టంగా అనిపిస్తుంది. తెల్లవారుజాము సమయంలో, సూర్యోదయానికి అరగంట ముందు ఈశాన్య దిక్కున నింగివైపు చూస్తే ఈ తోక చుక్క కనిపిస్తుంది. సూర్యుడికి చేరువ అయ్యే కొద్దీ ఇది మరింత ప్రకాశవంతంగా మారుతుంది. కానీ భూమి పై నున్న వారికి కనిపించదు. మంచి బైనాక్యులర్ సాయంతో కచ్చితమైన దిశలో చూస్తే ఇది కనిపిస్తుందని నాసా సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్ స్టడీస్ మేనేజర్ పాల్ చోడాస్ సూచించారు. సెప్టెంబర్ 17న సూర్యుడికి ఇది చేరువగా వెళుతుంది.

## మేం ఉక్రెయిన్‌కు అణు తూటాలను ఇస్తున్నాం

### బహిరంగంగా వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఉక్రెయిన్‌కు డిప్లిటెడ్ యురేనియంతో చేసిన అణు తూటాలను అందించనున్నామని అమెరికా బహిరంగంగా ప్రకటించింది. ఆ దేశానికి ప్రకటించిన బిలియన్ డాలర్ల సైనిక సాయంలో భాగంగా ఈ చర్యను చేపట్టినట్లుపేర్కొంది. ఉక్రెయిన్ ఆక్రమిత భాగాల నుంచి రష్యా దళాలను పారదోలడానికి వీటిని వినియోగించనున్నారని అమెరికా పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కీవ్‌లో పర్యటిస్తున్న వేళ ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ ప్యాకేజీలో భాగంగా 120 ఎంఎం యురేనియం ట్యాంక్ తూటాలు ఎం1 అబ్రామ్ ట్యాంకులు, ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు, లాంగ్ రేంజ్ రాకెట్ లాంచర్లు, శతఘ్ని గుండ్లు ఇవ్వనుంది. సాయుధ వాహనాలకు ఉండే కవచాలను ఛేధించడానికి వీటిని వినియోగిస్తారు. త్వరలోనే ఉక్రెయిన్‌కు 31 ఎం1 అబ్రామ్ ట్యాంకులు అందనున్నాయి. ఇవి వినియోగించేందుకు వీలుగా ఈ తూటాలను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా ఎన్ని యురేనియం రౌండ్లను అందిస్తోందో మాత్రం అమెరికా వెల్లడించలేదు. ఇప్పటికే ఈ రకం తూటాలను ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రష్యా హెచ్చరించింది. గతంలో ఉక్రెయిన్‌కు ఛాలెంజర్ 2 ట్యాంకులు వినియోగించేందుకు వీలుగా బ్రిటన్ యురేనియం తూటాలను అందించింది. అమెరికా ఇవ్వటం మాత్రం ఇదే తొలిసారి. అణ్వాయుధాలు తయారు చేయడానికి యురేయినం వినియోగిస్తారు. డిప్లిటెడ్‌యురేనియం అమర్చిన తూటాను పేల్చితే ఓ బలమైన ఆయుధం వలె పనిచేస్తుంది. ఈ క్రమంలో ట్యాంకులకు అమర్చే బలమైన లోహ కవచాలను కూడా చీల్చుకుని వెళుతుంది. దీనికి తోడు అది కొన్ని వందల డిగ్రీల సెంటిగ్రేడ్ వేడిని అందుకొంటే స్వయంగా మండుతుంది. అమెరికా 1970 నుంచి వీటితో కవచ ఛేదక తూటాలను తయారు చేయడం మొదలుపెట్టింది. దీంతోపాటు ట్యాంక్ కవచాలు తయారుచేసే మిశ్రమాల్లో కూడా వాడుతోంది. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డియూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లో కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనావేశారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డిప్లిటెడ్ యురేనియం వాడినట్లు ఆరోపణలున్నాయి. ఈ దెబ్బకు ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హీరోషిమా, నాగసాకీ కంటే అత్యధిక రేడియేషన్ ఉందని నిపుణులు చెబుతున్నారు.



# జి20 అతిథులకు అపూర్వ ఆతిథ్యం

## మూడురోజుల పాటు ఢిల్లీలో అంతర్జాతీయ సందడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీలో మొట్టమొదటిసారిగాజరుగుతున్న జి20 దేశాల కూటమి సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. ఆతిథ్యదేశాల అధినేతలు, ప్రతినిధులకు మునుపెన్నడూ చూడని విధంగా ఆతిథ్య ఏర్పాట్లుచేస్తున్నారు. ఆహ్వానాలనుంచిభద్రత, వసతులకల్పన తదితర పనులపై కేంద్రంప్రత్యేశ్రద్ధచూపిస్తోంది. ఈనెల 9,10 తేదీల్లో జరిగే సదస్సుకు ప్రపంచనేతలు ఒక్కొక్కరుగా ఇప్పటికే ఢిల్లీచేరుకుంటున్నారు. సదస్సు జరగనున్న ప్రగతి మైదాన్‌లోని భారత మండపం ప్రాంగణాన్నిర భారతీయ సంస్కృతిని చాటేలా తీర్చిదిద్దారు. విదేశీ అతిథులను ఆకట్టుకునేలా ఘనంగా ఏర్పాట్లుచేసారు. ఇక న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో సువిశాల పార్కింగ్ సదుపాయం, ప్రత్యేకారిడార్ సహా అన్ని ఏర్పాట్లుపూర్తిచేసింది. 70 మంది వివిఐపిల విమానాలు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతాయి. ఎయిర్‌ఫోర్స్ వన్ సహా కొన్ని విమానాలను పాలయం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోపార్కు చేస్తారు. అత్యవసర పరిస్థితులకోసం లక్నో, జైపూర్; ఇండోర్, అమృత్‌సర్‌లలోని నాలుగు రిజర్వు ఎయిర్ పోర్టులను సిద్ధంచేసారు. సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్టునుంచి అత్యవసర విధులకోసం ఎయిర్‌ఫోర్స్, ఎన్‌ఎస్‌జి హెలికాప్టర్లను మాత్రమే టేకాఫ్, ల్యాండింగ్‌కు అనుమతిస్తారు. దేశాధినేతలకు ఆహ్వానం పలికేందుకు ఢిల్లీ ఎయిర్ పోర్టులో మూడు ఆతిథ్య లాంజ్‌లు సిద్ధంచేసారు. వీటిలో వారు తమ నిబంధనలు పూర్తిచేసు కుని వేగంగా వెళ్ళిపోవచ్చు. జి20 సదస్సువేదికగా భారత్ డిజిటల్ రంగంలో తన సామర్థ్యానిన్ర ప్రపంచానికి చాటి చెప్పనుంది. ఆధార్,యుపిఐ సహా డిజిటల్ ఇండియా ప్రస్థానాన్ని అతిథుల కళ్లకు కట్టేలా ఏర్పాట్లుచేసారు. దేశం సాధించిన సాంకేతిక విజయాలను వర్చువల్ రియాలిటీషోతో ప్రదర్శనిస్తారు. దీనితోపాటు ఆస్క్ గీత అనే అప్లికేషన్ వినియోగించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దీనితో ఎవరైనా జీవితానికి సంబంధించిన ప్రశ్నలకు భగవద్గీత ఆధారంగా జవాబులు తెలుసుకోవచ్చని సమాచార సాంకేతికశాఖ అధికారులు తెలిపారు. అలాగే జి20 సదస్సుకు వచ్చే విదేశీ అతిదులకు భారతీయ సాంప్రదాయ శాఖాహార వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఉత్తరభారతావనికి చెందిన మొగలాయి వంటకాలతోపాటు దక్షిణాది వంటకాలు, ప్రఖ్యాత ఢిల్లీ చాందినీచౌఐక్‌నుంచి వివధ రకాల చాట్‌పదార్థాలు, తృణధాన్య వంటకాలను అతిథులకు వడ్డించనున్నారు. అలాగే ఢిల్లీలోకి వచ్చే ప్రతి ఒక్కరినీ స్కాన్‌చేసే సిసిటివిల్లో ముఖగుర్తింపు సాంకేతికతను కృత్రిమ మేథతో జోడించారు. చిత్రాలతోపాటు ఆడియో డేటాను ఇది సేకరించగలదని పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రికార్డయిన నేరస్థుల ఫోటోలతో ఇది సరి పోల్చుకుని అధికారులకు వెంటనే సమాచారం అంది స్తాయి. న్యూఢిల్లీమున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో మొత్తం 16వేల స్మార్ట్ విద్యుద్దీపాలను ఏర్పాటుచేసారు. జి20 సదస్సుకు వస్తున్న దేశాధినేతలకు బంగారం వెండిపాత్రల్లో విందు వడ్డిస్తున్నారు. భారతీయ సాంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా పాత్రలు సిద్ధంచేసారు. ఓసంస్థకు కాంట్రాక్టు అప్పగించి చేయించారు. ఒక్కోపాత్రకు ఒక్కో విశిష్టత ఉందని చెప్పారు. ముందు వివిధ రాష్ట్రాల్లో పర్యటించామని భారత సంస్కృతికి అద్దంపట్టేలా వీటిని తయారుచేసినట్లు తెలిపారు. దక్షిణభారతంలో పర్యటించి అరిటాకు డిజైన్ ఉన్న కంచాన్ని తయారుచేసారు. జాతీయ పక్షి నెమలి ఆకృతిలో మంచినీరు అందించే పాత్రలురూపొందించారు. పానీయ పాత్రలపై పుష్పాలు, లతలను ముద్రించారు. పండ్లు అందించేందుకు నెమలి పింఛం ఆకృతిలో ప్లేట్ సిద్ధంచేసారు.వెండి కంచంలో భారత జాతీయ చిహ్నాం మూడు సింహాలను ముద్రించారు. భారతీయ సంస్కృతికి అద్దంపట్టేలా కేంద్రం తయారుచేయించి సిద్ధంచేసింది.



## అతిథులకు స్పెషల్ మెనూ స్ట్రీట్ ఫుడ్స్, మిల్లెట్స్ డిషెస్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తోంది. జి20 సదస్సుకు ఢిల్లీ ముస్తాబైంది. 20 దేశాల కూమటి నేతల సమావేశానికి సర్వం సిద్ధమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 9, 10 తేదీల్లో జి20 నేతల సదస్సు జరగనుంది. విదేశీ అతిథుల కోసం భారతీయ సంప్రదాయ విందును అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్‌తో పాటుగా మిల్లెట్స్‌తో చేసిన డిషెస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. భారతీయ ప్రాంతీయ వంటకాలను మెనూలో చేర్చారు. జి20 సమావేశానికి దేశ రాజధాని నగరం ఢిల్లీ ముస్తాబవుతోంది. సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు, అధికారులకు రుచికరమైన భారతీయ స్ట్రీట్ ఫుడ్, చిరుధాన్యాలతో తయారు చేసిన తినుబండారాలను అందిచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో లభించే నోరూరించే స్ట్రీట్ ఫుడ్ కూడా మెనూలో చేర్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండే చిరుధాన్యాలతో చేసిన వంటకాలను దేశాధినేతలకు, వారితో పాటు వచ్చే అధికార బృందాలకు రుచి చూపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వాతావరణానికి తగినట్లుగా, అత్యుత్తమ స్థాయి పోషక విలువలతో కూడిన డిషెస్, స్నాక్స్ సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, జి20 సదస్సు పది కాలాల పాటు గుర్తుండిపోయే విధంగా జి20 తోటను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు తమ తమ దేశాలకు చెందిన ఓ మొక్కను ఈ తోటలో నాటబోతున్నారు. ఈ సదస్సు జరిగే భరత మండపం ప్రాంగణంలో ఈ తోటను పెంచుతారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిద దేశాల నేతల కుటుంబసభ్యులు భారత్ సందర్శనను మధుర జ్ఞాపకంగా గుర్తుంచుకోవడానికి వీలుగా మన దేశంలోని సుప్రసిద్ధ హస్తకళలపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. అదేవిధంగా షాపింగ్ కోసం నేషనల్ గేలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌కు తీసుకెళ్తారు. ప్రపంచ నేతలు బస చేసే హోటళ్లు వినూత్నమైన, సృజనాత్మకమైన పద్ధతుల్లో రకరకాల చిరుధాన్యాల వంటకాలను తయారుచేయడంలో పోటీ పడుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలకు, ప్రతినిధి బృందాలకు ఇవ్వబోయే బహుమతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా మన దేశంలోని హస్త కళలు, టెక్స్‌టైల్, చిత్రకళ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బహుమతుల్లో ఆత్మీయత కనబడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రులకు సూచించారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన సందేశం ప్రతిబింబించే విధంగా బహుమతులను ఎంపిక చేస్తున్నారు. ప్రతీ అడుగులోనూ భారతీయత ప్రతిబింబించేలా ఏర్పాట్లు, మెనూ, బహుమతులు సిద్ధం చేస్తున్నారు.

## విదేశీ ప్రతినిధులకు యుపిఐ చెల్లింపులపై అవగాహన

### జి20 ప్రతినిధుల ఖాతాల్లోకి రూ.1000 జమ

## భారత్‌లో యుపిఐ చెల్లింపులు చేసుకునేందుకు వెసులుబాటు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సదస్సుకోసం భారత్‌కు వస్తున్న విదేశీప్రనిధుల ఖాతాల్లో వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వం జమచేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇదంతా కేవలం భారత్‌లో యుపి లావాదేవీలు ఏ తీరున జరుగుతున్నాయో అవగాహన కల్పించేందుకేనని కేంద్రం ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. యుపిఐ చెల్లింపులతో భారత్‌లోనగదు రహిత లావాదేవీలు ఎలా జరుగుతున్నాయో వారే ఆచరణాత్మకంగా అవగాహన పెంచుకునేందుకు ఈ చర్యలుచేపట్టిందని తెలుస్తోంది. తద్వారా విదేశీప్రతినిధులు భారత్‌లో తొలిసారి యుపిఐ చెల్లింపులుచేసేలా ప్రోత్సహిస్తోంది. యుపి వ్యాలెట్‌లలో వెయ్యివరకూ సొమ్ములు డిపాజిట్‌చేయనుంది. తమ ఫోన్లనుంచి యుపిఐ ద్వారా చెల్లింపులుచేసేందుకు వెసులుబాటు కల్పించింది. యుపిఐని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించింది. యుపిఐని భారత్ స్వయంగా అభివృద్ధిచేయగా చిల్లర చెల్లింపుల పరంగా ఎన్నో రికార్డులు సృష్టించింది. ఈక్రమంలోనే భారత్ సక్సెస్‌చేసిన యుపిఐ చెల్లింపులు ఇతర దేశాల్లోకూడా అమలవుతున్నాయి. యుపిఐ చెల్లింపులకోసం శ్రీలంక, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,సింగపూర్‌దేశాలు భారత్‌తో ఒప్పందంచేసుకున్నాయి. మరికొన్ని దేశాలు యుపిఐ వాడుకునేందుకు ఆసక్తిచూపిస్తున్నాయి. మరోవైపు ఈ ఏడాది తొలినాళ్లలో విదేశాలనుంచి భారత్‌కు వచ్చే పర్యాటకులకు యుపిఐ చెల్లింపులకు ఆర్థిక మంత్రిత్వశాఖ అనుమతులిచ్చింది. భారత్‌ప్రయాణాల్లో వారుయుపిఐ చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ విప్లవాన్ని జి20 సదస్సులో కేంద్ర ప్రభుత్వంప్రదర్శిస్తోంది. యుపిఐ మాత్రమే కాకుండా హాజరయ్యే దేశాలప్రతినిధులకు ఆధార్‌కార్డులు, డిజిలాకర్ సేవలు వివరిస్తున్నారు. ప్రత్యేకంగా సిద్ధంచేసిన భాషిని ఓపెన్‌నెట్‌వర్క్ ఫర్ డిజిటల్‌కామర్స్, ఇ-సంజీవనిలను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. భాషిణి అనేది రియల్‌టైమ్ భాషా తర్జుమాచేసే ఒక టూల్. ఇది విదేశీప్రతినిధుల అన్ని ప్రోగ్రామ్‌లను వారి స్వంత భాషలో వినేందుకు తోడ్పడుతుంది.

## 'భారత్' కోసం అభ్యర్థన వస్తే.. దేశం పేరుపై ఐక్యరాజ్యసమితి స్పందన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరిట రాష్ట్రపతి నుంచి ఆహ్వానాలు రావడంతో దేశం పేరుపై రాజకీయ వివాదం మొదలైంది. దీనిపై తాజాగా ఐక్యరాజ్యసమితి కూడా స్పందించింది. తమ పేర్ల మార్పుపై దేశాల నుంచి అభ్యర్థనలు వస్తే, ఐక్యరాజ్యసమితి వాటిని స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపింది. 'ఇండియా' దేశం పేరు ఆంగ్లంలోనూ 'భారత్'గా మారనుందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ డిప్యూటీ అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ స్పందించారు. గతేడాది టర్కీ తన పేరును 'తుర్కియే'గా మార్చుకున్న విషయాన్ని ఉదహరించారు. 'తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం పంపిన అధికారిక అభ్యర్థనను మేం స్వీకరించి సానుకూలంగా స్పందించాం. అలాగే, ఏ దేశమైనా ఇలాంటి అభ్యర్థనలు పంపిస్తే వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం' అని హక్ తెలిపారు. జీ-20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడంతో ఈ వివాదం మొదలైంది. అంతేకాకుండా 20 మంది విదేశీ అతిథులకు పంపిణీ చేయనున్న పుస్తకాల్లోనూ ఇండియాకు బదులు భారత్ అని పేర్కొన్నారు.

ఇక ప్రధాని మోడీని కూడా 'ది ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఇకపై దేశం పేరు ఆంగ్లంలోనూ 'ఇండియా' స్థానంలో 'భారత్' గా స్థిరీకరించేందుకు మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఈ వ్యవహారంపై వివాదం రాజుకుంది. ఈ మార్పుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి. అయితే బిజెపి నేతలు మాత్రం ఈ చర్యను సమర్థించారు. రాజ్యాంగం ప్రకారం దేశం పేరు 'భారత్' అని ఉందని, అలా రాయడంలో తప్పులేదని పేర్కొన్నారు. అటు ప్రధాని మోడీ కూడా దీనిపై స్పందిస్తూ, కేంద్ర మంత్రులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. 'భారత్' అంశంపై ఆచితూచి వ్యవహరించాలని, అనవసర వ్యాఖ్యాలను చేయొద్దని సూచించినట్లు తెలిసింది.

## జాబిల్లిపైకి దూసుకెళ్లిన జపాన్ 'స్లిమ్'



**టోక్యో, సెప్టెంబరు 7:** జాబిల్లిపై తొలిసారి అడుగుపెట్టాలన్న కలను సాకారం చేసుకునేందుకు జపాన్ కీలక ప్రయోగం చేపట్టింది. పలుమార్లు వాయిదాపడిన ఈ రాకెట్ ప్రయోగం గురువారం ఉదయం విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. నైరుతి జపాన్‌లోని తనెగాషియా అంతరిక్ష కేంద్రం నుంచి ఎక్స్-రే టెలిస్కోప్, లూనార్ ల్యాండర్‌ను తీసుకొని హెచ్-2ఎ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జపార్ అంతరిక్ష పరిశోధనా సంస్థ జెఎఎక్స్ఎ ఈ ప్రయోగాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేసింది. నింగిలోకి దూసుకెళ్లిన 13 నిమిషాల తర్వాత ఎక్స్‌ఆర్ఐఎస్ఎం (ఎక్స్-రే ఇమేజింగ్ అండ్ స్పెక్ట్రోస్కోపి మిషన్) ఉపగ్రహాన్ని హెచ్-2ఎ రాకెట్ భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. గెలాక్సీల మధ్య వేగం, ఇతర పరామితులను కనుగొనేందుకు ఈ ఉపగ్రహం ప్రయోగించారు. విశ్వ రహస్యాలను ఛేదించేందుకు, ఖగోళ వస్తువులు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని జపాన్ చెబుతోంది. ఇక ఇదే ప్రయోగంల జాబిల్లి రహస్యాలను తెలుసుకునేందుకు స్లిమ్ (స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్) పేరుతో ఓ తేలికపాటి లూనార్ ల్యాండర్‌ను కూడా పంపించారు. ఈ ల్యాండర్ మూడు, నాలుగు నెలల తర్వాత చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అంటే వచ్చే యేడాది జనవరి-ఫిబ్రవరిలో ఈ స్లిమ్ ల్యాండర్ జాబిల్లిపై దిగనుందని ఒక నివేదిక వెల్లడించింది. జాబిల్లి, ఇతర గ్రహాలపైకి పంపించే భవిష్యత్తు ప్రయోగాల కోసం 'పిన్‌పాయింట్ ల్యాండింగ్ టెక్నాలజీ'తో స్లిమ్‌ను అభివృద్ధి చేశారు. సాధారణంగా ల్యాండర్లు నిర్దేశించిన ప్రదేశానికి 10 కిలోమీటర్లు అటుఇటూగా దిగుతుంటాయి. కానీ నిర్దేశిత ప్రాంతానికి కేవలం 100 మీటర్లు అటుటుగా ల్యాండ్ అయ్యేట్లు దీనిని డిజైన్ చేశారు. ఇటీవలే భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై కాలుమోపిన విషయం విదితమే.




## విద్వేష నిర్మూలన జరిగేంత వరకూ నా పాదయాత్ర ఆగదు

### ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలో విద్వేష వాతావరణం పూర్తిగా నిర్మూలించి దేశాన్ని సమిష్టిగా ముందుకు నడిపించేంత వరకూ తన భారత్‌జోడోయాత్ర కొనసాగుతుందని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ నిర్వహించిన తొలివిడత పాదయాత్ర వివరాలపై ఆయన తన సోషల మీడియా ఎక్స్ హ్యాండిల్‌పై తన అభిమతాన్ని ప్రకటించారు. కోట్లాదిప్రజలు ముందుండి సమైక్యతకు చిహ్నాంగా భారత్ జోడోయాత్రకు మద్దతిచ్చారని, విద్వేష మయం నుంచి భారత్‌ను సమైక్యస్థితికి తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషిచేస్తానన్నారు. ఈ యాత్ర ఇలాగే కొనసాగుతుందని, విద్వేషం పూర్తిగా నిర్మూలన జరిగేంతవరకూ ఆగేది లేదన్నారు. తొలివిడత యాత్రప్రారంభించిన సెప్టెంబరు ఏడవ తేదీని తొలి వార్షికోత్సవంగా భావించిన కాంగ్రెస్ పాదయాత్రలో రాహుల్ 12 చోట్ల బహిరంగసభలు, 100 వీధికూడళ్ల సభలు, 13 మీడియా సమావేశాలునిర్వహించారు. 275కిపైగా సంచార ముఖాముఃలునిర్వహించారు. అలాగే 100కుపైగా వివిధ రంగాలవారిని సందర్శించి వారితో ముచ్చటించారు. పాదయాత్రలో ప్రముఖులందరూ పాల్గొన్నారు. కమల్ హాసన్; పూజాభట్, రియాసేన్; స్వరభాస్కర్; రష్మి దేశాయి, ఆకాంక్షపూరి, అమోల్‌పలేకర్ వంటి వంఆరితోపాటు రిటైర్డ్ ఆర్మీచీఫ్ దీపక్‌కపూర్; మాజీ నేవీచీఫ్ అడ్మిరల్ ఎల్‌రామ్‌దాస్, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ మాయారాం వంటివారు పాల్గొన్నారు.

## ఉపమాక ఆలయంలో ఘనంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు

నక్కపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రావణమాసంలో కృష్ణపక్షంలో రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమి నాడు నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించి గురువారం ఉదయం ఆలయంలో అర్చకులు నిత్య కార్యక్రమాలు పూర్తి చేశారు. అనంతరం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు యశోదా దేవి అలంకరణ పూర్తి చేశారు. యశోద దేవి అమ్మవారిగా అమ్మవారు ఒడిలో శ్రీకృష్ణ పరమాత్మ ఉగ్గుపాలు తాగుతూ ఉండే సన్నివేశంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు భాగవతం గోపాల ఆచార్యులు అలంకరణ చేశారు. సాయంత్రం ఐదున్నర గంటలకు ఆలయం ప్రాంగణంలో ముందుగా గోపూజ ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో గల అలంకరణ మూర్తులకు వెంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు, నారద మహాముని ప్రతిష్ఠతమైన ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామివారి ధ్రువమూర్తులకు, ఉత్సవమూర్తులకు వరుసగా దూపహారతి, చంద్ర హారతి, గరుడ హారతి, నక్షత్ర హారతి, వనమాల హారతి, గజ హారతి, కుంభహారతి, పేట హారతులతో ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక ఆరాధనలో పూర్తిచేసి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అనంతరం విశేష ప్రసాద నివేదనలు పలు రకాల పిండి వంటలు, కాయం, వెన్న, పాలు, పెరుగు తదితర విశేష నివేదనలు సమర్పించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు తీర్ధ గోష్టి భక్తులందరూ విశేష ప్రసాద్ నివేదనలు పూర్తి చేశారు. కృష్ణాష్టమి విశేష పర్వదిన సందర్భంగా కొండపై గల మూలవిరాట్‌కు రాత్రి ఎనిమిది గంటలకు ఆలయ అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి ఉత్సవంలో భాగంగా వివిధ రకాల పండ్లు కాయలతో పాలవెల్లి అలంకరణ చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంపై వేంచేపు చేసి ఆలయ ఆవరణలో ఉట్ల పండుగ సంబరాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రధాన అర్చకుడు వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. నిజ శ్రావణమాసం నాలుగవ శుక్రవారం కూడా కావడంతో గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పెద్దపల్లకీలో వేంచేపు చేసి స్వామి వారితో పాటుగా గ్రామ తెలివితే సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, ఇల్లింద వెంకట గోపాలచార్యులు, నందూరి వెంకట అప్పల రంగాచార్యులు దేవస్థానం సిబ్బంది గురవయ్య, గ్రామానికి చెందిన ఎన్‌వి రాజగోపాల్ ఆచార్యులు, సింగరాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న కళ.. పేదల్లో ఆనందం

### జగనన్న కాలనీలను ప్రారంభించిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ప్రతి పేదవాడికి ఉండేందుకు మంచి ఇల్లు ఆర్థికంగా బలపడేందుకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఈ విధంగా పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కన్న కలలు ఈ విధంగా ప్రతి ఒక్కరిలో సహాకారం అవుతున్నాయని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి పట్నంలోని జగనన్న కాలనీ ఒకట్లో జూనియర్ కాలేజ్ కాంట్రాక్టర్ లెక్చరర్ నాయుడు నిర్మించుకున్న నూతన గృహాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న గృహకల్ప ద్వారా స్థలం మంజూరు చేయడం కాకుండా ఇల్లు నిర్మించుకునేందుకు అన్ని అవకాశాలు కల్పించాలని అన్నార.ు రాజకీయాలకతీతంగా ఈ గృహ నిర్మాణాలు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ చేపట్టారంటే అది జగనన్నకే చెల్లిందని అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన వాళ్లు నిర్మించుకున్న ఇల్లు చూస్తే ఎంత సంతోషంగా ఉందంటే చెప్పలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, సవర నూకరాజు తదితరులు ఉన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు పంది రాట

నక్కపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఉపమాక మెరక వీధి రామాలయం వద్ద గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు ఆధ్వర్యంలో పందిరి రాట కార్యక్రమాన్ని గురువారం పూజా కార్యక్రమం నిర్వహించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్ సర్పంచ్ ప్రగడ వీరబాబు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, సిద్ధాబత్తు కృష్ణ,కొప్పిశెట్టి రమణ, హరిబాబు, జోగేశ్వరరావు, తోలేటి శ్రీనివాస్, టి.రవి, సత్తిబాబు నాగేశ్వరరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లిలో 1200 మంది మహిళల సమక్షంలో వరలక్ష్మి వ్రతాలు

నక్కపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

పాయకరావుపేట మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిటి బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత నక్కపల్లిలో నిర్మించిన గృహం వద్ద 1200 మంది మహిళల సమక్షంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం తెలిపారు. జాతీయ రహదారిని ఆదుకొని ఉన్న సారిపల్లి వాణి పాలెం ఎదురుగా ఉన్న లేఔట్‌లో ఉన్న వంగలపూడి అనిత ఇంటి వద్ద ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని వెంకటేష్ పిలుపునిచ్చారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్

### డా.డివిజి శంకరరావు, సభ్యులు

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త



రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.డివిజి శంకరరావు కమీషన్ సభ్యులతో రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా గురువారం కలిసారు.గవర్నర్‌ను కలిసిన వారిలో కమీషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్, జంపరంగి లిల్లీ సురేష్, కే.రామలక్ష్మి, సిహెచ్ మురళి, ఎం.విశ్వేశ్వరరాజు, సెక్రటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో చిక్కుకుపోయిన తమిళనాడు మత్స్య బోటును రక్షించిన కోస్ట్ గార్డ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సముద్రంలో చిక్కుకుపోయిన తమిళనాడుకు చెందిన మత్స్య బోటును ఇండియన్ కోస్ట్ గార్డ్ సురక్షితంగా ఒడ్డుకు చేర్చి 9 మంది మత్స్యకారులను రక్షించారు. తమిళనాడుకు చెందిన గణపతి పెరుమాళ్ కాసిమేడు అనే ఫిషింగ్ బోటులో 9 మంది మత్స్యకారులు నౌకాశ్రయం నుండి ఆగస్ట్ 24న చేపల వేటకు దిగారు. ఈ మేరకు బోట్ మెషినరీ దెబ్బతినడంతో సెప్టెంబరు 1 నుండి డ్రిఫ్టింగ్‌ను కొనసాగించారు. కోస్ట్ గార్డ్ నౌకలు, విమానం సమన్వయంతో చెన్నైకి నార్త్ ఈస్ట్ నుండి 240 మైళ్ల వద్ద బోటును గుర్తించారు. కోస్ట్ గార్డ్ షిప్ వచ్చే వరకు పడవను పర్యవేక్షించవలసిందిగా ఎమ్మార్సీసీ చెన్నై సమీపంలోని మార్చంట్ నౌక ఎంవి జగ్ రాధను అభ్యర్థించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆయుష్ సెప్టెంబరు 6న అక్కడికి చేరుకుంది. అవసరమైన లాజిస్టిక్, వైద్య సహాయం అందించి, పడవను సమీప వైజాగ్ పోర్టుకు సురక్షితంగా తీసుకొచ్చి గురువారం విశాఖలోని మత్స్యశాఖకు అప్పగించారు. ఆపదలో ఉన్న తమిళనాడు మత్స్య బోటును గుర్తించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చడంతో అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు రక్షించబడ్డారు.

## టీడీపీ మాజీ ఎంపీటీసీ నారాయణమూర్తి నాయుడు మృతి

గొలుగొండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి చింతల నారాయణమూర్తి నాయుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. వారం రోజుల క్రితం ఆయన ఆకస్మికంగా అనారోగ్యానికి గురయ్యారు. వెనువెంటనే కుటుంబ సభ్యులు విశాఖపట్నం తరలించి అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు మెరుగైన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో గురువారం ఆసుపత్రిలోనే తుదిశ్వాస విడిచాడు. తొలి నుండి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించేవాడు. నీటి సంఘం చైర్మన్‌గా పలుమార్లు పదవి బాధ్యతలు చేపట్టారు. 2015 టిడిపి ప్రభుత్వం హయాంలో మూడవ సెగ్మెంట్ ఎంపిటిసిగా గెలుపొందాడు. ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ కల్మషం లేని, చిన్నపిల్లల మనస్తత్వం కలిగిన వ్యక్తిగా పేరుగాంచిన నారాయణమూర్తి నాయుడు మృతి చెందిన వార్త వినగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు జరిపేందుకు బంధువులు, టిడిపి నాయకులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. కడసారి తమ నాయకుడుని చూసేందుకు పరిసర ప్రాంతాల కార్యకర్తలు, స్థానికులు ఏఎల్‌పురంలో నివాసానికి తరలివచ్చారు.

## 3,4,5 తరగతుల విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్, లెక్కల్లో విద్యా స్థాయిని పెంచేందుకు చర్యలు

### ఒక రోజు శిక్షణలో ఎంఈఓ

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త



ప్రాథమిక స్థాయిలో 3,4,5 తరగతుల విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్, లెక్కలలో విద్యా స్థాయిని పెంపొందించడానికి మండలంలో ఉన్న 33 పాఠశాలలను ఎంపిక చేసి ప్రేరణ ప్రాజెక్ట్ ద్వారా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రాధానోపాధ్యాయులకు, సిర్పీలకు కోర్సు డైరెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ పాడేరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఇవ్వడం జరిగిందనీ పాడేరు మండల విద్యాశాఖాధికారి ఎస్.రామచంద్రరావు తెలిపారు.ఈ శిక్షణకు ముఖ్య అతిదులుగా మండల విద్యా శాఖా అధికారి-1 ఎస్.రామచంద్ర రావు, మండల విద్యా శాఖా అధికారిణి -2 సి.హెచ్ సరస్వతి దేవి పాల్గొని పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో మండల విద్యా శాఖా కోర్డినేటర్ వి.జయరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థతతోనే మరణాలు

### జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వలనే మరణాలు సంభవిస్తున్నాయని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికి రోడ్లు లేవని అన్నారు. రోడ్లులేని కారణంగా ఎన్నో గ్రామాల గిరిజనులు డోలిమోతలపై ఆధారపడుతున్నారన్నారు. దీనివలన ఇప్పటివరకు ఎంతోమంది బాలింతలు, ప్రాణాలు కోల్పోయారన్నారు. అయినప్పటికీ వైసీపీ ప్రజాప్రతినిధులు నేతలు గిరిజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సబ్ ప్లాన్ నిధులు ఎక్కడికి పోయాయో వైసీపీ ప్రజాప్రతినిలకే తెలుసు అన్నారు. ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం కూడా పూర్తిగా అందించలేని పరిస్థితి నెలకొందని ఆయన ధ్వజమెత్తారు. ఏజెన్సీ ఆసుపత్రుల్లోనూ వసతిగృహాల్లోనూ సిబ్బంది కొరత ఎక్కువగా ఉండటం వలన మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. దీనిపై వైసీపీ ప్రజా ప్రజలు తీసుకున్న చర్యలు శూన్యం అన్నారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందో వైసీపీ ప్రజాప్రతినిదులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం హయాంలోనే. ఏజెన్సీ అభివృద్ధి చెందిందని, సంక్షేమం అర్హులందరికీ అందిందని ఆయన అన్నారు. రాష్ట్ర గిరిజన మంత్రి సొంతూరులోనే పాఠశాల లేని పరిస్థితి నెలకొంది అన్నారు. టిడిపి హయంలోనే గిరిజనులకు ట్రైకార్ రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ కూడా తీయకపోవడంతో నిరుద్యోగం పెరిగింది అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని వైసీపీని గద్దె దించేందుకు, టిడిపిని అందలం ఎక్కించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ మంత్రులకు ప్రజాప్రతినిలకు భంగపాటు తప్పదనీ ప్రసాద్ అన్నారు.

## జిల్లాలో 7.28 లక్షల ఓటర్లు

### అల్లూరి జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్

పాడేరు,సెప్టెంబరు7,ప్రభాతవార్త



జిల్లాలో 7 లక్షల 28 వేల 513 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ అంబేద్కర్ మాట్లాడుతూ 7 లక్షల 6వేల 267 మంది ఓటర్లను వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. అరకు వ్యాలీ అసెంబీ నియోజక వర్గంలో 2 లక్షల 29 వేల 580 మంది ఓటర్లు, పాడేరు నియోజక వర్గంలో 2 లక్ష 30 వేల 90 ఓటర్లు, రంప చోడవరం నియోజక వర్గంలో 2లక్షల 68 వేల 843 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఇంటింటికి ఓటరు సర్వేలో 97 శాతం పూర్తి చేసామన్నారు. జీరో ఇంటి నెంబర్లు ఉన్న గృహాలు 10,151 ఉన్నాయన్నారు. వాటికి ఇంటి నెంబర్లను కేటాయిస్తామన్నారు. మృతి చెందిన ఓటర్లు 3949 మంది రెండు చోట్ల ఓటర్లగా నమోదైన ఓటర్లు 4850 మంది, నకిలీ ఓటర్లు 48, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు 707 మంది ఉన్నారని చెప్పారు. డోరు నెంబర్లలో అందుబాటులో లేని ఓటర్లు 576 మంది ఉన్నారని ఆయన చెప్పారు. వివిధ రాజకీయ పార్టీలు సూచనల మేరకు 68 మంది ఓటర్లలో 40 మందిని పునఃపరిశీలన చేయడం జరిగిందన్నారు. మరో 28 మంది ఓటర్లను పరిశీలించ వలసి ఉందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 9న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్యటన

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి ఈనెల 9న పాడేరులో పర్యతించ నున్నారని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ గురువారం తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులు, పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా అధికారులతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ఐటిడిఏ సమావేశ మందిరంలో సమీక్షిస్తారని పీఓ చెప్పారు.

## రాష్ట్ర గవర్నర్ అరకు వ్యాలీ పర్యటన రద్దు

### ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ వారి ఈనెల 10న అరకు వ్యాలీ పర్యటన అనివార్య కారణాల వలన రద్దయ్యిందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు పాడేరులో వ్యాయమ ఉపాధ్యాయుల, ద్వితీయ వార్షిక సమావేశం

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కు సంబంధించిన అన్ని యాజమాన్య పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు, పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ద్వితీయ వార్షిక సమావేశం జరుగుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పాంగి సూరిబాబు పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని యాజమాన్యాల వ్యాయామ ఉపాధ్యాయులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో, క్రీడా పోటీల, వేదికలు, తేదీలు, ఏఏ గేమ్స్ ఉంటుంది.. ఎన్ని గేమ్స్‌లో ఒక క్రీడా కారుడు పాల్గొనవచ్చునీ పాల్గొని విద్యార్థుల వయస్సు, ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఏమేమి నిర్వహించాలి తదితర మొదలగు వాటిపై చర్చించటం జరుగుతుందని సూరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి, జిల్లా విద్యా శాఖాధికారి షేక్ సలీమ్ బాషా అదేశాలు మేరకు జరుగుతుందని ఈ సమావేశానికి డిఈ ఓ హాజరు అవుతున్నారని సూరిబాబు తెలిపారు.

## ఓటరు సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, సెప్టెంబర్7,ప్రభాతవార్త



ఓటరు సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులతో ఫారం 8 సేకరణ , వంద సంవత్సరాలపై బడిన ఓటర్లు గుర్తింపు, ఒకే ఇంట్లో 10 మంది ఓటర్లు ఉన్న ఓటర్లు పరిశీలన, జీరో డోరు నెంబర్ల ఇళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించిన ఫారం 6,7,8లను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సచివాలయం సిబ్బంది సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ఓటరు జాబితా రూప కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంప చోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్, పాడేరు, అరకువ్యాలీ, రంపచోడవరం తహశీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త



పాడేరు మండల పాత గంజాయి నేరస్తులతో పాడేరు ఏఎస్పీ ధీరజ్, పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్, పాడేరు ఎస్సైలు సమావేశం ఏర్పాటు చేసి గంజాయి విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గంజాయి రవాణాకు సహకరించిన పైలట్‌గా వ్యవహరించిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి వ్యక్తి పైన పోలిసు నిఘా ఉంటుందని ఎటువంటి అనుమానాస్పద పనుల్లో పాల్గొన్న తగు చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుంది. గంజాయి పంట పండించిన పంటకు సహకరించిన, గంజాయి రవాణా చేసిన రవాణాకు సహకరించిన, గంజాయి కోసం వచ్చిన వారికి సహకరించిన, ఆశ్రయం కల్పించిన కేసు నమోదు చేసి పిడి ఆక్ట్ ద్వారా కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. మీ తోటి వారు గంజాయి వ్యవహారాల్లో ఉంటే సమాచారం ఇచ్చి పోలిసులకు సహకరించాలని కోరారు.

## కించూరులో గంజాయి పంట ధ్వంసం.. ఒకరు అరెస్ట్

పాడేరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త



పాడేరు మండలం కించురు గ్రామ సమీప కొండల్లో వేసిన గంజాయి పంటను పాడేరు పోలీసులు గురువారం ఆకస్మికంగా దాడి చేసి ధ్వంసం చేశారు. 10 సెంటులు భూమిలో వేసిన వంద గంజాయి మొక్కలను ధ్వంసం చేసి వాటిని అక్కడే దగ్దం చేసారు. స్థానిక వి.అర్.వోల సమక్షంలో గంజాయి మొక్కలను కట్ చేసి దగ్దం చేసారు.ఈ గంజాయి పంట సాగు చేస్తున్న బొంగజంగి గ్రామనికి చెందిన పూజారి బాలరాజు అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ జి.రంజిత్ బొంగజంగి తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పీఎం పాలెం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మధురువాదలో గల శ్రీ వేంకటేశ్వర విద్యాపీఠ్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వై.వేంకటేశ్వర్లు, డైరెక్టర్ వై.సంధ్య, సీ.ఇ.ఒ. వై.వినయ్ వికాష్, డైరక్టర్ ప్రణిత పాల్గొని కరస్పాండెంట్ వై.వేంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తత్వం, అవతారం, మొక్క విశిష్టత, శ్రీకృష్ణుడు నుంచి విద్యార్థులు నేర్చుకోనవలసిన విజ్ఞానం, సమయస్పూర్తి, వాటి విషయాలను విద్యార్థులకు తెలియచేశారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ వేషధారణ, గోపికలు చేసిన నృత్యాలు, గీతాలావనలు, భగవద్గీత శ్లోకాలు, వంటి కార్యక్రమాలు ఆహుతులను హృదయాలతో పులకించేలా చేశాయి. ఈశార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఫ్రైడే డ్రైడే గురించి ప్రత్యేక సూచనలు

పీఎం పాలెం, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, పెందుర్తి మండలంలో గుర్రంపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కుటుంబ డాక్టర్ విధానంను సందర్శించి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కూడా సందర్శించి ఆరోగ్య సిబ్బందికి ఎంసిహెచ్ సేవలు, కంటి వెలుగు స్క్రీనింగ్ క్యాంప్స్, వ్యాధినిరోధక టీకాలు, ల్యాబ్ పరికరాలు, మందులు, ఫ్రైడే డ్రైడే గురించి ప్రత్యేక సూచనలు చేశారు. ఈ-ఆశా లాగిన్స్, ఎన్‌సిడి సర్వేపై ప్రత్యేక శ్రద్ధ సూచించారు. ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. గర్భిణీలను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు, ఎన్‌సిడిలు సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులకు ఆభా ఐడిస్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెను అని ఆదేశించారు. ఈ సందర్శన లో డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా 118వ వార్షికోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో గురువారం మేనేజర్ వి.కె.వి.డి.ప్రసాద్ అద్యక్షతన బ్యాంక్ ఆఫ్ ఇండియా 118 ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌ను ఖాతాదారులతో కట్ చేయించారు. కేక్, స్వీట్లును ఖాతాదారులకు బ్యాంక్ సిబ్బంది పంపిణీ చేసారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఏడో తేదీ 1906 సం.లో పోర్ట్ ముంబాయిలో మొట్టమొదటిగా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభమై నేడు 5,100 బ్రాంచ్‌లు ద్వారా గత ఏడాది రూ.10 లక్షల 84 వేల కోట్లు నగదు లావాదీవీలు జరుగుతున్నాయని అన్నారు. 4,896 ఎటియంలు పనిచేస్తున్నాయన్నారు. 1969 సం.లో జాతీయ బ్యాంక్‌గా రూపొందినట్లు మేనేజర్ అన్నారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంబించి 40 సం.లు పూర్తి అయినట్లు వెల్లడించారు, ఈబ్రాంచ్‌లో డిపాజిట్లు రూ.16 కోట్లు అని తెలిపారు. 24 గిరిజన గ్రామాల ప్రజలకు జెడ్డంగి బ్యాంక్ సేవలను అందిస్తోన్నట్లు మేనేజర్ వివరించారు. రైతులు, మహిళా సంఘాలు సకాలంలో రుణాలను చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆఫీసరు సునీల్, క్యాషియర్ నాగేశ్వరావు, సిబ్బంది రాజు, అప్పన్నబాబు, సహాయకులు భూషణం, ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరాలి : ఎస్‌హెచ్‌ఓ టి.గోపినరేంద్రప్రసాద్

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాజవొమ్మంగి ఎస్.హెచ్.ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సూచించారు. గురువారం రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సింహాచలం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్.హెచ్.ఓ గోపి నరేంద్రప్రసాద్ మాట్లాడుతూ దిశచట్టం, దిశ యాప్, చట్టాలపై విద్యార్థినులకు వివరించారు. ఏవిధమైన ఇబ్బందులు ఉన్నా తెలుపాలని, మహిళా పోలీసుని పంపిస్తామన్నారు. తను పట్టుదలగా చదవటం వలనే ఈస్థాయికి చేరానని గోపి నరేంద్రప్రసాద్ అన్నారు. విద్యార్థినులకు చాక్లెట్లుని ఆయన పంపిణీ చేసారు. పదోన్నతిపై రాజవొమ్మంగి ఎస్‌హెచ్‌ఓగా వచ్చినందుకు అధ్యాపకులు, విద్యార్థినులు టి.గోపి నరేంద్రప్రసాద్‌కు అభినందనలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సింహాచలం, అడపా వీరబాబు, శివరామలక్ష్మి, లోవకుమారి, పాపయ్యమ్మ, ఎఎన్ఎమ్ రమణ, విజయ్, నోరి దత్తు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో జి.కొత్తపల్లి గిరిజనుల ప్రయాణ ఇబ్బందులు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయితీ జి.కొత్తపల్లి గ్రామ గిరిజనులు ప్రతీ ఏడాది వర్షాకాలంలో గ్రామ సమీప వాగు పొంగి ప్రవహించడం వలన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొండలింగంపర్తి ఆర్అండ్‌బి రోడ్డు నుండి జి.కొత్తపల్లి గ్రామానికి వెళ్ళే రహదారి మద్యలో కాలువ ఉంది. ప్రతీ ఏడాది వర్షాకాలంలో ఈకాలువ ఉప్పొంగి ప్రవహించడం జరుగుతుంది. 54 గృహాల్లో 76 గిరిజన కొండరెడ్డి కుటుంబాలవారు నివశిస్తున్నారు. వర్షాకాలంలో అత్యవసరమైతే బయట ప్రాంతాలకు వెళ్ళడానికి వేరొక మార్గం లేదని గిరిజనులు అంటున్నారు. వంతెన అవసరమని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందని వంచంగి పంచాయతీ సర్పంచ్ కూంట్రు కాంతం తెలిపారు.

## రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో అన్నదానం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గ్రామ సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం జరిగింది. హైద్రాబాద్‌కు చెందిన దాతలు చాగంటి రవిప్రసాద్, దుర్గాదేవి దంపతుల ఆద్వర్యంలో అన్నదానం జరిగిందని ఆలయకమిటీ తెలిపారు. ప్రతీ గురువారం సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సహాకారం అందించే దాతలు తమ పేర్లను ముందుగా కమిటీకి తెలుపాలని కోరుతున్నారు.

## జిసిసి డిపోలు.. గోడౌన్‌ను ఇంటర్నల్ ఆడిటర్లు తనిఖీలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల జిసిసి బ్రాంచ్ కార్యాలయం పరిధిలో గల రాజవొమ్మంగి, దూసరపాము, వట్టిగడ్డ, జెడ్డంగి, చెరుకుంపాలెం, కోనలోవ జిసిసి డిపోలు, రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయాన్ని ఇంటర్నల్ ఆడిటర్లు గురువారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. జెడ్డంగిలో గల మండల లెవిల్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసారు. విశాఖపట్టణం నుండి వచ్చిన ఇంటర్నల్ ఆడిటర్లు అన్ని ప్రాంతాల్లో రికార్డులు, స్టాక్ నిల్వలను చూసారు. మారేడుమిల్లి, రంపచోడవరం, అడ్డతీగల మండలాల్లో డిపోలు, గోడౌన్లు, కార్యాలయాలను తనిఖీలను చేసామని ఇంటర్నల్ ఆడిటర్లు వెల్లడించారు. తనిఖీ వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌంటెంట్ గౌరమ్మ, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అపర్ణ (డిఇఒ), టైపిస్ట్ వీరభద్రరావు, లోసుల లక్ష్మి, రాజ్యలక్ష్మి, సుభాషిణి, మాతయ్యమ్మ, ఎల్.ప్రమీలాదేవి పాల్గొన్నారు.


విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 8 సెప్టెంబర్, 2023



## జీవీఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మను కలసిన కెకె రాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు గురువారం జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మని కలిశారు. అనంతరం ఆయన ఉత్తర నియోజకవర్గం సమస్యలు అభివృద్ధి పనులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని కలసిన

## మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం



విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమె ్మల్యే గంటా శ్రీనివాసరావు ని మాజీ శాసనసభ్యులు కర్రి సీతారాం గురువారం విశాఖలో గంటా శ్రీనివాసరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా భీమిలి నియోజకవర్గం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌ను

## సందర్శించిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు


11లో

వైజాగ్ కేంద్రంగా హెచ్ఎస్ఎల్‌కి రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల రూ.19000కోట్ల విలువైన ఆర్డర్‌లు -విశాఖ పరిశ్రమల అభివృద్ధికి భారీ ప్రోత్సాహానిస్తున్న కేంద్రం -యువతకు హెచ్ఎస్ఎల్‌లో స్కిల్ లెర్నింగ్, ఉద్యోగాలు ఇవ్వాలని కోరిన జీవీఎల్

# ఇకో వైజాగ్‌పై ప్రత్యేక దృష్టి


9లో



సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ నివారణపై ఉక్కుపాదం -మహిళా సంఘాల ఆద్వర్యంలో అవగాహన -మిగిలినవారికి త్వరలో కారుణ్యనియామాకాలు -నగరంలో చెత్తసేకరణకు "ఈ ఆటోలు" -పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాంటేషన్ డ్రైవ్ -మాష్టర్ ప్లాన్ అనుగుణంగా విశాఖ విస్తరణ పనులు -విశాఖ ప్రజలు సహకారంతోనే సాధ్యం -జీవీఎంసి కమీషనర్ సియం శ్రీ కాంత్ వర్మ

## గాజువాక జీవీఎంసీ జోన్-6 కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి





విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

గాజువాక జీవీఎంసీ జోన్ 6 కార్యాలయం వద్ద నూతనంగా మంజురైన పెన్షన్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా పెన్షనర్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక ఇంచార్జి తిప్పల నాగిరెడ్డి ,జీవీఎంసీ జోన్ 6 కమిషనర్ పొందూరు సిహాచలం , డీసీఎంఎస్ చైర్‌పర్సన్ వల్లా చిన్నతల్లి 71వార్డు కార్పొరేటర్ రాజన రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణానంద శర్మ , ఏపి రా ష్ట్ర సివిల్ సప్లయిర్స్ డెరెక్టర్ మిగతా 11లో

నూకాంబికా అమ్మవారి ఆలయ

## పునర్నిర్మాణ పనులకు మంత్రి అమర్నాధ్ అంకురార్పణ

రూ.13కోట్లతో ఆలయ ఆధునీకరణ -ఉగాది నాటికి పూర్తి కానున్న ఆలయ ఆధునీకరణ పనులు


11లో

కళా కేంద్రాలలో పనిచేసే

## ప్రతిఒక్కరికి వందనం

ఈ కేంద్రం ఇతర రాష్ట్రాల పనరుత్పత్తికోసం మోడల్ -ఇక్కడి పరిస్థితులు ఎంతగానో ఆకట్టుకున్నాయి : ఎంపి విజయసాయిరెడ్డి


11లో

# కృష్ణతత్వాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి

కృష్ణుడు ఒక మార్గదర్శి -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్


11లో



సంక్షేమ పథకాల అమలుతో

## ఏపీలో తగ్గిన పేదరికం

జగన్‌పాలనకు నీతి అయోగ్ కితాబు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదరికం గణనీయంగా తగ్గిందని నీతిఅయోగ్ నివేదికలో వెల్లడై నట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో పేదరికం 11.77శాతం ఉండగా జగన్మోహన్‌రెడ్డి పాలనతో 6శాతానికి 7వ పేజీ తరువాయి..

మత్స్యకారుల కష్టాలకు

## వందనం చేసిన ఎంపి విజయసాయిరెడ్డి


11లో

శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


11లో

వై.వి.సుబ్బారెడ్డి, కోలాగురువులు, ముత్తంశెట్టిలకు

## వినతిపత్రం అందజేసిన మస్జిద్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు


11లో

ఇస్కాన్ టెంపుల్‌లో

## శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న గంటా


11లో

## రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి


11లో

## వికాశతరంగిణీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ శ్రీదుర్గాలమ్మఅమ్మవారి ఆలయం(చెట్టు) వద్ద గ్రామపెద్దలు ఉత్సవకమిటీ సభ్యులు వికాశతరంగిణీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అభిషేకం సామూహిక కుంకుమార్చన అన్నసమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సామాహికంగా మహిళలు వివిధ నృత్యాల భంగిమలలో కీర్తనలు ఆలపిస్తూ కోలాటాలు చేసారు. శ్రీకృష్ణునిభక్తితో ఆరాధించారు. అనేకమంది భక్తులు ఇక్కడ ఉన్న శ్రీకృష్ణుని విగ్రహం వద్ద ప్రత్యేకపూజలు ఆచరించారు. వికాశతరంగిణి ఆధ్యాత్మిక భక్తాగ్రేసరులు చిక్కాలశ్రీనివాస్ శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని భక్తిప్రపత్తులతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఉట్టికొట్టేకార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఇక్కడ ఎంతో సంభరంగా జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా అంతా పాల్గొన్నారు.

## సీపీఐ బస్సుయాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

చోడవరం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



చోడవరం పాతబస్టాండ్ లో ఎనిమిదో తేదీన తిరుపతిలో సీపీఐ బస్సు యాత్ర ముగింపు సందర్భంగా కరపత్రం విడుదల చేస్తూ రాష్ట్రంలో వున్న ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో పార్వతీపురం నుంచి తిరుపతి వరకు బస్సు ద్వారా ప్రచారం చేసి ముగిస్తున్న సందర్భంగా ప్రజల్లో తిరుగుబాటు వచ్చి ఈ ప్రభుత్వాలు బుద్ధి చెపాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రభుత్వ రంగసంస్థల్ని కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ధారాదత్వం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించకుండా రాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తున్నారు. రానున్న కాలంలో కేంద్రంలో బీజేపీ గవర్నమెంట్‌కు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ తిరుపతి బహిరంగ సభ ద్వారా ప్రజలు ప్రభుత్వాల్లో మార్పు తీసుకురావాలని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గసభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. కార్యక్రమంలో వరి ప్రసాద్, దేముడు, కొండబాబు, పైడిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో ఘనంగా శ్రీకృష్ణష్టమి వేడుకలు

కశింకోట,సెప్టెంబరు 7, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో గురువారం శ్రీకృష్ణష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కోనేరు వద్ద గల శ్రీకృష్ణ ఆలయంలో శ్రీయశోదకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. మద్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధనకార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కశింకోట పురవీధులలో ఉట్లు కొట్టుచూ ఉట్ల సంబరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోత్సాహకులు సిఐ గొలగాని అప్పారావు, మాజీ ఎంపీపీ పంచదార్ల లక్ష్మిసూరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు వై.ఎ.రాజు, పల్లా ఈశ్వరరావు, దాకారపు శ్రీనివాసరావు, పల్లా రమణ, మొల్లి అప్పారావు, పి.ఎం. అప్పారావు, దేవర రాజు, పంచదార్ల శ్రీనివాసరావు, పంచదార్ల వెంకటరమణ, పల్లా రాకేష్, కోన గోవింద, ఆలయ అర్చకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పల్లపు సోమవరంలో..

మండలంలోని పల్లపు సోమవరం గ్రామంలో టిడిపి రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆర్ఈసీయస్ పాటిటెక్నిక్‌లో అడ్మిషన్లు కొరకు కౌన్సిలింగ్

కశింకోట,సెప్టెంబరు 7, ప్రభాతవార్త

కశింకోట రాజీవ్‌గాంధీ ఆర్ఈసీయస్ పాలిటెక్నిక్ కాలేజిలో50శాతం ప్రవేశాల కొరకు ఈ 8న అనగా శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహింస్తామని కాలేజి ప్రిన్సిపాల్ కె.శివ గురువారం తెలిపారు. అభ్యర్దులు కౌన్సిలింగ్‌కు వచ్చేవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు జతల జిరాక్స్ కాపీలుతో శుక్రవారం ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. 4 బ్రాంచిలలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ బ్రాంచిలలో ఒక్కొక్క దానిలో 30 సిట్లు చొప్పున ఉంటాయని తెలిపారు. సంస్థ పరిధిలో గల ప్రజలు, వినియోగదారుల పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వల అనుసరించి విద్యార్దులకు పీజు రియంబర్సుమెంటు, స్కాలర్‌ఫిప్‌లు వర్తిస్తాయని తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు పర్యవేక్షణ అధికారిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గారిని సాంకేతిక విద్యాశాఖ కమీషనరు నియమించారని తెలిపారు.

## కృష్ణవీదిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



పాయంకరావుపేట పట్టణ శ్రీకృష్ణవీదిలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నేటినుంచి మొదలుకుని 9రోజులపాటు శ్రీకృష్ణుని ఉత్సవాలు నిర్వహిస్థారు. అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి ఎంతో భక్తిశ్రద్దలతో యాదవులంతా శ్రీకృష్ణుని ఆరాధిస్థారు. నేటిరోజు కృష్ణమందినంలో జరిగిన పూజాకార్యక్రమాలలో టిడిపి మాజీఎమ్మెల్యే తెలుగురాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆపార్టీనాయకులతో కలిసి శ్రీకృష్ణుని దర్శించారు. కాకినాడజిల్లా తుని టిడిపిశ్రేణులు యలమలకృష్ణుడు జన్మదిన వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్‌కట్‌చేసి ఆనందంలో పాలుపంచుకున్నారు. అలాగే బిజెపిరాష్ట్రనాయకులు తోటనగేష్, కాంగ్రెస్‌పార్టీ డెలిగేట్ జగతాశ్రీనివాస్ శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. వీరందకీదువ్విశ్రీను మెమెంటోలు అందచేసారు. అనంతరం జరిగిన ఉట్టికొట్టే కార్యక్రమంలో అంతా పాల్గొని ఈవేడుకలలో భాగంగా సంభరాలు జరుపుకున్నారు.

## గోపికా వేషధారిణిలో అలరించిన నైనీతిక

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



గోపికావేషధారిణిలో పాయకరావుపేట పట్టణానికి చెందిన నైనీతిక అందరినీ అలరించింది. శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని చిన్నారుల తల్లిదండ్రులు తమపిల్లలచే శ్రీకృష్ణ, గోపికా వేషదారులుగా అలంకరించి తమపిల్లల అందాలను చూసి మురిసిపోయారు. ఈనేపద్యంలో 2వతరగతి చదువుకుంటున్న నైనీతికను ఆబాలిక తల్లి రమ్యభారతి గోపికగా అలంకరించింది. గోపికావస్త్రాలను నైనీతికకు ధరింపచేయడంతోగోపికావేషదారిణిలో ముద్దులొలరించే విధంగా ఉన్న నైనీతిక అందరినీ ఆకర్షించింది.

## అప్పన్న గోశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సింహచలం సెప్టెంబర్ 7పభాతవార్త-



శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారి గోశాలలో శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలను గురువారము అత్యంత ఘనంగా నిర్వహించారు. నృసింహవనం లో కొలువున్న శ్రీకృష్ణ భగవానుడు విగ్రహం వద్ద అర్చకస్వాములు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్‌లు ప్రత్యేకపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సరస్వతుల సంతోష్‌కుమార్ పరివారం ,వేదపండితులు శ్రీకృష్ణభగవానుడికి ద్యానా వాహనాది సోడశోపచార పూజలు, అష్టోత్తర శతనామావళి వైభవంగా జరిపించారు. .అనంతరం గోశాలలో ఉన్న గోవులను అందముగా అలంకరించి పూజలు నిర్వహించి ప్రసాదాలు తినిపించారు. ఆయా కార్యక్రమాల్లో అప్పన్న ధర్మకర్తలు మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు ,దినేష్‌రాజు తదితరులు పాల్గొని మాట్లడుతూ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను పురస్కరించుకోని ప్రతి యేటా గోశాలలో కృష్ణ భగవానుడు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే గోశాలలో గోపూజ వైభవంగా నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గోనడము పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో డి.వి.రామరాజు,సహయ కార్యనిర్వహణదికారి రమణమూర్తి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, పిఆర్ఓ నాయుడు తదితరులు పాల్గోన్నారు. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున హజరయ్యారు. వీరంతా గోపూజలో పాల్గోన్నారు.

## గీతంలో ఓపెన్ స్కూల్ కార్యక్రమం

### -నగరంలోని విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచే ప్రసంగాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



సైన్స్ కోర్సుల పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంచడంతో పాటు పదో తరగతి, ఇంటర్‌మీడియట్ తరువాత గల విద్యావకాశాలు పరిశోధకులుగా మారాలంటే చేయాల్సిన కృషి అలాగే ఆసక్తి కలిగించే విజ్ఞాన శాస్త్ర వింతలను తెలియచెబుతు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా ఓపెన్ స్కూల్ పేరిట సరికొత్త కార్యక్రమానికి గురువారం ప్రారంబించింది. నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల నుంచి అనుహ్య స్పందన లభించింది. దాదాపు వేయి మంది విద్యార్థులు మొదటిరోజు గీతం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశంలో శాస్త్ర విజ్ఞాన పరిశోధనలు పెరుగుతున్నాయని చంద్రయాన్‌వంటి ప్రయోగాలు విజయవంతం కావడం వెనక శాస్త్ర వేత్తల కృషి ఉందన్నారు. విద్యార్థి దశలోనే విజ్ఞాన శాస్త్రం పట్ల అవగాహన అభిరుచి పెంచుకోవడం ద్వారా దేశ ప్రగతిలో యువత భాగస్వామ్యులు కావచ్చునన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ మాట్లాడుతూ భారత ప్రభుత్వం సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థి దశలో ప్రతి సబ్జెక్టును ఆసక్తితో చదవడం ద్వారా భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. గణితశాస్త్రం భౌతిక రసాయనశాస్త్రాలు జీవశాస్త్ర పరిశోధనలు మానవ మనుగుడకు మూలం అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేధవతి మాట్లాడుతూ ఇంజనీరింగ్ మెడిసిన్ వంటి వృత్తి విద్యలే కాక సైన్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించే ఎన్నో సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా అందిస్తున్న వివిధ సైన్స్ సంబంధ డిగ్రీ పిజి కోర్సుల వివరాలను వెల్లడించారు వివిధ సైన్స్ విభాగాల సీనియర్ ప్రొఫెసర్‌లు హాజరై విద్యార్థులకు ఆసక్తి కలిగించే సైన్స్ పరిశోధనలను వివరించారు. ఓపెన్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను వివిధ సైన్స్ విభాగాలు పరిశోధన కేంద్రాలను పరిశీలించే అవకాశం కల్పించారు. కోట్లాది రూపాయలు విలువ చేసే పరిశోధన సామాగ్రి వాటిని ఉపయోగించే పద్దతులను గీతం పరిశోధకులు విద్యార్థులకు వివరించారు. ఓపెన్ స్కూల్ కార్యక్రమం ద్వారా సైన్స్‌తో పాటు మేనేజ్‌మెంట్ లా, ఆర్కిటెక్చర్ ఫార్మశీ, ఇంజనీరింగ , హ్యూమానిటీస్ విభాగాలను సహితం విద్యార్థుల సందర్శనకు అనుమతిస్తున్నట్లు గీతం రిజిస్ట్రార ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తెలిపారు.

## పౌష్టికాహారం పారిశుద్యంతోనే ఆరోగ్యం

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం శారీరక శ్రమ, తగిన వైద్యం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి చెప్పారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో గజనన్న ఆరోగ్య సురక్ష పోషణ్ అభియాన్, మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాలకు సంబంధించి ఆయన సమీక్ష చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించడం కాలానుగుణంగా తగిన ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం అనారోగ్య సమస్యలుకు సత్వర చికిత్సలు అందించడం చేసినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యశాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పాఠశాల విద్య శాఖలు సమన్వయంతో ఈనెల నుంచి పై మూడు కార్యక్రమాలను ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా అమలు జరపాలన్నారు. అదేవిధంగా కీటక జనిత వ్యాధులపై కూడా అవగాహన కలిగించాలని పిల్లలకు గర్భిణీలకు అవసరమైనటీకాలను వేయాలని ఆదేశించారు. మున్సిపల్ పంచాయితీలు శాఖలు పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంపై చేపట్టిన కార్యక్రమాలను స్త్రీ శిశుసంక్షేమ పిడి అనంతలక్ష్మీ వివరించారు. మిషన్ ఇంద్రదనుష్, పథకంలో చేస్తున్న కార్యక్రమాలను జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ హేమంత్ తెలిపారు ఈకార్యక్రమంలో డీఈవో వెంకటలక్ష్మమ్మ వివిధ శాఖల అధికారులు వైద్యాధికారులు తదిదతరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా 118వ వ్యవస్థాపక దినోత్సవ వేడుక

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



బ్యాంక్ ఆఫ్ ఇండియా 118వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురష్కరించుకున్న సందర్భంగా మన దేశం ఆర్థిక భూభాగాన్ని రూపొందించడంలో మేము సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రతిబింబించడానికి ఇది సరైన సమయం తరతరాలుగా మా గౌరవపద్రమైన సంస్థ ఆర్థిక వృద్ధికి వెన్నుదన్నుగా ఉన్న ఖాతాదారులు వాటాదారులు అందరికీ స్థిరత్వం విశ్వాసం, శ్రేయస్సును పెంపొందించడం ఆర్థిక సాధికారత దిశగా వ్యక్తులు, వ్యాపారాలు సంఘాలను నడిపించే బలీయమైన స్తంభాలుగా పరిణామం చెందింది సమగ్రత పారదర్శకత కస్టమర్ ప్రాధాన్యత విలువలతో మా కార్యకలాపాలు పోతుకుపోయాయి. బ్యాంక్ ఆప్ ఇండియా రంగం ఎప్పటికప్పుడు మారుతున్న ఆవసరాలకు అనుగుణంగా అనేక రకాల సేవలను అందించడానికి సాంకేతికతతో కూడిన ఆవిష్కరణలకు రూపకల్పన జరిగింది. మా బ్యాంక్ ఆర్థిక చేరికలను ప్రోత్సహించడంలో ముందంజ లో ఉంది అనేక కార్యక్రమాల ద్వారా అధికారిక బ్యాంకింగ్ రంగంలో పాల్గొనడానికి మరియు అవసరమైన ఆర్థిక సేవలను పొందేందుకువీలుగా పూర్తి మద్దతు అందిస్తున్నాము ఈసందర్భంగా కస్టమర్లనందరికి అమూల్యమైన సహకారం అందించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ మేనేజర్ కె శ్రీనివాస్, డిప్యూట జోనల్ మేనేజర్ ఎన్ జేజేశ్వరరావు, హెచ్ ఆర్ ఛీఫ్ మేనేజర్ జి శివప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 85వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అగనంపూడి , సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అంగనంపూడి నిర్వాసిత కాలనీలలో 90లక్షల రూపాయలుతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి గురువారం శంకుస్థాపనలు చేశారు. కొండయ్య వలసలో 20లక్షలతో సామాజిక భవనం డొంకాడలో 20 లక్షలతో వరద నీటి కాలువ బొర్రమాంబ ఉప్పర కాలనీలో 50 లక్షలతో రక్షణ గొడ నిర్మాణానికి గాను ఎమ్మెల్యే నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అన్ని వర్గాలను సమాన దృష్టితో చూడటమే కాకుండా పారదర్శక పాలనతో అందిర మన్నిను లు అందుకుంటున్నారని అన్నారు. ఇలాంటి నాయుడినీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మనందరం ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగిరెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు సమకూర్చుకొని వార్డు పరిధిలో ముఖ్య సమస్యలను గుర్తించి అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ యలమంచిలి అప్పారావు, పిల్లా సురేష్, విందుల వరహాలు సాయిని సన్యాసిరావు, అచ్చిబాబు, సేనపతి పార్వతి, టిడిపి జనసేన నాయకులు బి సత్యనారాయణ, అప్పారావు, జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియెన్స్,డిజిటల్ కంటెంట్ క్రియేషన్‌కు ఆదరణ పెరుగుతుంది

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ప్రపంచంలో బ్రిలియెన్స్,డిజిటల్ కంటెంట్ క్రియేషన్‌కు ఆదరణ పెరుగుతుందని, అందుకుతగ్గట్టు సృజనాత్మక నిపుణులకోసం వెస్టన్ డిజిటల్ డబ్ల్యుడి బ్లూ 'ఎస్ఎన్ 580 ఎన్వీఎంఈ' ఎస్ఎస్డీ పరిచయం చేస్తున్నట్టు వెస్టన్‌డిజిటల్ సీనియర్ డైరెక్టర్ సేల్స్ (ఇండియా) ఖలీద్‌వానీ తెలిపారు. రిచ్‌కంటెంట్ ఉత్పత్తి, వినియోగానికి మద్దతు ఇచ్చే అధునాతన సాంకేతికతలకు ఇది మార్గం సుగమం చేస్తుందన్నారు. వినియోగదారులు, విద్యార్థులు, నిపుణులకోసం, వారి ఊహలను ప్రవహింపచేయ డానికి వేగవంతమైన, నమ్మదగిన సాధనాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అవార్డు-విజేత ఎస్ఎస్డీపోర్ట్‌ఫోలియో ఆధారంగా వెస్టన్ డిజిటల్ డబ్ల్యుడీ బ్లూ ' ఎస్ఎన్ 580 ఎన్వీఎంఈ' పిసిఐ ఈ (ఆర్) జెన్ 4.0అంతర్గత ఫ్లాష్ డ్రైవ్‌అనేది ప్రస్తుత పిసీలను అప్‌గ్రేడ్ చేసేటప్పుడు లేదాకస్టమ్ బిల్డ్‌ను ఎలివేట్ చేసేటప్పుడు సృజనాత్మక ఔత్సాహికులకు సంఘం నిపుణుల కోసం ఉద్దేశించబడిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డైరెక్టర్ మార్కెటింగ్, డియా, మిడిల్ ఈస్ట్, టిఐఎ ,వెస్టన్ డిజిటల్ జగన్నాథన్ చెల్లయ్య మాట్లాడుతూ కంటెంట్ సృష్టికర్తలు వనరుల-ఇంటెన్సివ్ అప్లికేషన్‌లు, 4కే వీడియోల టి పెద్దమల్టీమీడియా ఫైల్‌లతో పనిచేస్తుందన్నారు. భారతదేశంలో లీనమయ్యే డిజిటల్ కంటెంట్‌కు డిమాండ్ పెరుగుతున్నందున, అధిక-పనితీరుగల సాధనాల అవసరం కూడా పెరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల పరిమిత వారంటీకలదన్నారు. ఫీచర్ చేసిన మొదటిడ్రైవ్ అన్నారు. ఇది నిపుణులు, పిసి బిల్డర్లు, కంటెంట్ క్రియేటర్‌లు లోడ్, ఫైల్ గురించి చింతించకుండా వారు చేసే వాటిపై ఎక్కువ దృష్టి పెట్టేలా చేస్తుందన్నారు.

## కైలాసగిరిపై సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు తన వంతు కృషి

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త





కైలాసగిరిపై సైన్స్ మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషిచేస్తానని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం నగరంలోని అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖజిల్లా, అనకాపల్లి జిల్లాల సారథుల సంయుక్త సౌజన్యంతో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సైన్స్ మ్యూజియం కోసం మీ అసోసియేషన్ తరుపున ఒక వినతిపత్రాన్ని తనకు అందించినట్టయితే తద్వారా విశాఖజిల్లా కలెక్టర్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి తెలియచేసి కైలాసగిరిపై సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు తన వంతు కృషిచేస్తానన్నారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తున్న గురువులైన మీ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ విద్యా మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్‌చంద్రకళ, ఆర్‌జెడిఎం.జ్యోతికుమారి తదితరులు పాల్గొని ప్రసంగించి విద్యార్థుల ఉన్నతకిప్రైవేట్ పాఠశాల అభివృద్ధికి తప్పకుండా కృషిచేస్తామని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎ.కృష్ణారెడ్డి, ఎంవివి సత్యనారాయణ, ఎంవిరావు, డా.ఎస్.శ్రీనివాసరావు, కె.గోవిందరావు, సిహెచ్ సూరిబాబు, డా.ఎస్‌కెకాసిం పలువురు ప్రముఖులు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎంవి.రాజశేఖర్ అతి త్వరలో విశాఖపట్నంలో విద్యార్థుల కోసం నిర్వహించబోతున్న జాతీయ దేశభక్తి బృందగాన పోటీల వివరాలను సభికుల సమక్షంలో ప్రకటించారు.

## వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవం

### -ఇస్కాన్‌కు విచ్చేసిన పలువురు ప్రముఖులు

### -అలరించిన ఉట్టికొట్టే ఉత్సవం

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ ప్రాంగణంలో గల శ్రీరాధా దామోదర మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయ్‌సేవినిల సారథ్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు పుష్పార్చన నిర్వహించారు. హరేకృష్ణ మంత్రసంకీర్తన, ఉట్టికొట్టేఉత్సవం, చిన్నారుల, విద్యార్థుల విచిత్రవేషధారణ కూచిపూడి నృత్యపోటీలు కళాకారుల ప్రతిభను కనబరిచాయి. విజేతలకు మాతాజీ చేతులమీదుగా బహుమతులు అందచేసారు. బాలకృష్ణుణి ఉయ్యాల ఉత్సవం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఇస్కాన్ జీవితకాల సభ్యులు, దాతలు, సేవకులు వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జివిఎంసి కమిషనర్ శ్రీసాయికాంత్ వర్మ నగర మేయర్ గొలగాని హరివెంకటకుఆరి, ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఉయ్యాల సేవ నిర్వహించి శ్రీరాధాకృష్ణను దర్శించకున్నారు. వీరిని సాంప్రదాయం ప్రకారం ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయ్‌సేవిని స్వాగతించి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందచేసారు.

## వివేకానందలో రెండోరోజు శ్రీకృష్ణజన్మాష్టమివేడుకలు

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



శ్రీస్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో రెండోరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కూడా ఇదే మాదిరిగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ముఖ్యఅతిథులుగా సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్, ద్రోణంరాజుశ్రీవాత్సవ్, యువనాయకులు, వాల్తేర్‌రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్ శ్రీకృష్ణ భగవానుని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వివేకానంద సంస్థ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 29వ వార్డులో కోలాహలంగా ఉట్ల వేడుకలు

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని ఈరోజు విశాఖపట్నం దక్షిణ నియోజ వర్గం 29వ వార్డు రామజోగిపేటలో ఆర్‌జిపి బాయ్స్ ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటి మెంబర్ వురికిటి నారాయణరావు, దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సిపి సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉట్లపండుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు యువత చిన్నారులు పాల్గొని కోలాహలంగా వేడుక చేసుకున్నారు. ఈవేడుకల్లో స్థానిక వార్డు నాయకులు కండిపిల్లిసతీషకుమార్, ఒమ్మికిషోర్, మున్నా, నవీన్, చంటి, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెడికల్ క్యాంప్

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

55వ వార్డు తిక్కవానిపాలెం శివాలయం వద్ద ఉదయం 9 గంటల నుండి గీతం హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా మెడికల్‌క్యాంపు ఏర్పాలు చేసినట్టు రాష్ట్ర టిడిపి మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు, ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు, గీతం చైర్మన్ ఎం.శ్రీభరత్ విచ్చేస్తారని రాష్ట్రటిడిపి మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, వార్డు సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## కృష్ణ గ్రామర్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

ఆరిలోవ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఆదర్శనగర్ ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్‌లో స్కూల్ అధినేత ముని మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్కూల్ ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థులందరూ కృష్ణుని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపిక వేషధారణతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలోఉపాద్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాతవరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### -జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి

అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈనెల 8వ తేదీ శుక్రవారం నాతవరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 8వ తేదీ శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమాన్ని మండలం లోని ప్రజలందరూ సమస్యలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకో వలసిందిగా కోరారు.

## చంద్రబాబు పాలనలో పించన్ల పెంపు : టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు రూ.200లు నుండి రూ.2వేలు పించన్లు పెంచడం జరిగిందని రంపచోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో లబ్బర్తి, కింద్ర, గడుఒకుర్తి పంచాయతీల్లో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన చంద్రన్న ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే మన ముందున్న కర్తవ్యమని, ప్రతీ కార్యకర్త కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ఇంటింటికీ వెళ్ళి మేనిఫెస్టోకి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వంతల రాజేశ్వరి విజ్ఞప్తి చేసారు. 45 రోజులు పాటు జరిగే ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, క్లష్టరు ఇన్‌చార్జులు, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు సమన్వయంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులు పిలుపు నిచ్చారు. అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు మఠం ఉదయ్‌బాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, జెట్టి మధు, సురేష్, తేజ, సత్యనారాయణ పాల్గొన్నారు

# గడప గడపకు మన ప్రభుత్వం

## -వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

## -మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైసీపీ లోకి భారీగా చేరికలు

అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



పేదలకు ప్రభుత్వ పథకాలను నిర్విఘ్నంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జోరు వానలోనూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు, ఈ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక గాంధీనగర్ లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికుల తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేయాలని మంత్రి అమర్నాథ్ ను కోరగా దసరా నాటికి ఇల్లు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అలాగే గాంధీ నగర్ లోని స్థానిక సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కొడూరు రవీంద్రనాథ్ నేతృత్వంలో పలువురు మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైఎస్సార్సీపీ లో చేరారు. అమర్నాథ్ తొలుత పార్టీ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాగా 82వ వార్డులోని ఇన్నమ్ టాక్స్ ట్రీట్ లో 10.50లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ఆర్సీసీ కల్వర్టు పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనకాపల్లి పట్టణాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని చెప్పారు. గత ప్రభుత్వాలు అనకాపల్లి పట్టణ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనకాపల్లి పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. అనకాపల్లి సమీపంలో ఆటోనగర్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా పలు పెద్ద పరిశ్రమలను అనకాపల్లికి అనుకూలించేఏర్పాటు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసినదేనని, వీటిలో కూడా స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే అనకాపల్లి పట్టణాన్ని అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని చెప్పారు. అనంతరం నెహ్రూ చౌక్ నుంచి గుండాల వీధి వరకు 141లోల రూపాయలతో నిర్మించనున్న తారు రోడ్డుపుట్పాత్ టైల్స్ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్‌ఫ్రాలో వాటర్ వేస్ ఆధారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యదర్శి జాజుల రమేష్ జిల్లా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర రామమూర్తి మూనారి శ్రీను, 84వార్డు ఇంచార్జి కోరుకొండ రాఘవ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాలుగు ప్రముఖ కులాలు కేంద్ర ఓబీసీ రిజర్వేషన్ రావడం లేదు

## -రాజ్యసభ సభ్యుడు జీవిఎల్ నరసింహారావు వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాలుగు ప్రముఖ కులాలు కేంద్ర ఓబీసీ రిజర్వేషన్ రావడం లేదని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు వెల్లడించారు. వారంతా పదేళ్ల నుంచి కేంద్ర ఓబీసీలో చేర్చాలని కోరుతున్నారు ఉత్తరాంధ్ర లో కొందరికి బీసీ గా ఉన్న, రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలకు వేళ్తే న్యాయం జరగడం లేదన్నారు. ఈ అంశం మీద పార్లిమెంట్ లో మాట్లాడాను అని తెలిపారు. ఎన్ సి బి సి చైర్మన్ తో మాట్లాడాను అని, ఈనెల 13న ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ఈ నాలుగు కులాలు ఓబీసీ చేర్చాలని ప్రతిపాదన కేంద్రం ముందు ఉంచుతున్నామని తెలిపారు. ఉత్తరాంధ్రకు చెందిన 26కులాలను తెలంగాణ రాష్ట్ర బిసి జాబితా నుంచి తొలగించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా హైదరాబాద్ ఉందన్నారు. రిజర్వేషన్లు, రాష్ట్ర ప్రభుత్వం పరిధి కావచ్చు కానీ బీసీలకు నష్టం జరుగకూడదు లని వివరించారు. ఇది రాజ్యాంగ విరుద్ధ చర్య అని అన్నారు రాజ్యాంగ సవరణ 338 (బి) లో స్పష్టంగా చెప్పబడిందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఎందుకు కొన్ని కులాలను నష్టం చేశారని ఆరోపించారు. సాగర్‌మాల్ కన్వెన్షన్ హాల్‌లో ఉత్తరాంధ్ర బిసిల సమాజిక సాధికారత సదస్సు జరిగింది. ముఖ్య అతిధిగా రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు , తూర్పు కాపు, శిష్టకరణ, కళింగ వైశ్య, సొంది లకు కే ంద్ర ఓబీసీలో చేరచడం తెలంగాణలో తొలగించిన 26బీసీ కులాలను తిరిగి చేర్చాలని నిర్ణయం ఉత్తరాంధ్ర బీసీ సంఘాలకు న్యాయం జరగాలని తీర్మానం జరిగింది.

# కడప జిల్లా ప్రొద్దుటూరు లో శ్రీకృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్న వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు లో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలో స్థానిక ఎమ్మెల్యే రమేష్ యాదవ్ తో కలిసి వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి యాదవ్ యువత, పెద్దలు చేరుకోవడంతో ర్యాలీ గా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ను స్థానిక కమ్యూనిటీ పెద్దలు ఎమ్మెల్సీ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ప్రపంచ నలుమూలలా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతున్నాయని ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా అందించిన సందేశం నేటి కలియుగం లో ఆచరిస్తున్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్య లో యాదవ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# జీవీయంసీ కమీషనర్ దృష్టికి గెడ్డలు కాలువల సమస్యలు

ములగాడ, సెప్టెంబర్ 07,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన గెడ్డలు, కాలువల సమస్యలను పరిష్కరించాలంటూ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఆయన చాంబర్‌లో కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సంధర్బంగా గణబాబు మాట్లాడుతూ హెచ్‌పిసియల్ సంస్థ విస్తరణలో భాగంగా పబ్లిక్ ఇయిరింగ్‌లో యాజమాన్యం అంగీకరించిన విధంగా రెండు స్ట్రాంమ్ వాటర్ డ్రైయిన్‌లను నిర్మించాలని ప్రతిపాదించారని, మొదటిది మల్కాపురం డ్రైయిన్ పూర్తి అయ్యిందని తెలిపారు. రెండోవది శ్రీహరిపురం డ్రైయిన్ ఎం.ఐ.జి కాలనీ మీదుగా ఎక్స్‌సర్వీస్ మెన్ కాలనీ, శ్రీహరిపురం మార్కెట్ జంక్షన్,కోరమండల్ సంస్థ మీదుగా గుల్లలపాలెం నుంచి హెచ్‌పిసియల్ ద్వారా సముద్రంలో నీరు కలిసే గడ్డని ఆధునీకరించాలని, శ్రీహరిపురం డ్రైన్ కు సంబంధించి గతంలో డి.ఆర్.ఆర్ ని అమలు చేసే విధంగా హెచ్‌పిసియల్ సంస్థ నుంచి నిధులు మంజూరు చేయించుకొని ఈ దీర్ఘకాల సమస్యను పూర్తి చేయాలని జీవీయంసీ కమీషనర్‌ని కోరినట్లు గణబాబు తెలిపారు.

# ప్రతిభ పాఠశాలలో ఘనంగా ఉట్ల సంబరం



ములగాడ,సెప్టెంబర్07,ప్రభాత వార్త

పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 59వ వార్డు రైతుబజార్ సమీపం వద్ద నున్న ప్రతిభ పాఠశాలలో శ్రీకృష్ణజన్మాష్టమి సంధర్బంగా చిన్నారులతో ఉట్ల సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సంబరాలలో చిన్నారులు చిన్నిశ్రీకృష్ణుని వేషధా రణతో ఉట్లను పగలుకొడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్బంగా ప్రతిభ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు తోణంగి రమణి మాట్లాడుతూ ప్రతీఏడాది చిన్న పిల్లలతో శ్రీకృష్ణజయంతి నాడు ఉట్ల సంబరాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకో వైజాగ్‌పై ప్రత్యేక దృష్టి





గాజువాక,సెప్టెంబర్ 07,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖను ప్రపంచ ప్రమాణాలతో పర్యావరణ నగరంగా మార్చేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ఎకో వైజాగ్" కార్యక్రమాన్ని చేపట్టిందని అంతర్జాతీయంగా విశాఖను సుందర విశాఖగా తీర్చిదిద్దరమే నా ప్రధాన లక్ష్యం అని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ సి.యం.శ్రీకాంత్ వర్మ స్పష్టం చేసారు. గురువారం జీవీయంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్‌లో వార్తా దిన పత్రిక ప్రతినిధితో ముఖాముఖి కార్యక్రమంలో విశాఖ నగరం అభివృద్ధిపై అధికారులు,సిబ్బంది, కౌన్సిల్ సభ్యుల సహాయ సహకారంతో అమలు చేస్తున్న కార్యక్రమాలను వెళ్ళడించారు. ప్రజలు, సిబ్బంది గౌరవప్రదమైన మద్దతుతో విశాఖపట్నాన్ని భారత దేశంలో పరిశుభ్రమైన నగరంగా తీర్చి దిద్దడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని, వినూత్న కార్యక్రమాలతో, పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతున్నామని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ప్రతీ ఏడాది నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీయంసీ బలమైన పోటీదారుగా నిలిచిందని తెలిపారు. 2022 సంవత్సరానికి జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 4వ స్థానాన్ని కైవసం చేసుకుందని, ఈ విజయానికి కొనసాగింపుగా జీవీయంసీ క్లీన్ అండ్ గ్రీన్ దిశగా అభివృద్ధి చెందితొందని, ఇందులో భాగంగా నగరం యొక్క స్థిరమైన అభివృద్ధి సమగ్ర పర్యావరణ సమతుల్యత అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణించబడిందని తెలిపారు. విశాఖనగరాన్ని ప్రపంచ ప్రమాణాలతో పర్యావరణ నగరంగా మార్చేందుకు జీవీయంసీ జూన్,05వ తేదీన జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా "ఎకో వైజాగ్"అనే కార్యక్రమాన్ని ప్రారంభించిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 అత్యంత ముఖ్యమైన వాటికి ప్రాధాన్యతనివ్వడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ ను సురక్షితంగా ఉంచుతూ పౌరుల ప్రస్తుత జీవనోపాదిని మెరుగుపరిచేందుకు దోహదపడే 5అంశాలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. వాటిలో 1. ఎకో క్లీన్, 2. ఎకో గ్రీన్, 03.ఎకో బ్లూ, 04 ఎకో జిరో ప్లాస్టిక్, 05. ఎకో జీరో పోల్యూషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ముందుగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన, నిషేదంపై జీవీయంసీలో ఎకో జిరో ప్లాస్టిక్ అమలు చేయడానికి ఎన్‌పోర్సుమెంట్ బృందాలను ప్రారంభించినట్లు తెలిపారు. నగర పరిధిలో సచివాలయం సిబ్బంది, జీవీయంసీ అదికారులతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని దీంట్లో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీన 11000 కిలోల సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనచేసుకున్నామని, సుమారు 63,415 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పౌరులు, వాటాదారులలో సామాజిక, పర్యావారణ బాద్యతను పెంపోందించే ప్రయత్నంలో జీవీయంసీ అందరినీ సమిష్టగా ఒకే వేదిక పైకి తీసుకొచ్చి ఫలవంతమైన ఫలితాన్ని ఎకో బీచ్ వాక్స్ క్లీన్ అప్ డ్రైవ్ లతో తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థలు,ప్రవేటు సంస్థలు పర్యావరణ వైజాగ్ ప్రచారంలో తమ వంతుగా పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించడానికి, మద్దఇవ్వడానికి ఇటీవల ఆంధ్రా క్రికెట్ అసోషియోషన్ , బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీని ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. సామాజిక, పర్యావరణ బాధ్యతలను ప్రోత్సహించడంలో యువకులను నిమగ్నం చేయడం జరిగిందని అన్నారు. జూన్ 09న జీవీయంసీ సహకారంతో ఎక్సస్ బ్యాంక్ 250మంది వలంటీర్లతో "ఓపెన్ ఫర్ ది ప్లానెట్ క్లీన్ ఏ థాన్" పేరుతో బీచ్ క్లీన్ అప్ డ్రైవ్ ను నిర్వహించి, సుమారు 1టన్ను చెత్తను శుభ్రం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా 60సం.పైగా సేవలందిస్తున్న, ఇతర కారణాల వలన మరణంతో ఏర్పిడిన ఖాళీగా ఉన్న 482 పోస్టు ల భర్తికి నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన సుమారు 227మందికి ఎపిసిఓఎస్ ద్వారా పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మిగిలిన 255మంది భర్తికి అవసరమైన అన్ని చర్యలు పరిశీలిస్తున్నామని తెలిపారు. మలేరియా సెల్ ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాదుల నివారణలో చురుకుగా పాల్గొనేందుకు జీవీయంసీ పరిధిలో గృహాలు, వాణిజ్య సముదాయాలను లక్ష్యంగా చేసుకొని యాంటీ లార్వా ఆపరేషన్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 7వ తేదీనాటికి 72మలేరియా కేసులు, 594 డెంగ్యూ కేసులు,2చికున్‌గున్యా కేసులు నమోదు అయినట్లు తెలిపారు. వేక్టార్‌ల పెరుగుదల నిరోదించేందుకు గుర్తించిన నీటి నిల్వలలో 20లక్షల గుంబూసియా చేపలను విడుదల చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 7130 నీటి వనరులలో 5లక్షల గుంబూసియా చేపలను విడుదల చేసినట్లు తెలిపారు. మంగళవారం ట్యాంక్ క్లీనింగ్, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పచ్చదనాన్ని పెంచడానికి, వాయు కాలుష్యనివారణకు నగరంలో 8మండలాలలో అన్ని పట్టణ ప్రాంతాలలో లక్ష చెట్లు మొక్కలు నాటాలని జీవీయంసీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నగరంఅంతా 50శాతం గ్రీన్ కవర్ సాధించేలా వైజాగ్‌ను చేయడమే లక్ష్యం అని అన్నారు. శుద్ధిచేసిన నీటిని పునర్ వినియోగం, వర్షపు నీటి సేకరణ నీటి వనరుల పునరుజ్జీవనాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పార్క్‌లు రహదారులు, గోల్ఫ్ కోర్స్ వద్ద గ్రీన్ కవర్ చేయడానికి ఎస్ టి పి ఎస్ నుంచి శుద్ధి చేయబడిన నీటిని వినియోగిస్తున్నామని తెలిపారు. "ఎకో వైజాగ్ "దీర్ఘకాలికి అమలు కోసం "ఎకో ఫండ్ "అనే ప్రత్యేక నిధిని ప్రారంభించినట్లు తెలిపారు. ఎకో వైజాగ్ సమగ్ర పర్యావరణ సమతుల్యతను సృష్టించేందుకు, మెరుగైన ఫలితాలను సాధించేందుకు నిర్ధిష్ట లక్ష్యాలతో ముందుకు వెలుతున్నామని విశాఖ ప్రజలు సహకరించాలని జీవీయంసీ కమీషనర్ శ్రీకాంత్ వర్మ కోరారు. మాష్టర్ ప్లాన్ కు అనుగుణంగా రహదారుల విస్తరణ చేపడుతున్నామని, అందులో భాగంగా కొన్ని ప్రాంతాలలో ఆక్రమణలను తొలిగించడం జరుగుతుందని తెలిపారు.జగదాంబ నుంచి పాతనగరం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వ నిబంధనల మేరకే విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. దీనికి ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలిగించుకొని జీవీయంసీ సహకరించాలని కోరారు. ఆలాగే పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, గెడ్డల వద్ద లెట్రిన్‌కు అవకాశం లేకుండా వర్టికల్ గార్డెనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నగరాన్ని సాధ్యమైనంత తొందరగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. నిర్మాణ పనులలో, అభివృద్ధి పనులలో పెండింగ్ బిల్లులను చాలా వరకు పూర్తి చేసామని, మిగిలిన పెండింగ్ బిల్లులు కూడా చెల్లింపులకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విశాఖ నగరాన్ని అభివృద్ధిచేయడానికి కొన్ని అంతర్జాతీయ సంస్థల సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. నగరవాసులు ఎకో వైజాగ్ కు పూర్తి సహాయ న వాకారాలు అందించాలని కోరారు.

# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, సెప్టెంబర్07,ప్రభాతవార్త



అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జీవీయంసీ జోన్-6 కార్యాలయంలో జరిగిన నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులుంటే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపాకు మద్దతుతెలిపాలని కోరారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఇప్పటికే అభివృద్ధిపనులు కొన్ని పూర్తికాగా, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పల్లా చినతల్లి, రాజానరామారావు, స్టాలిన్, జోన్-6 జెడ్సీ పి.సింహాచలం, నాయకులు పూర్ణానందశర్మ, బగాదిసన్నీ,బొడ్డగోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో పించన్లు పెంపు : టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు రూ.200లు నుండి రూ.2వేలు పింఛన్లు పెంచడం జరిగిందని రంపచోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో లబ్బర్తి, కింద్ర, గడుఒకుర్తి పంచాయతీల్లో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు అధ్యక్షతన చంద్రన్న ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే మన ముందున్న కర్తవ్యమని, ప్రతీ కార్యకర్త కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ఇంటింటికీ వెళ్ళి మేనిపేస్టోకి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వంతల రాజేశ్వరి విజ్ఞప్తి చేసారు. 45 రోజులు పాటు జరిగే ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, క్లష్టరు ఇన్‌చార్జులు, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు సమన్వయంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు మఠం ఉదయ్‌బాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, జెట్టి మధు, సురేష్, తేజ, సత్యనారాయణ పాల్గొన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

Gr. & 1st Floor, Sri Narayana Bhavan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No.732/2023**

**Summons under sub-section(4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Union Bank of India, Main Branch-3, Visakhapatnam**

**Vs**

**Pukkalla Ramulamma & Pukkalla Mahesh**

To

1. **Smt. Pukkalla Ramulamma,** W/o. Kodhanda, 14-15-256, Eguva Peta, Bheemunipatnam, Visakhapatnam.
2. **Sri Pukkalla Mahesh,** S/o Kodanda Pukkalla, 14-15-256, Eguva Peta, Bheemunipatnam, Visakhapatnam.

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

Whereas, O.A.No. 732/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on **26-09-2023.** Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 21,26,319.36/-** (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under-

(1) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(2) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(4) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

(6) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **26-09-2023** at **10.30 A.M.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 5th day of September 2023.**

**Signature of the Officer**
**Authorised to issue Summons**



**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్,
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి)** ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహరాణిపేట, విశాఖపట్నం-530002, **హామీదారు: శ్రీ కొప్పురవారి ప్రవీణ్ కుమార్,** తండ్రి: కె. మాణిక్యాలరావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. **డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై.** (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 04-10-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 05-10-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9497/2007, తేది.15-12-2007 ప్రకారం) కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాద గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి ఎల్.పి.నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి ప్యారడైజ్ 1 లోని **ప్లాటు నెం.12**తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల స్థలం. **సేల్ డీడ్ నెం.9497/2007** ప్రకారం. **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.13, **పడమర:** ప్లాటు నెం.11, **ఉత్తరం:** ప్లాటు నెం.3, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 9.05 లక్షలు | రూ. 0.91 లక్షలు |
| **ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని **ప్లాట్ నెం.8**తోగల 224 చ॥గ॥లు లేదా 188.16 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.9500/2007 ప్రకారం). హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.14 లక్షలు | రూ. 1.02 లక్షలు |
| **ఆస్తి నెం.3: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.6** తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.5, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.71 లక్షలు | రూ. 1.08 లక్షలు |
| **ఆస్తి నెం.4: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.5**తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.6, **పడమర:** పరవాడ-నునపర్తి రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 14.36 లక్షలు | రూ. 1.44 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ **https://www.mstcecommerce.com** ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.05-10-2023 ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 07-09-2023
ప్రదేశం : విశాఖపట్నం

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## పలుచోట్ల కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న పైలా

మాడుగుల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



మాడుగుల నియోజవర్గంలో గురువారం పలు చోట్ల నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మాడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీడికాడ మండలం అప్పలరాజుపురం. కే.కోటపాడు మండలం సూదివలస, గుల్లిపల్లి గ్రామాలలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యే చోట్ల జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమాలకు అయన విరాళం అందించారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి కన్నంనాయుడు, కురచ కన్నంనాయుడు, దోకల రామలింగస్వామి, కురచ నాయుడు కాళ్ళ కిరణ్ కుమార్, చీపురుపల్లి హరీష్, నాయుడు, మొల్లి గంగు నాయుడు రాళ్లపల్లి దేముడు, కసిరెడ్డి అప్పలనాయుడు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపల్లి శ్రీ మోదకొండమ్మ ఆలయానికి రూ.50 వేల విరాళం అందించిన పైలా

మాడుగుల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు అందిస్తున్న సహకారాన్ని పలువురు కొనియాడారు. చీడికాడ మండలం, చెట్టుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మోదకొండమ్మ ఆలయాన్ని గురువారం సందర్శించిన పైలా ప్రసాదరావు ఆలయ రంగుల నిమిత్తం రూ.50 వేలను విరాళంగా మోదకొండమ్మ ఆలయ కమిటీకి అందజేశారు. అనంతరం పైలా ప్రసాదరావును శ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు అడిగిన వెంటనే ఏ కార్యక్రమాన్ని అయినా విజయవంతం చేసేందుకు పైలా ముందుకొచ్చి సహకరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ తనవంతు బాధ్యతగా వివిధ సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారాన్ని అందిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి గణేష్, పాతాళం ఎర్నాయుడు, ఉప సర్పంచ్ పాతాళం గణేష్, పాతాళం సత్యారావు, సేనాపతి జగ్గారావు, కాకర ముసిలి నాయుడు,విస్సారపు దుర్గారావు, పాతాళం శ్రీను, క్లస్టర్ ఇంచార్జిలు రెడ్డి సన్యాసినాయుడు, పేరపు కొండబాబు, రెడ్డి రాము, పేరపు అప్పారావు, జాజిమొగ్గల ప్రసాద్, తాటికొండ దేముదునాయుడు, శరగడం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

మాధవధార, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బాల భవన విద్యాలయంలో ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నటువంటి సీనియర్ ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ టి.మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణారావు ఎస్జీటీ బి.ఉషారాణిలకు ఉత్తర నియోజకవర్గంఉత్తర నియోజకవర్గం ఇన్చార్జ్ కేకే రాజు, కార్పొరేటర్స్ మురళి నగర్లో సన్మానం చేశారు. బాలభాను విద్యాలయం కరస్పాండెంట్ బిఆర్ కే రాజు ప్రిన్సిపాల్ శుభశ్రీ, డైరెక్టర్స్ సత్తిబాబు, వి.పార్వతి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఎస్ఈబి దాడులు....

### 25 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్టు

అడ్డతీగల, సెప్టెంబరు5, ప్రభాతవార్త



25లీటర్ల నాటు సారాతో వ్యక్తిని అరెస్టు చేసినట్లు రంపచోడవరం ఎస్ఈబి సిఐ ఏ.ఆనంద్ తెలిపారు. సిఐ ఆనంద్ తెలిపిన ప్రకారం అడ్డతీగల మండలం పెద్దమునకనగడ్డ గ్రామంలో సిఐ ఏ.ఆనంద్ ఎస్సై ఫణీంద్ర కుమార్లు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో 25లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని పెద్ద మునకనగడ్డ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ లేదా అమ్మకాల గురించి ఏదైనా సమాచారం ఉన్న యెడల, రంపచోడవరం ఎస్ఈబి స్టేషన్కు సమాచారం అందివ్వాలని సిఐ ఆనంద్ తెలిపారు.

## అభివృద్ధి అంటే ఇదేనా?

### ఎం.ఎల్.సి, ఎం.ఎల్.ఎకు సిపిఎం నేతల సూటి ప్రశ్న

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తమ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, అభివృద్ధి అంటే, ఉన్న రోడ్లను తవ్వేసి నాలుగేళ్ళుగా తవ్వినవి తవ్వినట్లు వదిలేయటమేనా? అని సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ నాగులపల్లి ధనలక్ష్మిలను పత్రికా ముఖంగా ప్రశ్నించారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు అధ్యక్షతన, పార్టీ మండల ముఖ్యనేతల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సత్యనారాయణ, మండలంలోని రోడ్ల దుస్థితిపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. పెద్దమట్టపల్లి, కుందులూరు, మీదుగా చింతూరు మండలం నరసింగపేట వెళ్లే ప్రధాన రోడ్డు ను నాలుగు సంవత్సరాల క్రితం, ఆర్భాటంగా ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ ధనలక్ష్మిలు పెద్దమట్టపల్లిలో పెద్ద సభ పెట్టి, రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయంటు, రోడ్డు నిర్మాణ పనులకు గాను శంకుస్థాపన చేసి, ఉన్న రోడ్డును తవ్వించి వదిలేశారని ఆరోపించారు. ఉన్న రోడ్డు మొత్తం తవ్వి వదిలేసిన కారణంగా ఆ మార్గం గుండా ప్రస్తుతం ఆటోలే తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. సంభందిత గ్రామాలకు 108, 104 వాహనాలు సైతం వెళ్ళలేని పరిస్థితి ఉందన్నారు. ఈ పరిణామంతో మండల కేంద్రానికి 20.కిమీ దూరంలో ఉన్న కుందులూరు, టేకులూరు, గుల్లేటివాడ, ములకనపల్లి, కుంజువారిగూడెం, తెల్లంవారిగూడెం, గ్రామాల ప్రజలు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసు పత్రులు, బ్యాంకులకు, నిత్యావసర సరుకుల కొరకు రావాలంటే, నరకం చవిచూస్తున్నారన్నారు. ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న వైసిపి ప్రజా ప్రతినిధులకు గిరిజన ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తవ్వి వదిలేసిన రోడ్డును తక్షణమే నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు వడ్లాది, రమేష్, గుండుపూడి లక్ష్మణరావు, పంకు, సత్తిబాబు, సోడి మల్లయ్య, నాళ్ళారపు ప్రకాష్, చీరపు తాతబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి, ఎం.ఎల్.ఎ సభకు వచ్చి ఆకలితో అలమటించిన కొండరెడ్లు

### జడ్.పి.టి.సి రంగారెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వరరెడ్డిల ఆరోపణ


వి.ఆర్.పురం, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



మండల కేంద్రానికి 25.కిమీ దూరంలో గోదావరి నది మార్గంలో ఉన్న కొండరెడ్లను, ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ నాగులపల్లి ధనలక్ష్మిల సభకు అధికారులు హడా విడిచేసి ఉదయాన్నే పిలిపించి, సాయంత్రం వరకు అమాయక కొండరెడ్లను ఆకలితో అలమటింపచేశారని, జడ్.పి.టి.సి వాళ్ళరంగారెడ్డి, జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, తుమ్మిలేరు సర్పంచ్ అందెల సీతారామిరెడ్డిలు తీవ్ర స్వరంతో ఆరోపించారు. గురువారం వారు రేఖపల్లిలో విలేఖరుల సమావేశం పెట్టి మాట్లాడారు. ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ ధనలక్ష్మిల చేతుల మీదుగా పెన్షన్లు అందించాలనే దురుద్దేశంతో, ఇటివలనే ఇళ్ళ వద్ద ఇచ్చిన పెన్షన్ల డబ్బులను అధికారులు లబ్దిదారులను తీసుకొని రమ్మని వత్తిడిచేసి, అలా ఇచ్చిన డబ్బులనే తమ ప్రచారం కోసం మళ్ళి ఎం.ఎల్.సి, ఎం,ఎల్.ఎల చేత ఇప్పించారని వారు అవేదన వ్యక్తం చేశారు. తమ స్వప్రయోజనాల కోసం, ప్రచారాల కోసం వృద్దులు, మహిళలు, చిన్నపిల్లలు అందర్ని ప్రాణాలతో చెలగాటం ఆడే ప్రయాణం చేపించి, ఆకలి, దప్పులతో ఇబ్బదులకు గురిచేశారన్నారు. సంబంధిత గ్రామాల కొండరెడ్డి ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ఇళ్ళ పట్టాలు, వారి ఇళ్ళకే వెళ్ళి అందివ్వమని తాము పలుమార్లు స్దానిక అధికారులను కోరినప్పటికి పట్టించుకోలేదని వారు వాపోయారు. ఇప్పటికైన స్దానిక అధికారులు, అదికార పార్టీ ప్రజా ప్రతినిధుల మెప్పు పొందటం కోసం, అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేయటం మానుకోవాలని వారు హితువు పలికారు.

## ఎం.ఎల్.సి, ఎం.ఎల్.ఎల చేతుల మీదుగా 259 మందికి పెన్షన్లు పంపిణీ

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 259 మంది లబ్దిదారులకు గాను, కొత్తగా మంజూరైన పెన్షన్లు రూ. 2,750 చొప్పున ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఎ నాగులపల్లి ధనలక్ష్మిల చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. గురువారం ఎం.ఎల్.సి అనతబాబు, ఎం.ఎల్.ఎ ధనలక్ష్మిలు మండలంలో పర్యటించారు. స్దానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో వారు పాల్గొని, లబ్దిదారులకు నగదు అందజేశారు. ఈ సంధర్భంగా అనంతబాబు, ధనలక్ష్మిలు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలుచేస్తున్నారని వారు పునరుద్ఘటించారు. కార్యక్రమంలో స్దానిక ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, వడ్డిగూడెం ఎంపిటిసి ముత్యాల భవాని, వడ్డిగూడెం సర్పంచ్ సోడి నర్సమ్మ, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, వైసిపి నాయకులు చిక్కాల బాలు, మాచర్ల గంగయ్య, ముత్యాల శ్రీనివాస్ రావి, ఆ పార్టీ మండల కన్వీనర్ పొడియం గోపాల్, నాయకులు బొడ్డు సత్యనారాయణ, ముత్యాల మురళి, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్రస్థాయి ఉద్యోగుల ఆత్మీయ కలయిక కార్యక్రమం

హుకుంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



వలస కూలీల నిర్మూలన కోసం పకడ్బందీగా పనిచేయుచున్న ఉపాధి హామీ క్షేత్రస్థాయి సహాయ ఉద్యోగుల పనితీరు గిరిజన ప్రాంతంలో బేసిక్గా ఉందని వారి సేవలో వెలకట్టలేనిదని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గొణ కొనియాడారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి ఉద్యోగుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉండటం కనీస కూలీ దొరకక పొట్టకూటికోసం సుదూర ప్రాంతాలకు కూలి పనికోసం వలస వెళ్లి మృత్యుపాలవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని కూలి పండ్లు దొరకక అల్లాడుతున్న మా గిరిజన సోదరులకు ఉపాధి హామీ పథకం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈరోజు ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లిన ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్ల, నీటి నిలువ గుంతలు, రాతి కట్టడాలు, సిల్వర్ తోటలు పెంపకం వంటి బృహత్తర కార్యక్రమాలు చేయించిన క్షేత్రస్థాయి సహాయకులు రాత్రి పగలు వర్షాల సైతం లెక్కచేయకుండా ఉపాధి పన్ను సక్రమంగా జరుగుతున్నది లేనిది పరిశీలిస్తూ వారికి తగ్గట్టుగా నగదు అందుతున్నది లేనిది చూసే బాధ్యత తీసుకొని నిరంతర శ్రమజీవిగా పనిచేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై వారధిగా పనిచేస్తున్న క్షేత్ర స్థాయి సహాయకులే సాంకేతిక సహాయకులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని వీరు కోరుతున్న సమస్యలు అర్హతబట్టి సబ్ ప్లాన్ ద్వారా జీతాలు చెల్లించుట, ఇంటర్ విద్యార్హత ఉన్నవారికి టిఎలుగా, సీవోలుగా ప్రమోషన్ కల్పించుట, డిసిసి, ఎమ్ సిసి, ఎఫ్టిఈలు మాదిరిగా రాయితులు కల్పించాలి. తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించె దిశగా చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజబాబు, జడ్పిటిసి సభ్యులు రేగం మత్స్యలింగం, ఎంపీడీవో వెంకట్రావు, సర్పంచులు వెంకటపూర్తిమ, సీదరి సాంబ వైసిపి నాయకులు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

హుకుంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలపై అవగాహన అవసరమని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన పోషకాహార మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పోషకాహారాలు విరివిగా లభించే గిరిజన ప్రాంతంలో వాటిపై అంతగా అవగాహన లేకపోవడంతో ధాన్యాల పంటలను పండించే రైతులు కూడా నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు. చిరుధాన్యాలు వాడడం వలన అధిక రక్తపోటు నుండి, చక్కెర వ్యాధుల నిలకడగా ఉంచుతుందని అన్నారు. చిరు ధాన్యాలు పంటను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టాలని లేకపోతే చిరుధాన్యాల పంటలు అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో మన పూర్వీకులు చిరుధాన్యాలపై మక్కువ పెంచుకుని వాటిని విరివిగా వాడడం వల్ల ఎక్కువ కాలం ఆరోగ్యవంతులుగా బతికే వారిని కానీ ఇప్పుడు దొరుకుతున్న ఆహార పదార్థాల వల్ల అనారోగ్యాలు పెరుగుతుందని పేర్కొన్నారు. ఎక్కువ పోషక విలువలు కూడిన చిరుధాన్యాలను ప్రతి అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బాలచంద్రామణి దేవి, స్థానిక సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, అంగన్వాడి సూపర్వైజర్లు, గ్రామ మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్యం అమలు చేసిన ఘనత జగనన్నదే

### –గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



దేశ చరిత్రలోనే మహాత్మా గాంధీ కలలగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జీకేవీధి మండలం ధారకొండ గ్రామ సచివాలయం పరిధిలోని కొంగపాకలు, వర్తండపాడు, పెంటలగెడ్డ, డి.కొత్తూరు, కమ్మరితోట, చీడిగుంట, తోకరాయి, భీములు పాకలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 325 గడపలను సందర్శించారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తిగతంగా అందించిన సాయాన్ని గణాంకాలతో సహా వివరించారు. గ్రామాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఏ సంక్షేమ పథకం ద్వారా ఎంతెంత లబ్ది చేకూరుతుందన్న విషయంపై అవగాహన కల్పించారు. ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జగనన్న ప్రవేశపెట్టారని తెలిపారు. గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల అర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు గ్రామాల్లోని అందిస్తున్నామని చెప్పారు. ఒకటో తేదీ ఉదయాన్నే వాలంటీర్లు తలుపు తట్టి అవ్వతాతలు, వితంతువు, దివ్యాంగులకు ఫించన్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాల మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో టిడిపి సానుభూతిపరులకు, జన్మభూమి కమిటీ ఇచ్చిన వారికే పథకాలు అందించాయని గుర్తు చేశారు. గ్రామాల్లో తక్షణం పరిష్కరించాల్సిన సమస్యల కోసం గిరిజన ప్రాంతంలో ప్రతి సచివాలయానికి ప్రభుత్వం రూ.40 లక్షల మంజూరు చేస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు,స్థానిక ఎంపీటీసీ ఎం.రమన్నా, సీనియర్ నాయకులు, బిసి సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ,ఎం కమలమ్మ,జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ వైస్ ఎంపీపీ శెట్టి కాసులమ్మ, నాయకులు రెడ్డి మోహన్రావు, రామారావు, కె ప్రసాద్, కోడా గోపాల్, బివి చిట్టిబాబు, కోడా గాసి కిల్లో శ్రీను, సప్పాల ఈశ్వరరావు, రౌతుల రాంబాబు, తాంగుల మోహన్, లోవరాజు, వార్డు మెంబర్లు గొల్లోరి మణి, లక్ష్మణరావు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంకులు నిర్మాణం

### మంగళపాలెంలో నిరుపయోగంగా వాటర్ ట్యాంక్

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలో దేవరపల్లి పంచాయితీ మంగళపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉందని జీకేవీధి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన ట్యాంకులు నాసిరకంగా నిర్మించడంతో ఏడాది కాకుండానే స్లాబు పెచ్చులు ఊడిపోయి ట్యాంకు పైపులు లీకేజీ అవుతున్నాయని ఆయన తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సంప్రదించినప్పటికీ ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకు లీకేజీ పైపుల రిపేరు చర్యలు చేపట్టి ప్రజలకు నీరు అందించే సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు.

## మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్గా కేప కొండలరావు

యలమంచిలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్గా కేప కొండలరావును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది కేప కొండలరావు ఏలేశ్వరంలోని విధులు నిర్వహిస్తున్నారు. అక్కడనుండి యలమంచిలి మున్సిపాలిటీకి కమిషనర్గా నియమించినట్లు అధికారులు తెలియజేశారు కొండలరావు నేడు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపడతారని యలమంచిలి మున్సిపల్ అధికారి తెలియజేశారు. ఇప్పటివరకు తాత్కాలిక కమిషనర్గా డీఈ వీరయ్య బాధ్యతలు నిర్వహించారు.

## యలమంచిలిలో వీధి కుక్కల బెడద... పట్టించుకోని అధికారులు

యలమంచిలి, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందంటూ పట్టణ ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని ప్రతి వీధిలోనే పది నుంచి 21 వీధుల్లోనే సంచరించడంతో ఆ ప్రాంతంలో ఉండే వాసులు భయంభ్రాంతులకు గురవుతున్నారు చీకటి పడ్డ తర్వాత రోడ్డుమీదకి రావాలంటే భయం భయంగా ఉందంటూ వాపోతున్నారు. చిన్న పిల్లలను ఇంటి నుండి బయటకు పంపించడానికి భయంగా ఉందంటూ ఎప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు వీధి సింహాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీలోని ప్రజలు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ ప్రభుత్వంలో వికలాంగులకు వాహనాలు పెన్షన్లు మంజూరు

### చింతూరులో ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే ధనలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ

చింతూరు, సెప్టెంబరు, 7 ప్రభాతవార్త



చింతూరు మండలం చింతూరులో ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే ధనలక్ష్మి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వికలాంగుల కు మూడు చక్రల వాహనాలను 11 అర్హులకు మంజురైన కోత్త పెన్షన్లను 324 వారి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు లేక నాలుగు కంటే ఎక్కువ పెన్షన్లు మంజూరు అయ్యేవి కావనీ కానీ వైఎస్ఆర్సిపి మన జగనన్న ప్రభుత్వంలో చింతూరు మండలం అధిక సంఖ్యలో ఒక నెలలో ఇన్ని పెన్షన్లను మంజురు కావటం అవి పంపిణీ చేయటం హర్షించదగిన విషయమని ఆయన అన్నారు. కుమ్మూరు పంచాయతీ సర్పంచ్ ముచ్చిక నాగార్జున ఆధ్వర్యంలో కొత్త పెన్షన్లు 36 మందికి, సాయికుమార్ అనే మామిళ్ళగూడెం బంధువులకు చెందిన యువకుడికి వికలాంగుల మూడు చక్రాల వాహనం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ అమల జెడ్పీటీసీ మురళి వైస్ ఎంపీపీ చిన్ని.మండల కన్వీనర్ రామలింగారెడ్డి కోట్లకష్ణ ఎంపీడీవోవెంకటరత్నంఎమ్మార్వో సుబ్బారావు ఇన్చార్జ్ సెక్రెటరీ రఘుబాబు వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మణ్.వాలంటరీజయలక్ష్మి రాంబాబు బాబు నాగమణి రవాలిక మణి అవినోద్ కుమార్ పెన్షన్ లబ్ధిదారులు కురసం రామచంద్రయ్య వెట్టిముత్తయ్య సత్యం రాజయ్యా కన్నయ్య కుంజ సత్యం శ్యామలసుజాత బ్రహ్మయ్య ముత్తయ్య బేతి సిర్మయ్య మోసంసోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించుటకు కావలెను

చింతూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త



చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఫిజిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు గెస్ట్ ప్రాతిపదికన నియామకానికి దరఖాస్తులు కోరడమైనది అని కళాశాల ప్రిన్సిపాల్ జే.ఎలిజబెత్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ నందు ఫిజిక్స్ సబ్జెక్ట్ నందు ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 50 శాతం మార్కులతో పాస్ అయ్యి ఉండాలన్నారు. కావున ధరఖాస్తు చేయగోరు అభ్యర్థులు తగిన ధృవీకరణ పత్రాలతో జూనియర్ కళాశాల చింతూరు నందు సంప్రదించగలరని ఆమెకోరారు. పూర్తి వివరాల కొరకు 8500356997ను సంప్రదించగలరని తెలిపారు.

## ఒక కుటుంబంలో ఒక్కరికే బీమా ఇస్తే ఎలా?

### వైసీపీ ప్రభుత్వంలో అసంతృప్తిగానే ఉన్నారు : సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



కుటుంబంలో ఒక్కరికే బీమా ఇస్తే ఎలా అని ప్రభుత్వాన్ని సర్పంచ్ పాండురంగ స్వామి ప్రశ్నించారు. దారెల పంచాయితీ వరండాపుట్ గ్రామంలో కుర్ర బృంద అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపిన సర్పంచ్ ఈ సందర్భంగా పాంగి పాండురంగ స్వామి ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పరికే బీమా వర్తింపడం వల్ల మధ్యతరగతి ప్రజలు అందరూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహంతో వ్యతిరేకంగా ఉన్నారని బీమా అనేది కుటుంబంలో ఎవరు చనిపోయిన వర్తింపజేయాలి కానీ ఎవరు ముందు చస్తారో వారికే బీమా అన్నట్టుగా ముందే పేరు నమోదు చేసుకొని దుస్థితి వైసిపి ప్రభుత్వంలో నెలకొందని గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో కుటుంబంలో ఎవరు చనిపోయిన భీమా ఇచ్చేవారని వైసిపి ప్రభుత్వంలో కనీసం బేబీ కిట్టు లేదు చనిపోయిన వారికి భీమ లేదు ఇది ఆంధ్ర ప్రజల దురదృష్టకరం అని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ లలిత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల పరిధిలో మారుమూల పంచాయితీ బూసిపుట్టు స్థానిక బూసిపుట్టు గ్రామంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామంలో చేరుకొని అక్కడ ముఖ్య నాయకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఇటీవల ఎన్నికైన వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ వారందరూ మన గూటికి చేరవలసిందే పంచాయితీలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరపాలన్న ఏ పని చేయాలన్నా అధికార పార్టీ వైపు రావాల్సిందే స్థానిక నాయకులు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ జగనన్న సీఎం చేయాలని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి అరబిరి జగ బందు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, మండల జెసిఎస్ కన్వీనర్ కొండలరావు, తిరుపతిరావు, జగన్నాథం, స్థానిక నేతలు ఈ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

కోటవురట్ల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో స్థానిక సినిమా హాలు రోడ్లో శ్రీకృష్ణుని ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి ఆంజనేయులు,పుత్రరావు మాట్లాడుతూ ఆలయం వద్ద సాయంత్రం 6గం.కు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## తెలుగు అధ్యాపకుల కోరకు దరఖాస్తు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ మీరా

ఎటపాక, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ తెలుగు అధ్యాపకులు కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగుల్ మీరా గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎం.ఏ తెలుగు చేసి కనీసం యాభై శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలి అన్నారు. ఈ నెల పదకొండు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ అని ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులను నెల్లిపాక జూనియర్ కళాశాలలో ఇవ్వాలి అని ఆయన కోరారు.

## భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత టివిఆర్ చంద్రం 17వ వర్ధంతి

### ఘనంగా సిపిఎం పార్టీ నేతల నివాళులు

కూనవరం, సెప్టెంబర్7, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భద్రాచలం డివిజన్ సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత, తొలితరం కమ్యూనిస్టు నాయకులు టివిఆర్ చంద్రం 17వ వర్ధంతిని కూనవరం సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడారు. టీవీ ఆర్ చంద్రం అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితం గడిపారని, ఎమర్జెన్సీ కాలంలోనూ రహస్య జీవితం గడపారని, పీడిత ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర వహించారని అన్నారు. ఆయన నిరాడంబరం, నిస్వార్థ జీవితం గడిపారని తెలిపారు. ఖమ్మం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడుగా పనిచేశారని, సిపిఎం పార్టీ అనుబంధ సంఘమైన అఖిలభారత వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా జాతీయస్థాయిలో పని చేశారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## యలమంచిలి మున్సిపాలిటీ సందర్శించిన పురపాలక సంఘం ప్రజా ఆరోగ్య సాంకేతిక శాఖ పర్యవేక్షణ ఇంజనీర్

యలమంచిలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



యలమంచిలి పురపాలక సంఘం ప్రజా ఆరోగ్య సాంకేతిక శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ గణపతిరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రాయల్ బాబు గురువారం యలమంచిలి మున్సిపాలిటీ సందర్శించారు. ఈ సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. యలమంచిలి పట్టణంలో ఈ ఇటీవల నిర్మించిన పరమేశ్వరి థియేటర్ సీసీ రోడ్డు రాంనగర్ బిటి రోడ్ కొమ్మాయిగూడం చెరువు పనులను పరిశీలించారు. అనంతరం చంద్ర నగర్ పాతకంపోస్టు యార్డు నందలి ఉన్న వ్యర్థాలను బయో రెమిడీయేషన్ పద్ధతిలో పూర్తిగా తొలగించి పనులను పరిశీలించారు. పట్టణంలోని సన్యాసమ్మ చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ను పరిశీలించారు. పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకములు అమలకు సంబంధించిన పురపాలక అధికారులతో అందరితో కార్యాలయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరయ్య ఇంజనీరింగ్ శాఖ ఏఈ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

# హిందుస్ధాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌ను...

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖలో ప్రధాన కార్యాలయం కలిగిన ఏకైక రక్షణ మంత్రిత్వ శాఖ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ (డిపిఎస్‌ఈ) విశాఖపట్నంలో వున్న హిందుస్ధాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) ను బిజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు గురువారం సందర్శించారు. దేశంలోని 5ప్రముఖ ఓడల నిర్మాణ సంస్ధల్లో హెచ్‌పిసిఎల్ ఒకటి అని ఎంపీ జీవీఎల్ నరసింహారావు , హెచ్‌ఎస్‌ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర (సీఎండీ) హేమంత్ ఖత్రీతో దాని కార్యకలాపాలు, పనితీరు గురించి వివరించారు , కంపెనీ సీఎండీతో కలిసి హెచ్‌ఎస్‌ఎల్ ప్రాంగణం , అక్కడి మౌలిక స్ధితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ రాబోయే ఆరేళ్లలో ఐదు నావల్ ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లు నిర్మాణానికి హెచ ఎస్‌ఎల్ 19,048 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను కేంద్రం అందించినందుకు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. దీని ఫలితంగా వైజాగ్ కేంద్రంగా పనిచేసే పిఎస్‌యు హెచ్‌ఎస్‌ఎల్ కు ఉత్పత్తి సామర్ధ్యం మరియు ఆర్ధిక స్ధితి బాగా మెరుగుపడుతుందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆశాభావం వ్యక్తం చేశారు. హిందుస్ధాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ చరిత్రలో ఇప్పటివరకు అందిన అతిపెద్ద ఆర్డర్ ఇదేనని ఎంపీ జీవీఎల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో సాయుధ దళాలు ఉపయోగించిన చారిత్రక బంకర్ మ్యూజియమ్ నుకూడా ఎంపీ జీవీఎల్ సందర్శించారు.విశాఖపట్నం లని స్ధానిక యువతకు అత్యధిక ఇంటర్న్‌షిప్ అప్రెంటిస్‌షిప్, ఉద్యోగావకాశాలు కల్పించాలని , విశాఖలోని పాఠశాల , కళాశాల విద్యార్ధులకు గైడెడ్ టూర్లు నిర్వహించాలని ఎంపి జీవీఎల్ హెచ్‌ఎస్‌ఎల్ సీఎండి హేమంత్ ఖత్రీని కోరారు. స్ధానిక యువతకు ఇలాంటి హేమంత్ ఖత్రీ సుముఖత వ్యక్తం చేశారు ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం యువతకు మెరుగైన నైపుణ్యాభివృద్ధి , ఉపాధి అవకాశాలను కల్పించే ప్రయత్నంలో భాగంగా వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్ధలు , ప్రాజెక్టులను సందర్శిస్తూ వాటి పనితీరు సామర్ధ్యంపై ప్రజలకు మెరుగైన అవగాహన కల్పిస్తున్నారు. హెచ్‌ఎస్‌ఎల్ లో పనిచేస్తున్న వందలాది మంది ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశంపై కూడా ఎంపీ జీవీఎల్ సిఎండి తో చర్చించడం జరిగింది.

## గాజువాక జీవీఎంసీ జోన్-6 కార్యాలయంలో నూతనంగా మంజురైన పెన్షన్లు పంపిణీ

7వ పేజీ తరువాయి..

బోగాది సన్నీ, 76వ వార్డు ఇంచార్జి దొడ్డి రమణ 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద, చిత్రాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబికా అమ్మవారి ఆలయ ...

అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ దంపతులు గురువారం అంకురార్పణ చేశారు. ప్రస్తుతం వున్న ఆలయ గర్భాలయాన్ని విస్తరించడంతోపాటు ఆలయాన్ని పూర్తిస్ధాయిలో అభివృద్ధి చేయనునా న్నరు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 10కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తిరుమల తిరుపతి దేవస్ధానం చైర్మన్ గా ఉన్న సమయంలో వై.వి.సుబ్బారెడ్డి మూడు కోట్లు రూపాయలు మంజూరు చేసి, కొటిన్నర రూపాయలు ఇప్పటికే విడుదల చేశారని తెలిపారు మొత్తం కూడా త్వరలోనే అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్ధానం నూతన పాలకమండలి కూడా ఆమోదం తెలియజేసిందని మంత్రి అమర్నాధ్ చెప్పారు. గురువారం ఉదయం అమ్మవారి ఆలయానికి చేరుకున్న అమర్నాధ్ దంపతులను ఆలయ చైర్మన్ కొణతాల మురళి, ఈవో తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి అమర్నాధ్ దంపతులను పరివేట్టం చుట్టి అమ్మవారి గర్భాలయంలోకి మంత్రోచ్ఛరణలతో తీసుకువెళ్లారు అమ్మవారి మూలవిరాట్ దర్శనాన్ని గురువార నుంచి నిలిపివేయనున్నారు. ఈసందర్భంగా పురస్కరించుకొని అమ్మవారికి జరిపిన ప్రత్యేక పూజలు మంత్రి అమర్నాధ్ దంపతలు పాల్గొన్నారు. కాగా ధ్రానాయలయం మూసివేసి భక్తుల దర్శనం కోసం బాలాలయంలో అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. ఇక్కడ కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమర్నాధ్ దంపతలు అమ్మవారికి పట్టుబట్టలు, గాజులు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు అమర్నాధ్ దంపతులకు తీర్ధప్రసాదంలు అందజేశారు ఈసందర్భంగా మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లా లతో పాటు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ప్రాంతాల నుకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తూ ఉంటారని, వారికి మరిన్ని సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఆలయ ఆధునీకరణ పనులు పూర్తి చేసి అమ్మవారిని దర్శనానికి భక్తులకు అందజేస్తామని చెప్పారు.

# కళాకేంద్రాలలో పనిచేసే....

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

వివిధ కళాకేంద్రాలలో ప్రతి ఒక్కరికి నేను వందనం చేస్తున్నాను. అద్భుతమైన పనికి తిరువనంతపురం వారు పునరావాసం కోసం చేస్తున్నట్టు సెరిబ్రల్ పక్షవాతం వంటి వైఖల్యాలున్న పిల్లలు, దృష్టిలోపం, లోకోమోటార్ వైకల్యం, స్పీచ్-వినికిడి లోపం, స్పెక్ట్రం ఆటిజం అసౌకర్యం మరియు ఇతర మేధోవైకల్యాలు. చికిత్స లు, మరియు పద్ధతులు ఉపాధ్యాయులు గొప్ప ఫలితాలను చూపిస్తారు. ఈ కేంద్రం ఒక ఇతర రాష్ట్రాలు పునరుత్పత్తికోసం మోడల్.నేను అభినందిస్తున్నాను.ఈ బృందానికి నాయకత్వం వహించిన గోపినాథ్ ముతుకద్ ప్రతే ్యక పిల్లలకు భిన్నంగా సాధికారత కల్పించడం ఉత్తమ ఫలితాలు.సభ్యులతో కలిసి , స్టాండింగ్‌కమిటి అధికారులు రవాణా, పర్యాటకం మరియు సంస్కృతిపై సందర్శించారు. అక ్కడి పరిస్థితులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారీగా ప్రత్యేక పిల్లల ప్రతిభను ప్రభావితం చేసాయి.

## కృష్ణతత్వాన్ని ప్రతి ఒక్కరు అర్ధం చేసుకోవాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

56వ వార్డులోని శ్రీ కృష్ణ యాదవ్ సంఘం కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఉదయం 61వ వార్డు మల్కాపురం గొల్ల వీధి శ్రీవిజ్ఞాన మండలి యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణాష్టమి వేడుకలులో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్‌ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. వెంకన్నపాలెం శ్రీమురళికృష్ణ యాదవ సంఘం కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ కృష ్ణష్టమి వేడుకలు నిర్వహించారు. 91వ వార్డు పాత గోపాలపట్నంలోని వేణుగోపాల్ స్వామి ఆలయంలో వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో నూ పాల్గొన్నారు. ముందుగా ఆయన శ్రీ స్వామివారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కృష్ణాతత్వాన్ని అర్ధం చేసుకోవాలని సూచించారు.కృష్ణుడు ఒక మార్గదర్శని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో వివిధ వార్డులు కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు వైఎస్‌ఆర్సీపీ నాయకులు వివిధ ఆలయాల కమిటీ సభ్యులు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుతో ...

7వ పేజీ తరువాయి..

తగ్గిందని అన్నారు.

### ఎమర్జింగ్ ఐటీ సిటీగా విశాఖ

దేశంలో ప్రధాన నగరాలకు దీటుగా ఎమర్జింగ్ ఐటీ సిటీగా విశాఖపట్నం ఎదుగుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు నాస్కామ్ డెలాయిట్ సంస్ధలు చేపట్టిన సర్వేలో ఈ విషయం వెల్లడైందని అన్నారు. దేశవ్యాప్తంగా 26నగరాలు ఎంపిక కాగా ఆంధ్రప్రదేశ్ లో విశాఖ తో పాటు, తిరిపతి, విజయవాడ నగరాలకూ చోటు లభించిందని అన్నారు. రాష్ట్రంలో ఐటీ కార్యకలాపాలు ప్రారంభించడానికి విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ నగరాలపై ఐటీ కంపెనీలు దృష్టి సారిస్తున్నాయని అన్నారు.

### చంద్రబాబు ఆంధ్రా కిమ్

ఆంధ్రప్రదేశ్ ను మొన్నటిదాక శ్రీలంకతో పోల్చి వునకానందం పొందిన చంద్రబాబు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉత్తర కొనియా దక్షిణ కొరియా అంటూ మతి ప్రభమించినట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. మానసిక వైద్యునికి చూపించకోవాలని చెప్పు న్నా వినకుండా రోడ్లపై తిరుగుతున్న ఈ ఆంధ్ర కిమ్ కు పిచ్చి ముదరి పీక్స్ కు చేరిదని ఏద్దేవా చేశారు.

### సానుభూతి డ్రామాకు తెరలేపిన చంద్రబాబు

స్కాంలలో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు రేపోమాపో తనను అరెస్టు చేస్తారంటూ సానుభూతి డ్రామాలాడుతున్నాడని విజయసాయిరెడ్డి మండిపడ్డారు. తన భార్యను అవమానించారంటూ గతంలో బాలు గుక్కపెట్టి ఏడ్చి పండించిన నాటకాన్ని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారని అన్నారు ఎన్నికల ముందు బాబు ఎన్ని నాటకాలు ప్రదర్శించినా ప్రజలు నమ్మరని అన్నారు.

# ఇస్కాన్ టెంపుల్‌లో ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం బీచ్‌రోడ్డు లో గల ఇస్కాన్ టెంపుల్ లో శ్రీ కృష్ణష్టమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా శ్రీకృష్ణ ని దర్శినం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు కిస్వామి వారి వేద మంత్రాలు ఆశీర్వాదాలతో తీర్ధప్రసాదాలను అందజేశారు.

## వినతిపత్రం అందజేసిన మస్జీద్ కార్యనిర్వహాక కమిటీ సభ్యులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

రైల్వే న్యూ కాలనీలో గల మస్జిద్-ఏ- హుదా తరుపున మస్జీద్ కార్యనిర్వహాక కమిటీ సభ్యులు సయ్యద్ హబీబ్ బాషా తదితరులు గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి మాజీ మంత్రి , భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , పార్టీ జిల్లా అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కోలా గురువులను పార్టీ కారా ్యలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మస్జిదులో ఉర్దూ , అరబ్బి విద్య నేర్చుకుంటున్న విద్యార్ధులకు మసీదు ముఖ ద్వారం వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని విఐపి వాహనాల రాకపోకలు వలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ప్రనమాదకరమైన మలుపు ఉండటం వలన ప్రమాదాలకు కూడా గురవతున్నారని ప్రత్యామా న్నయంగా మసీదు కు రెండవ వైపు ఉన్న రహదారి అడ్డంకులు తొలగించి మెరుగుపరిచి అందుబాటులో కి తేవలసినదిగా కోరారు. ఈకార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం ఎన్నికల పార్టీ పరిశీలకులు జనరల్ సెక్రటరీ రాష్ట్ర మైనారిటీ విభాగం ఐ హెచ్ ఫారుఖీ జీవీఎంసీ కార్పొరేటర్ బర్కత్ అలీ, పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు కె వి బాబా తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కష్టాలకు...

జగదాంబ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఉదయాన్నే బీచ్‌లో ఒక నడక ఎల్లప్పుడూ ఉంది ఒక అద్భుతమైన అనుభవం, మరియు అది కేవలం ఉన్నప్పుడు. కేరళ తీరం, ఆనందం బహుళ రెట్లు పెరుగుతుంది. ఈ ఉదయం నేను చేయగలిగినంత కొత్త అనుభవం మత్స్యకారులు ఎదుర్కొంటున్న సవాళ్ళను చూడండి. మత ్స్యకారుల కోసం చేపలను పట్టుకోవడానికిసముద్రం.పొందడం తీరంలో జలప్రళయానికి వ్యతరేకంగా సముద్రంలోకి మత్స్యకారులకు కష్టతరమైన పనులలో ఒకటి. అది సముద్రంలో ఎదురయ్యే సవాళ్ళు తదుపరిస్థాయికి చేరుకుంటాయి.ఇది మేఘావృతమై మరియు వర్షాలు ఉంటే పోరాటాలు పెరుగుతాయి భారీ గాలులు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వందనం చేస్తున్నాను.

# శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణుని ప్రతిమ వద్ద జ్యోతి ప్రజ్వలన గావించి, పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈకార్యక్రమంలో మొదటిగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకల పూర్వ చరిత్రను చిన్నారులుతమ ముద్దు ముద్దు మాటలతో ఎంతో చక్కగా వర్ణించారు. శ్రీకృష్ణలీలలు అనే అంశంపై నాటకాన్ని ప్రదర్శించారు. కొందరు చిన్నారులు శ్రీకృష్ణునికి సంబందించి ఆలపించి పాటలు వీనుల విందు చేశాయి. శ్రీకృష్ణ గానామృతంతో కలగలపిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. నర్సరీ నుంచి 2వ తరగతి విద్యార్ధుల వరకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్స్ ప్రదర్శనలో కృష్ణ బలరామ యశోధ , రాధ, రుక్మినీ, సత ్యభామ వంటి వేషధారణలను ధరించి చిన్నారులు కనువిందు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్ధుల తల్లిదండ్రులకు నిర్వహించిన ఉట్టికొట్టడం లాంటి పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. చిన్నారుల తల్లులకు నిర్వహించేకోలాటంలో అందరూ పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కృష్ణాష్టమికి చిన్ని చిన్ని కృష్ణులు, గోపికలు, రాధలు యశోదలతో శ్రీ ప్రకాష్‌విద్యానికేతన్ ఆవరణ కళకళలాడింది. ఈకార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన వారందరికి శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో 8వ వార్డు సచివాలయం 53 లో మొదటి రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత ్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయనకు స్ధానికులు అడుగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. మొదటి రోజు పర్యటనలో భాగంగా 436ఇళ్లు గడపగడకు వెళ్లి నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన ను ముత్తంశెట్టి శ్రీనివాసరావు వివరించారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయంగా అడగగా అర్హత ఉనన ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా కుడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్ధ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందిస్తునందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడుతూ తన తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాగే పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని సంక్షేమ పథకాలు అమలు పాలన కొనసాగిస్తూ తన వ్యక్తిత్వం పాలనకొనసాగిస్తూ తన వ్యక్తిత్వంలో పాలనలో ప్రజలకు మంచి చేయడంలో తాను వేసే ప్రతీ అడుగునలోనూ తండ్రిని గుర్తు చేస్తూ ఆంధ్రాప్రజలకు రాజన్న లేని లోటును మన జగనన్న తీరుస్తున్నారని జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథఖాలు ను ప్రత్యర్ధులు సైతం మేము వస్తే కొనసాగిస్తాం అంటున్నారు. అంటే జగనన్న పాలనై వారు కూడా అంగీకరించినట్లే మరి ఇలాంటి పాలన మీకు కావాలంటే రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. చైతన ్య పురి కోలని పాత మదురవాడ మెట్టలలో అవంతి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాల సమస్యలు డ్రైనేజీ వ్యవస్ధ నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టాలి, వీధిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్ ప్రమాదకరంగా ఉంది దానిని శ్మశానం వద్దకు మార్చాలని సమాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, పార్కు అభివృద్ధి చేయాలని, డ్రైనేజీ వ్యవస్ధ నిర్మాణం చేపట్టాలని 58 డ్వాక్రా గ్రూపులు వారికి స్టేట్ బ్యాంకు లో టెక్నికల్ సమస్యల వలన డబ్బులు జమ కావడంలేదు సమస్య పరిష్కారం చేయాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలుకాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు వార్డు వైసీపిశ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారుస చివాలయం కన్వినర్లు గృహసారధులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంశీరెడ్డి ఆద్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గాజువాక, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త



జీవీయంసీ 74వ వార్డు కోనవానిపాలెంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 74వ వార్డు కార్పోరేటర్ తిప్పల వంశీరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు శ్రీకృష్ణజయంతి శుభాకాంక్షలను తెలిపారు.ప్రతీ ఏడాదిలాగే 9రోజుల పాటు పూజాకార్యక్రమం జరుగుతుందని, భక్తులు పాల్గొని స్వామివారిని సేవించాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోన అప్పలనాయుడు, ఉరుకూటి అప్పలనాయుడు, కోన నరసింహులు, కోన అప్పారావు,చిన్నారావు, అప్పలస్వామి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# శరభవరంలో స్వాతంత్ర్య సమరయోధుడు ద్వారబందాల చంద్రయ్య విగ్రహా ఏర్పాట్లు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో ఈనెల 10 తేదీన స్వాతంత్ర్య సమరయోధుడు ద్వారబందాల చంద్రయ్య విగ్రహానికి ఐటిడిఏ ఆద్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా ఈవిగ్రహ ఆవిష్కరణ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు యంపిడిఓ వెల్లడించారు

### చంద్రయ్య జయంతిని అధికారికంగా ప్రభుత్వం జరపాలి



జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘ వ్యవస్థాపక అద్యక్షుడు పి.వీరభద్రరావురంప పితూరికి ఆద్యుడు, తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ద్వారబందాల రామచంద్రయ్య జయంతి సెప్టెంబరు 10 తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రమంతా నిర్వహించాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అద్యక్షులు పడాల వీరభద్రరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు పోరాటానికి 50సం.ముందే ఏజెన్సీలో గిరిజనులు, అణగారిన పేదవర్గాల కోసం బ్రిటిష్ సామ్రాజవాదులు, జమీందారీ వ్యవస్థపై ద్వారబందాల చంద్రయ్య పోరాటం చేసాడని వీరభద్రరావు ప్రకటనలో పేర్కొన్నారు. రంపపితూరీగా 1874 సం.నుండి 1880సం. వరకూ సాగిన ఈయన పోరాటం అప్పట్లో నాలుగైదు జిల్లాల్లో సాగిందని అన్నారు. అల్లూరి పోరాటం సాగించిన ప్రాంతాల్లో ముందుగానే చంద్రయ్య సాయుధ పోరాటాలు సాగించారన్నారు. చంద్రయ్య కర్రసాము, కత్తి పోరాటాలు, గుర్రపుస్వారీలో ఆరితేరిన యోధుడు. చంద్రయ్య జయంతిని పురస్కరించుకుని అధికారికంగా జరపాలన్నారు. గిరిజన సంక్షేమశాఖ ముందుకు వచ్చి చంద్రయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన పోరాటం సాగించిన ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం శరభవరంలో చంద్రయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల వీరభద్రరావు హర్షం వ్యక్తం చేసారు.

# మురళీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

సింహాచలం, సెప్టెంబర్, 7ప్రభాతవార్త



98వార్డు గాంధినగర్ ప్రాంతాంలో మురళీకృష్ణ యాదవ సంఘం ఆధ్యర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉట్టికోట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణని ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 98వార్డు అధ్యక్షులు పంచదార్ల .శ్రీనివాస్ ,పంచదార్ల. స్వామినాయుడు ,సిరకృష్ణ ,నక్క.రవి, ఉప్పిలి.సత్యనారాయణ బంధం .సూరిబాబు తదితరలు పాల్గోన్నారు.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు



ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...



### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.




### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత ్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.



### వంజంగి హిల్ స్టేషన్...


ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి-అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.



### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...



అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.

# వర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు7, ప్రభాతవార్త:** వర్సిటీ నుంచి స్టేట్ బెస్ట్ టీచర్స్‌గా అవార్డుపొందిన ఆచార్యులు ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కె.మధుబాబు, డాక్టర్ కె.వి.శాంతిశ్రీలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ గురువారం అభినందించారు. ఈనెల 5న విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీలో జరిగిన బెస్ట్ టీచర్స్ అవార్డు ప్రధానోత్సవంలో ఏఎన్‌యు నుంచి ముగ్గురు అధ్యాపకులు బెస్ట్ టీచర్స్‌గా అవార్డులు పొందిన విషయం తెలిసిందే. అవార్డులు పొందిన ముగ్గురు అధ్యాపకులు వీసి రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీ ఖ్యాతిని పెంచేలా బోధన, పరిశోధన చేస్తుందన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుఇచ్చిందని ఆ గుర్తింపును మరింతరెట్టింపుతో విధులు నిర్వహించాలన్నారు. వర్సిటీ పేరు ప్రతిష్టలు ఇనుమడింపచేసేలా నూతన పరిశోధనలు చేయాలని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య స్వరూపరాణి, నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్‌లు వెంకటేశ్వర్లు, మధుబాబు, శాంతిశ్రీలను అభినందించారు. బెస్ట్ టీచర్స్‌గా అవార్డులు పొందిన ఆచార్య వి.వెంకటేశ్వర్లును సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సన్మానించారు. ఎకనామిక్స్ విభాగం నుంచి అవార్డు పొందిన ఆచార్య కె.మధుబాబును విభాగం అతిధి అధ్యాపకులు, సిబ ంది పరిశోధకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అలాగే ఫుడ్ సైన్స్ విభాగంకు చెందిన డాక్టర్ కె.వి.శాంతిశ్రీని ఆవిభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, మహిళా అధ్యయన కేంద్రంలో సిబ్బంది, పరిశోధకులు సన్మానించారు. ఈసందర్భంగా ఆయా విభాగాల్లో కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.


అవార్డులు పొందిన వారిని అభినందిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

# రాష్ట్రంలో రైతు బతకాలంటే వైఎస్ జగన్ గద్దె దిగాలి

## - రైతు భరోసా కేంద్రాలు దగా కేంద్రాలుగా మారాయి
## - టిడిపి అధినేత చంద్రబాబునాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు బ్రతకాలంటే వైఎస్.జగన్ గద్దె దిగాలి. ఈ వాస్తవాన్ని ప్రతి రైతు గుర్తుంచుకోవాలి. రైతుల కష్టాలు, బాధలు గమనించే అన్నదాత పథకం తీసుకురావాలనుకున్నాను. అధికారంలోకి రాగానే ప్రతి రైతుకి ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తాను. దేవుని దయతో రాష్ట్రానికి ఆదాయం పెరిగితే రైతులకు ఇంకా మంచి సాయం చేస్తాను. ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వ్యవసాయ సంక్షోభంపై ప్రజా వేదిక కార్యక్రమంలో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడారు. రైతులు వ్యవసాయ రంగ నిపుణులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్బంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుంది. జగన్‌రెడ్డి సాగును చంపేసి రైతును ముంచేశాడని, పోలవారాన్ని గోదాట్లో ముంచేసి రాష్ట్రానికి ద్రోహం చేశారు. పొలాల ముఖం చూడని ముఖ్యమంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని భూములు అనంతపురం జిల్లాలో ఉన్నాయని వేరుశనగ పంట ఈ సంవత్సరం దెబ్బతినిందని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చూడాలన్నదే టీడీపీ ధ్యేయం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5.77 లక్షల సాగు భూమి ఉంటే 3 లక్షల ఎకరాల్లో కూడా పంటలు వేయలేదన్నారు. ఈ ఏడాది వేరుశనగపరిస్థితి సరిగా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడూ సమీక్ష చేయలేదని, చేసినా అతనికి అవగాహన ఉండదని, తెలియకపోతే తెలుసుకునే ప్రయత్నం చేయడని సీఎం మూర్ఖత్వంతో రాష్ట్ర రైతాంగం మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టామన్నారు. టీడీపీ ఐదేళ్ల హయాంలో 41,194 కోట్లు వ్యవసాయానికి కేటాయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయానికి నిధులు బాగా తగ్గించింది. సీఎం పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడితే వారి సమస్యలు తెలుస్తాయి, ఆ పనిమాత్రం చేయడు, రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. వ్యవస్థలపేర్లు మారిస్తే సరిపోదు వాటితో సక్రమంగా పని చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం జగన్ ఏటా ప్రతిరైతుకు 12,500 ఇస్తానన్నారు. ఇస్తున్నది మాత్రం 7500 మాత్రమే. పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి, గిట్టుబాటు ధర లేకుండా చేశారు. రైతులు తీసుకునే రుణాలపై ఏడు శాతం వడ్డీ వేస్తున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లుగా చేశాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మీటర్లను బిగించమని చెబుతుంటే ఏపిలో మాత్రం మీటర్లు బిగిస్తామంటున్నారు. రైతులన్నా, వ్యవసాయం అన్నా ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చులకన అని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ హయాంలో 69వేల కోట్లు ఖర్చు పెడితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక 12వేల కోట్లు మాత్రమే పెట్టింది. ఎంత వ్యత్యాసమో రైతులు గమనించాలి. టీడీపీ ప్రభుత్వం రాగానే గతంలో అనంతపురం జిల్లాలో ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు. ఏపిలో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే..గోదావరి నీటిని అమరావతి సమీపంలోని వైకుంఠం పురం రిజర్వాయర్‌లో నిల్వ చేసి అక్కడి నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువకు తరలించి సాగర్‌లోని నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి రాయలసీమలోని ఒక్కో జిల్లాకు 60-70 టీఎంసీలు ఇచ్చే వారమన్నారు. ఇలాంటి ఆలోచనలతో టీడీపీ ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసం చేశారని నేను అనుకున్నది జరగాలంటే రైతులు కూడా చైతన్య వంతులుకావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నేతలు బికె.పార్థసారధి, ప్రభాకర్‌చౌదరి, శ్రీధర్‌చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, ఉన్నం హనుమంతరాయ చౌదరి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయానికి స్థలం తీసుకున్నారు! నిర్మాణం మరిచారు!!

## యేళ్ల తరబడి అద్దెభవనాల్లో నిర్వహణ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ అధికారుల తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారుతుంది. వ్యవస్థను పటిష్టపరచుటకు సంబంధించి స్పందించే అధికారులు కరువయ్యారు. వివరణ అడిగితే సమాధానం చెప్పె ఓపిక కూడా లేని అధికారి ప్రస్తుతం ఉండటం గమనార్హం. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దశాబ్దాలుగా తపాలా కార్యాలయం అద్దెభవనాల్లో నిర్వహించటం ఆనవాయితి. సుమారు 20సంవత్సరాల క్రితం తపాలా కార్యాలయానికి అయ్యలనాడు చెరువులో కోట్లరూపాయలు విలువ చేసే స్థలాన్ని కేటాయించగా నిర్మాణాలు చేపట్టుటకు ప్రయత్నించాల్సిన తపాలా అధికారులు స్పందించకపోవటం పైగా ఇక్కడి యూనియన్ నాయకులు అద్దెభవనాలకే ప్రాధాన్యత ఇవ్వటం గమనించదగ్గ విషయం. శ్రీకాళహస్తి పట్టణంలో అయ్యలనాడు చెరువు కేంద్రబిందువు. ఇక్కడ ఆర్‌టిసి బస్టాండు, ఏరియా ఆసుపత్రి, తుడా భవనాలు, జూనియర్ కళాశాల, ఆర్‌అండ్‌బి భవనాలు, అతిధి గృహాలు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం పలు సంఘాల కార్యాలయాలు ఉన్నాయి. 20 సంవత్సరాల క్రితం ఇక్కడి నగరివీధిలోని ఓ అద్దెభవనంలో ఏళ్ళ తరబడి నిర్వహిస్తున్న తపాలా కార్యాలయాన్ని ఖాళీ చేయూలని భవన యజమానులు కోరగా అప్పటి అధికారులు అప్పటి పాలకులు మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఒప్పించి ఆర్‌అండ్‌బి భవనం తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవనాల మధ్య తపాల కార్యాలయంకు స్థలం కేటాయించారు. అయితే ఇక్కడ సొంత భవనాల నిర్మాణానికి సంబంధించి పట్టించుకునే దిక్కులేదు. ప్రస్తుతం పట్టణానికి ఓ మూల వివంసి సర్కిల్ వద్ద అద్దెభవనాల్లో చాలి చాలని భవనంలో తపాలా ప్రధాన కార్యాలయం నిర్వహిస్తున్నారు.

# జాతీయ స్వచ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకు 3వ ర్యాంకు


అవార్డు అందుకుంటున్న గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమిషనర్ చేకూరి కీర్తి

**గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ కీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్.క్యాప్) చేపట్టిన స్వచ ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి జాతీయస్థాయిలో 3వ ర్యాంక్ దక్కింది, దక్షిణ భారతదేశంలో కేవలం గుంటూరు నగరానికే దక్కిన అవార్డును గురువారం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ చేతుల మీదుగా రూ.25లక్షల నగదు అవార్డు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమీషనర్ చేకూరి కీర్తి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎని ్వరాన్‌మెంట్, ఫారెస్టు మరియు క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ చేపట్టిన స్వచ్ఛవాయు సర్వేక్షణ్ పోటీల్లో జాతీయస్థాయిలో 131నగరాలు పోటీపడ్డాయని, అందులో 10లక్షల లోపు జనాభా కేటగిరిలో గుంటూరు నగరానికి 3వ ర్యాంక్ దక్కిందన్నారు. దక్షిణభారతదేశంలో ఈ అవార్డు ఒక్క గుంటూరు నగరానికే దక్కడం గర్వకారణమన్నారు. జాతీయ కాలుష్య నియంత్రం మండలి 131 నగరాల్లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అంశాల్లో పరిశీలించి, 2023-24 ఆర్థిక ఏడాదికి ఉత్తమ నగరాలను సిఫార్సు చేసిందన్నారు. గతంలో కూడా సిటిజన్ పరె ్సప్షన్ సర్వేలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాన్ని గుంటూరు నగరపాలక సంస్థ సాధించిందన్నారు. త్వరలో పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని తెలిపారు. 10లక్షల్లోపు జనాభా కేటగిరిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన అమరావతి(మహారాష్ట్ర)కి రూ.75లక్షలు, మొరాదాబాద్(ఉత్తరప్రదేశ్)కు రూ.50లక్షలు, గుంటూరు నగరానికి రూ.25లక్షలు నగదు బహుమతులు అందాయని తెలిపారు. నగరానికి జాతీయస్థాయిలో ర్యాంక్ రావడంలో నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి ఉందని, ఈ అవార్డ జాతీయస్థాయిలో గుంటూరు ఖ్యాతి చాటడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేకాభినందనలు తెలుపుతున్నామన్నారు.

# 11న ఆచార్య నాగార్జున వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు7, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 46, 47వ వ్యవస్థాపక దినోత్సవాల వేడుకలు ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవంలో 11మంది చొప్పునవిశిష్ట వ్యక్తులను ఎంపిక చేసి ఏఎన్‌యు ప్రతిభా పురస్కారాలు అందించనున్నా మన్నారు. ఈమేరకు గురువారం ఆయా కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 29న నిర్వహించిన వర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించామని అందుకు అందరు ఎంతో కృషిచేశారన్నారు. ఆవిధంగానే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవంతంగా చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు తమవంతు బాధ్యతగా ఈ వేడుకలను దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, నూటా అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపిలో జోడోయాత్రతో ఝులక్ మొదలైంది!

## - పాదయాత్రలో మాజీ ఎంపి పొన్నం,మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి

**హుస్నాబాద్, సెప్టెంబరు 7, ప్రభాత వార** దేశసమైక్యత కోసం కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర తెలంగాణ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీలో ఝులక్ పుట్టించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు వ్యాఖ్యానించారు. గురువారం నాడు హుస్నాబాద్ శాసనసభనియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ పట్టణకేంద్రంలో రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు. పాదయా త్ర సందర్భంగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల మధ్య విద్వేశాలను కలిగిస్తుంటే ఈ దేశాన్ని రక్షించుకోవాలని ఐక్యమత్యంతో ప్రజలను చైతన్య వంతులను చేయానలి బిజెపికి వ్యతిరేకంగా నఫ్రత్ చోడో భారత్ జోడో అనే నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర నేటికి సంవత్సరం అయిందని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ఆ పార్టీ వాట్సప్ యూనివర్సిటీ రాహుల్ గాంధీఅసమర్థునిగా చూపించే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ తండ్రి నాయునమ్మలు ఈ దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే బిజెపి వారి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నరేంద్రమోడీ, అమిషా అనే ఇద్దరు గుజరాతీయులు ఆదానీ, అంబానీ అనే మరో ఇద్దరు గుజరాతీయులకు ఈ దేశాన్ని దోచిపెడుతున్నారని ఆరోపించారు.


హుస్నాబాద్ నియోజకవర్గకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జోడోయాత్రకు సంఘీభావంగా పాదయాత్రలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

# జనప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపికి వస్తున్న ఆదరణలో జన ప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకపోవడం, వైకాపా తుడిచిపెట్టుకపోవడం ఖాయమని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జోస్యం చెప్పారు. యువగళం కాస్తా ప్రజాగళమైందన్నారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గురువారం బాబు గ్యారంటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మేరకు భారీ బహిరంగసభ నిర్వహించారు. పట్టణ శివారు నుండి రాజీవ్‌సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగుతోందన్నారు. వైకాపా ఇసుకాసురులకు నిరసనగా ప్రజల కోసం ఇసుక సత్యాగ్రహాలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా రైతుల కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి హంద్రీనీవా జలాలను తమ ప్రభుత్వ హయాంలో తరలిస్తే ప్రస్తుత ప్రభుత్వం కేటాయించిన నీటిని విడుదల చేయడంలో విఫలమైందని విమర్శించారు. డీజల్ ధర అధికంగా వుండడంతో ఆటో డ్రైవర్లు సగటున ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున ఐదేళ్లకు లక్ష రూపాయలు నష్టపోతున్నారన్నారు. అధ్వాన్నమైన రోడ్లతో ఆటోలు మరమ్మతుకు వాహనమిత్ర కింద ఇచ్చే పది వేలు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. 42 కోట్లు ఖర్చు పెట్టి కూతురును చూసేందుకు ప్రత్యేక విమానంలో వెళ్లిన నిరుపేద సిఎం జగనేనని ఎద్దేవా చేశారు. 173 కోట్లతో గుత్తి, పామిడిలకు మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ తమ హయాంలో ప్రారంభిస్తే ఈ నాలుగేళ్ల పరిధిలో 25 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. అక్కడ ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంపద సృష్టించి తద్వారా పేదలను లక్షాధికారులను చేస్తామని హామి ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. తమ హయాంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెప్పించి 6 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నూతన విద్యుత్ విధానాన్ని రూపొందిస్తామన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, పిల్లల చదువుకు 18 వేల చొప్పున, నిరుద్యోగులకు 3 వేల భృతి ఇస్తామన్నారు. గతంలో తాము ఇసుకను ఉచితంగా ఇస్తే ప్రస్తుతం వైకాపా నేతలు ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు. జిల్లాలో ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. 90 శాతం రాయితీతో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపడితే ప్రస్తుతం దానిని అటకెక్కించారన్నారు.

# సనాతన ధర్మంపై దాడి జరుగుతోంది

## - రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



**అమరావతి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం సనాతన ధర్మంపై దాడి జరుగుతోందని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు..అన్ని ప్రాంతాల్లోకృష్ణాష్టమి వేడుకలను జరుపుకోవాలని, మన ప్రాంతంలో ఇలాంటి వేడుకలు జరగటం మన అందరి అదృష్టమని అన్నారు. గురువారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా రుక్మిణి శ్రీకృష్ణుల కళ్యాణాన్నిఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పురందేశ్వరి పాల్గొన్నారు. అనంతరం భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ, ధర్మరక్షణ కోసం భగవంతుడు శ్రీకృష్ణుడు పాటుపడ్డారన్నారు. ధర్మరక్షణ కోసం ఎందరో అసురులను సంహరించారన్నారు. గతంలో దేశ వ్యతిరేక శక్తులు దేశాన్ని అంధకారంలోకి నెట్టాయని, రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని అన్నారు. అంతేకాకుండా ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజల్లోచైతన్యం రావాల్సిన తరుణమన్నారు. ప్రజాకంటక పాలన సాగిస్తున్న వైకాపాను రాజకీయంగా సంహరించేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. అభివృద్ధి పక్కనపెట్టి అవినీతిలో ఏపిని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. భారత్ అంటే నిరంతరం జ్ఞానం కోసం అన్వేషించటమని, పేరు మార్చటం ఏమీ నేరం కాదన్నారు. గతంలో చాలా దేశాలు మార్చాయన్నారు. భారత్ అనేది నిషేధించిన పదం కాదని చెప్పారు. కార్యక్రమలోభాజపా జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, రాష్ట్రమీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం, సీనియర్‌నేతలు జూపూడి రంగరాజు, వనమా పూర్ణచంద్రరావు, యడ్లపాటి స్వరూపరాణి, పాలపాటి రవికుమార్, సురేష్ జైన్, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగ, ఈదర శ్రీనివాసరెడ్డి, వనమా నరేంద్ర, పాండురంగ విఠల్, అనుమోలు ఏడుకొండు, కొక్కెర శ్రీనివాస్, వెలగలేటి గంగాధర్, ఏలూరి లక్ష్మి, దర్శనం శ్రీనివాస, జితేంద్ర గుప్తా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభ ఉత్సవం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో సుమారు 3.80 కోట్ల వ్యయ అంచనాతో నిర్మించ తలపెట్టిన రాతి యాగశాల నిర్మాణానికి యనమలకుదురుకు చెందిన దాత, రాష్ట్ర ధార్మిక పరిషత్ సభ్యులు సంగా నరసింగారావు సహకారంతో ఉదయం 11.30 గంటల సుముహూర్త ములో శంకుస్థాపన మహోత్సవం, శ్రీ మల్లే శ్వర స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్థంభం ఏర్పాటు పనులు నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, దాత సంగా నరసింగారావు, నగర తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఏఈ పి.గురుప్రసాద్, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, చింకా శ్రీనివాసులు, చింతా సింహాచలం, నంబూరి రవి, బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఈ'లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 'ఐటి' అంటే చంద్రబాబే.. సైకో పాలన పోవాలి..సైకిల్ పాలన రావాలి

## -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్


జగ్గయ్యపేటలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని ఐదవ వార్డులో గురువారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ముందుకు సాగిపోయారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. రాష్ట్రాభివృద్ధి కూడా టిడిపి పరిపాలనతోనే సాధ్యమవుతుందని, ప్రజలు సంపూర్ణంగా మద్దతిస్తూ ముందుకు వస్తున్న పరిస్థితులు రాష్ట్రానికి మంచి జరిగే సూచనలు కన్పిస్తున్నాయని అన్నారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు విశాఖను ఐటి హబ్‌గా ప్రకటించి ఐటి కంపెనీలను తీసుకువచ్చారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్థత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టోర్నీలో ఏపి-విఐటి కి స్వర్ణం



**మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి-ఏపి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు బంగారు పతకాన్ని కైవశం చేసుకుంది. జాతీయ క్రీడా దినోత్సవం సందరభంగా ఆగస్టు 29న నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి ఏపి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. విజ్ఞాన్ యూనివర్ సిటీ నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు కెఎల్ యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, ఎంబి యూనివర్సిటీ, విజ్ఞాన్ యూనివర్సిటి, విజ్ఞాన్ లారాలను ఓడించి 11మంది క్రీడాకారుల జట్టు బంగారు పతకాలు, సర్టిఫికేట్‌లతో ఛాంపియన్‌షిప్ ట్రోఫీతో పాటు రూ.10వేల నగదు బహుమతి గెలుచుకొంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి విజేతలను అభినందించారు.

# జగ్గయ్యపేటలో ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరిగింది. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ పట్టణంలోని పలు హైస్కూళ్ళు, హాస్టళ్ళ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎస్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈసైకిల్ యాత్రను ఐద్వా జిల్లా నాయకురాలు సోమోజు నాగమణి ప్రారంభించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సైకిల్ యాత్రను అడ్డుకుంటూ నిర్బంధించే చర్యలు తగవని సిపిఎం మండల కమిటి ఖండించింది. పోలీసుల తీరు ఏమాత్రం బాగాలేదని, శాంతియుతంగా జరుగుతున్న యాత్రలను అడ్డుకుంటూ సంఘర్షణ వాతావరణం సృష్టించటం విచిత్రంగా ఉందన్నారు.

# ఆళ్లగడ్డలో అర్ధరాత్రి ఎన్ఐఎ అధికారులు సోదాలు

**నంద్యాల,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధి కారుల సోదాలు కలకలం రేపాయి. జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ పట్టణంలో అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. నాలుగు నెలల క్రితం నంద్యాలకు చెందిన యూనస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతనికి టెర్రరిస్టు గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో యూసుఫ్‌ను అధికారులు అదుపులోకి తీసుకొని తరలించారు. అతన్ని పూర్తిగా పరిశీలించి తెలుసుకున్న సమాచారం మేరకు అతని భార్య బంధువులు ఆళ్లగడ్డ పట్టణంలో ఉన్నారని తెలుసుకున్నారు. పట్టణంలోని యూసుఫ్ అఫ్రిన్ ఇంట్లో సోదాలు నిర్వహించారు.

# అధికారం కోసం మతాల మధ్య చిచ్చు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, మధుయాష్కి గౌడ్

## సిఎల్పీ నేత భట్టి విక్రమార్క
## ఆర్కేపురంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఓట్ల కోసం, అధికారం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని కాంగ్రెస్ సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సరూర్‌నగర్, ఆర్కెపురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్, రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని భారతీయులందరూ తారతమ్య భేదాలు లేకుండా ఉండాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తుందన్నారు.దేశాన్ని ఐక్యం చేయడమే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సరైన న్యాయం చేస్తుందన్నారు దేశంలోని వనరులు అందరికీ అందకుండా బహుళ జాతి సంస్థలకు ముట్ట చెబుతున్నారని ఆరోపించారు.

**బహుజనులకు కాంగ్రెస్ అండ: మధుయాష్కి**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల చెమట రక్తంతో గెలిచిన నాయకులు సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన వారిని బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదల భూములు లాక్కుంటుందని, బహుజనులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మోసగాడని కాంగ్రెస్ పార్టీని దగా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీ తెలంగాణగా పేరు ఉన్న ఎల్బీనగర్ను డ్రగ్స్ నగర్‌గా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్లో భూకబ్జాదారుల ఆగడాలకు అంతులేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి అవినీతి బట్టబయలు చేస్తామన్నారు. కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన ఎల్బీనగర్ మహేశ్వరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఈసారి ఎన్నికలలో ఓడించాలని అన్నారు. కెసిఆర్ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాతనరసింహారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, యేలేటి అమరేందర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, ఎనుగు జంగారెడ్డి, బంగారు బాబు, బండి మధు, పున్న గణేశ్, కాకి ఈశ్వర్, సామిడి గోపాల్‌రెడ్డి, గట్ల రవీంద్ర, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, తలాటి రమేష్, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ఇక ఉచిత వైఫై

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే స్మార్ట్ ఫోన్ ప్రయాణీకులకు సంస్థ యాజమాన్యం శుభవార్త చెప్పింది. ఇక నుండి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వైఫే సదుపాయం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్టీసీ ఎండి సజ్జనర్ బస్సుల్లో వైఫే సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. టిఎస్ఆర్టీసీ పేరుతో ఉండే వైఫేకు టిఎస్ఆర్టీసీ123 పాస్‌వర్డ్‌గా ఉంటుందని ట్విట్టర్‌లో వెల్లడించారు.

## హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థిపై డిబార్ ఎత్తివేత

### హారీశ్ పరీక్షా ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థి హారీష్‌ను డీబార్ చేసిన విషయం తెలిసిందే. అయితే డీబార్ అంశంపై విద్యార్థి హైకోర్టును ఆశ్రయించగా.. విద్యార్థిని పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని అప్పుడే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో విద్యార్థి పరీక్షలను రాశాడు. వరంగల్ జిల్లా కమలాపూర్ పరీక్ష కేంద్రంలో ఈ ఘటన జరిగింది. నప్రశ్నాపత్రం లీకేజీలో విద్యార్థిని బాధ్యున్ని చేస్తూ డీఈవో డీబార్ చేశారు. అనంతరం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో హారీష్ పరీక్షలకు హాజరయ్యాడు. అయితే కేసు కోర్టులో ఉన్నందున విద్యార్థి పరీక్షలను రాసినప్పటికీ ఫలితాలను ప్రకటించకుండా విత్‌హెల్డ్‌లో పెట్టారు. దీంతో గురువారం కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. హారీష్ ఉన్న డీబార్ ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు కేసును కొట్టివేస్తూ వెంటనే విద్యార్థి ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

### రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా 21న నిర్వహించే చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక పార్లమెంట్ సమూవేశాల్లో మహిళా బిల్లు పెట్టాలని ప్రతిపాదించారని అయితే ఆ బిల్లులో బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు సబ్‌కోటా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 21న జాతీయ బిసి మహిళా సంఘం అధ్వర్యంలో నిర్వహించే నిరసన సభను మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బిసి మహిళా సంఘం జాతీయ కన్వీనర్‌గా జి.రమాదేవికి కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

## ఖరీఫ్‌లో 521.27 లక్షల టన్నుల బియ్యం సేకరణ

### తెలంగాణ కోటా 50 లక్షల టన్నులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి 50 లక్షల టన్నులను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది. మరోపక్క ఈ ఏడాది నిర్దేశించుకున్న 521.27 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122 లక్షల మెట్రిక్ టన్నులు, చత్తీస్‌గడ్ నుండి 61 లక్షల మెట్రిక్ టన్నులు, తెలంగాణ నుండి 50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించుకుంది. అలాగే ఒడిశా నుండి 44.28 లక్షల మెట్రిక్ టన్నులు, ఉత్తర్‌ప్రదేశ్ నుండి 44 లక్షల మెట్రిక్ టన్నులు, హర్యానా నుండి 40 లక్షల మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ నుండి 34 లక్షల మెట్రిక్ టన్నులు, బీహార్ నుండి 30 లక్షల మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి 25 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమబెంగాల్ నుండి 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడు నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని ఈ ఖరీఫ్ సీజనులో భారత ఆహార సంస్థ సేకరించనుంది.

## ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించని బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గజ్వేల్‌లో ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కేసిఆర్, మదిరాజ్ తల్లిపాలు తాగిన అని చెప్పే కెసిఆర్ ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా అవమానించారని, వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పి కెసిఆర్‌ను గద్దె దించేందుకు ముదిరాజ్‌లంతా ఏకం కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం సికిందరాబాద్ జెబిఎస్ వద్ద నిర్వహించిన కొర్వి కృష్ణ స్వామి వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ముదిరాజ్ జాతిని ఐక్యం చేసిన మహనీయుడు కొర్వి కృష్ణస్వామి అన్నారు. మన హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. కృష్ణస్వామి అందించిన చైతన్యంతో జాతీయ ఐక్యత, పురోగతికి కృషి చేయాలన్నారు. బలహీన వర్గాలను, ముదిరాజ్ జాతిని అవమానిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## రికార్డు స్థాయిలో పెసల ధరలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెసలకు రికార్డు స్థాయిలో ధరలు పలుకుతున్నాయి. రాష్ట్రంలోని సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డుకు 81 మంది రైతులు 204 క్వింటాళ్ల పెసలను అమ్మకానికి తీసుకొచ్చారు. అయితే ఇక్కడి వ్యాపారులు పోటీపడి మరీ వాటిని అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో క్వింటా పెసలకు 9,039 రూపాయల చొప్పున ధర పలికింది. కనిష్ట ధర 8,019 రూపాయలు, మధ్య రకం ధర 8,589 రూపాయల చొప్పున రేట్లకు కొనుగోలు చేశారు. ఇంత అత్యధికంగా రావడం ఇదే ప్రథమమని రైతులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ ఇంత ధర రాలేదని వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశాన్ని విశ్వగురువుగా మార్చడమే ధ్యేయం

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె. లక్ష్మణ్
### ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరించిన నాయకులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారతదేశం కోసం అసువులు బాసిన అమరుల కోసం దేశం నలుమూలల నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృతవాటికను పూజలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ దేశాన్ని అగ్రభాగాన నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశం కోసం ప్రాంతం కోసం పాటుపడి ప్రాణాలర్పించిన వారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యతను బిజెపి తీసుకొని మేరీమిట్టి మేరీదేశ్ కార్యక్రమాన్ని పల్లె, పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తుందన్నారు.



మట్టిని సేకరిస్తున్న బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్, శ్రీరాములుయాదవ్, ధీరజ్‌రెడ్డి

సేకరించిన మట్టిని ఢిల్లీ రాజధానికి తీసుకువెళ్లి మరో 20 సంవత్సరాలు విశ్వగురువుగా దేశాన్ని ఆదర్శంగా నిలుపుతామన్నారు. ధర్మం, దేశం పట్ల దాడులను ఎదుర్కోవడానికి కులం, మతం పేరిట జరుగుతున్న వాటిని ఎదుర్కోవటానికి దేశ ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. 100 కోట్ల మంది దేశ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే మతోన్మాదుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్పటి నిజాం భారతదేశంలో తెలంగాణను విలీనం కావాలని కోరితే మొండికేశారని అనేకమంది పోరాటయోధుల ఫలితంగా తెలంగాణ సహకారమైందని, అనేకమంది అసువులు భాషారని వారి చరిత్రను భావితరాలకు అందించాలన్నారు.

దేశం కోసం, ప్రాంతం కోసం పోరాటం చేసిన పలువురిని ఈ సందర్భంగా భారీ గజమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. డప్పు వాయిద్యాలు ఆటపాటల మధ్య వేలాదిమంది బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం కార్పోరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, బాణాల ప్రవీణ్‌కుమార్, సిద్దుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మించడానికి కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ పేర్కొన్నారు. మేరామిట్టి, మేరాదేశ్ స్వతంత్ర సమరయోధుల స్మృతివనం నిర్మాణంలో భాగంగా గురువారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్లో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయంలో విశ్వగురువు దిశగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు.

ప్రపంచ నేతలు ప్రధాని మోడీని కొనియాడుతుంటే మన ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. దేశంలో రాష్ట్రంలో వారి కుటుంబాల కోసమే నాయకులు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తామని తమ చరిత్రను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు

## ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధి

### వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకానికి నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు గాను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగావాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. తద్వారా బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు అయ్యే వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వాటి లాభదాయకతను పెంచుతుందని వెల్లడించింది.

ప్రధానంగా సౌర, పవన విద్యుత్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం రూపొందించిన ఈ పథకం ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను అందచేయడమే ధ్యేయమని వివరించింది. ఇందుకు 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృ చేయనున్నట్లు పేర్కొంది.

## అక్టోబరు 28 నుండి 30 వరకూ సంత్ నిరంకారీ 76వ వార్షికోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** సంత్ నిరంకారీ మిషన్ 76వ వార్షికోత్సం అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకూ జరుగనుంది. వార్షికోత్సవ సమయాగం ఇతివృత్తం ది పీస్ ఇన్ ది ఇయర్స్ ద్వారా పూర్తవు తుందని పేర్కొంది. దేశ, విదేశాల్లోని స్పీకర్లు, పాటల రచయితలు, కవులు, ప్రముఖులు తమ అభిప్రయాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో సార్వత్రిక సోదర భావం ప్రత్యేకత ఇందులో కన్పిస్తుందని తెలిపింది. ఈ అధ్యాత్మిక కార్యక్రమంలో సద్గురు మాతా సుదిక్ష జీ మహారాజ్ నేతృత్వంలో లక్షల మంది భక్తులు పాల్గొంటారు. దేశంతో పాటు, విదేశాల్లో సైతం ఈ పవిత్రమైన శాంతి సాధనలో పాల్గొంటారు. మాతాజీ పుణ్య దర్శనం, సద్గురు ఆశీస్తులు తీసుకుంటారని వెల్లడించింది. ఆ ఆధ్యాత్మిక సమావేశాల్లో సత్యం, ప్రేమ, దైవిక సందేశాన్ని తెలియచేయడమే ప్రధాన ఉద్దేశ్యం. ఇది ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం, సామరస్యం, ప్రేమ తత్వాన్ని బోధిస్తుంది. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మిక అవగాహన ఎంతో అవసరం. ఇదే సమయంలో వివిధ కవులు, స్పీకర్లు, రచయితలు వివిధ ప్రాంతీయ భాషలు, వారి సంప్రదాయ భాషల్లో తమ సందేశాలను ఇస్తారు. 1948లో పహార్ గంజ్‌లో సంత్ నిరంకారి మిషన్ మొదటి వార్షికోత్సవం జరిగింది. సహనం, వినియం వంటి మానవ విలువల బోధనల బ్రహ్మజ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో హార్దేవ్ సింగ్ ముఖ్య పాత్ర పోషించారు. కాగా అంతర్జాతీయ స్థాయిలో సంత్ మిషన్ సుమారుగా 3,485 ప్రాంతాల్లో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శాఖల ద్వారా ప్రజలకు ఆధ్యాత్మికంగా దారి చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని సంత్ నిరంకారీ మిషన్ వెల్లడించింది.

## నిషేధిత ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

### రూ. 3 లక్షల విలువైన సరకు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నగరంలో అక్రమంగా నిషేధిత ఇ-సిగరేట్లు విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి వారి నుంచి 22 ఇ-సిగరేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వాట్సాప్‌లలో ఆర్డర్‌లు పెట్టి, కొరియర్ సంస్థల ద్వారా సిగరెట్లను తెప్పించుకొని నగరంలో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని బేగంపేటకు చెందిన భారతం రాధా మాధవ్(19) శంకర్‌పల్లిలోని ఐబిఎస్ కళాశాలలో చదువుకుంటున్నాడు. మాధవ్ గతంలో ఇ-సిగరేట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలుచేసి దాన్నే వ్యాపారంగా మల్చుకున్నాడు. కోల్‌కతాకు చెందిన దీపక్, యష్, ముంబయికి చెందిన తేజ్‌లకు వాట్సాప్‌లో ఆర్డర్‌లు పెడుతుండగా, వారు కొరియర్ సంస్థల ద్వారా మాధవ్‌కు ఇ-సిగరేట్లను పంపిస్తున్నారు. వాటిని నగరంలోని పంజాగుట్ట ఆమ్టీ కళాశాల, శంకర్‌పల్లి ఇక్ఫాయ్ కళాశాల, బాచుపల్లి మహీంద్రా కళాశాల, కొండాపూర్ సంస్కృతి కళాశాల, షేక్‌పేట అకాశ్ ఇనిస్టిట్యూట్, పటాన్‌చెరు గీతం కళాశాల విద్యార్థులతో కలిపి మొత్తం 63 మందికి విక్రయించాడు. మాధవ్ వద్ద ఇ-సిగరేట్లను కొనుగోలు చేసిన పంజాగుట్ట ఆమ్టీ బిజినెస్ స్కూల్‌కు చెందిన విద్యార్థి అచ్యుత గౌతంరాకేశ్(21) సైతం ఇ-సిగరేట్లను పలువురికి విక్రయించసాగాడు. మాధవ్ ద్వారా దీపక్, యష్, తేజలను సంప్రదించి భారీఎత్తున ఇ-సిగరేట్లను తెప్పించి నగరంలోని 71మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులకు విక్రయించాడు. ఇ-సిగరేట్ల వ్యాపారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఒటి మాదాపూర్ పోలీసులు, రాయదుర్గం పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మాధవ్, రాకేశ్‌లు పట్టుబడగా, వారి నుంచి 3లక్షల విలువైన 22 ఇ-సిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి ఇ-సిగరెట్లను సరఫరా చేసిన దీపక్, యష్, తేజలు పరా రీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఐ సెట్ కౌన్సెలింగ్‌కు 16,716 మంది దరఖాస్తు

### నేటి నుంచి 12 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్
### 13 వరకు వెబ్‌ఆప్షన్లు.. 17న సీట్ల కేటాయింపు
### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 16,716 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 11 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటించారు. నేటి(శుక్రవారం) నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు నేటి(సెప్టెంబర్ 8) నుంచి 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

## నిర్మాణంలో ఉన్న భవనం గోడకూలి ముగ్గురు కూలీలు మృతి

- మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** భవనం ఆరవ అంతస్తులో పని చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో ముగ్గురు కూలీలు కిందపడి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట సర్వే నెంబర్ 176పి, 177పి, 182పిలోని 668 చదరపు గజాలలో దాసరి సంతోష్, దాసరి శ్రీరామ్ అనే వ్యక్తులు ఐదు అంతస్తుల అనుమతి తీసుకొని, అదనంగా మరో అంతస్తు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. గురువారం ఉదయం భవనం ఐదవ అంతస్తుపై కూలీలు పనిచేస్తూ పిట్టగోడ నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా పిట్టగోడ కూలిపోవడంతో అదే అంతస్తులో సెంట్రింగ్ పని చేస్తున్న కూలీలపూ పడింది. గోవా కట్టెలపై పని చేస్తుండగా ప్రమాదం సంభవించి కూలడంతో పై నుండి ఐదుగురు కూలీలు కిందపడ్డారు. అందులో ముగ్గురు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికీ తీవ్రగాయాలు అవ్వటంతో, వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. కూలీలుగా పని చేస్తున్న వారంతా కూడా ఒడిసా రాష్ట్రానికి చెందిన వారని, వారిలో సాన్య వదనాయక్ (21), సామా బదనాయక్ (22), సానియా బదనాయక్ (20)లు మృతి చెందారని, బిదా బదనాయక్, బిస్రం బదనాయక్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వారి బంధువులకు పోలీసులు ఒడిస్సాకు ఫోన్ చేసి వివరాలు అందించినట్లు తెలిపారు.


నిర్మాణంలో ఉన్న భవనం గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సంఘటన జరిగిన సమయంలో ఒక్కసారిగా గోడకూలిన శబ్ధం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురైనట్లు తెలిపారు. నిర్మాణ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలో నిజామాబాద్‌కు పసుపు బోర్డు!

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దశాబ్దాల రైతుల కల అయిన పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలియవచ్చింది. వచ్చే నెలలో ఈ పసుపు బోర్డును ఏర్పాటు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి అక్టోబరు నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటన నేపథ్యంలో అదే సమయంలో పసుపు బోర్డును ప్రారంభించే అవకాశం ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా తెలుస్తోంది. ఈనెల 17న ప్రకటన చేయడంతో పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించి బిల్లు పెట్టే అవకాశం ఉందని సమాచారం. కాగా గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్‌లో పసుపు బోర్డు గూర్చి రైతులు పోరాటం చేస్తునే ఉన్నారు. అయితే పసుపు బోర్డు ఏర్పాటు విషయమై కేంద్రం ఇంత వరకూ అంతగా సుముఖత కనపరచ లేదు. బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సైతం తాను ఎన్నికైతే పసుపు బోర్డును తీసుకొస్తానని బాండు పేపరుపై మరీ రైతులకు రాసిచ్చినా, దాన్ని ఇంతవరకూ నెరవేర్చ లేకపోయారనే అపవాదు ఉంది.

## ఉస్తాద్ భగత్‌సింగ్ యాక్షన్ షెడ్యూల్



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ సక్సె స్‌ఫుల్‌కాంబినేషన్‌లోవస్తున్న క్రేజీ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్ . మాస్‌ను మెప్పించే బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండనుంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈచిత్రం లో హీరో ఉపయోగించే ఆయుధాలన్నింటినీ రివీల్ చేస్తూ ఇటీవల దర్శకుడు హరీష్‌శంకర్ పోస్టర్‌ను షేర్ చేశారు. పవన్ కల్యాణ్ గురువారం షూట్‌లో జాయిన్ అయ్యారు.కొత్త షెడ్యూల్ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభమైంది.. ఈసందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. పవన్ కల్యాణ్ ఖాకీ డ్రెస్‌లోషేడ్స్‌తో స్టైలిష్‌గా కన్పిస్తున్నారు. ఈ షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి అండ్ టీమ్ మాసీవ్ సెట్‌ని రూపొందించారు.. మాస్‌పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్‌ను మెప్పించే సబ్జెక్టును ఎంచుకున్నారు. పవన్‌కల్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా మాస్‌అవతార్‌లో టెర్రిఫిక్ పోలీసు ఆఫీసర్‌గా ప్రజెంట్‌చేయనున్నారు. పవన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## పాన్‌ఇండియా మూవీగా 'స్వయంభూ'
## నెలరోజులపాటు నిఖిల్ కఠిన శిక్షణ



హీరో నిఖిల్ సిద్ధార్థ్ సినిమాల కోసం తన బెస్ట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. కంఫర్ట్‌జోన్‌లో కాకుండా ఛాలెంజింగ్ పాత్రలను పోషించటానికి ఇష్టపడతారు. తన తదుపరి పాన్‌ఇండియా చిత్రం 'స్వయంభూ' కోసం కఠినమైన శిక్షణను పొందనున్నారు. యుద్ధం నేపథ్యంలో ఉండే చిత్రాల కోసం ఒక నటుడు పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. అన్నిరకాల పోరాట నైపుణ్యాన్ని నేర్చుకోవాలి... స్వయంభూ లో ఒక యోధునిగా కన్పించటానికి నిఖిల్ ఒక నెల రోజులపాటు కఠినమైన శిక్షణ కోసం వియత్నాం వెళ్లారు. ఆయుధాలు, మార్షల్ ఆర్ట్‌ల్స్, గుర్రపుస్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు. నిఖిల్ సైగాన్‌లోని కొంతమంది బిగ్గెస్ట్ స్టంట్ మాస్టర్లు, టీమ్స్, యూనిట్‌లో భాగంగా ఉండి, స్వయంభూ యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం నిఖిల్‌కు శిక్షణ ఇస్తారు. అలాగే నిఖిల్‌ఫిజికల్ మేకోవర్ కూడ అవుతున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ లో ఒక లెజండరీ యోధుని గా కన్పించారు. ఇప్పటి వరకు నిఖిల్‌కు ఇదిచాలా ఛాలెంజింగ్ రోల్.. భరత్ కృష్ణమాచారి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్‌కు ఇది మైల్‌స్టోన్ 20వ చిత్రం ,తన కెరీర్‌లో మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్,శ్రీకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్

తెలంగాణకు చెందిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితాన్ని వెండితెరపై బయోపిక్‌గా ప్రభాకర్ జైనీ రూపొందిస్తున్నారు..రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అనంతరం జైనీ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మాణంలోఈచిత్రం రూపొందుతోంది.. కాళోజీగా మూలవిరాట్, కాళోజీ



భార్యగా పద్మ, కొడుకుగా రాజ్‌కుమార్, కోడలుగా స్వప్న తదితరులునటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుంది. .సెన్సార్‌కు వెళ్లబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రం లోని పాటలను ప్రదర్శించారు.. ప్రము ఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్‌తోపాటుయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, ఎంతోసంకల్పంతో రాత్రిపగలు కష్టపడి ఈసినిమా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. తుమ్మలపల్లి మా చిత్రాన్ని చూసి రిలీజ్ చేస్తామని చెప్పటం ఆనందంతో పాటు ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. వారికి మా ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత విజయలక్ష్మిజైనీ, సంగీత దర్శకుడు శ్రీధర్, నటుడు మూలవిరాట్ తదితరులు మాట్లాడారు.

## డిసెంబర్‌లో రానున్న 'తొలికిరణం'



తొలికిరణం చిత్రం దర్శక, నిర్మాత జె.జాన్‌బాబు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఫిల్మ్‌నగర్‌లో జరిగిన కార్య క్రమంలో అభిమానుల సమక్షంలో ఆయన మాట్లాడారు. సెన్సార్ పూర్తిచేసుకున్న తొలికిరణం చిత్రం డిసెంబర్ 14న విడుదల కానుందని తెలిపారు. క్రిస్మస్ కానుకగా విడుదల అవుతుందని, తప్పకుండా అందరినీ మెప్పిస్తుందని అన్నారు. అలాగే ఏవిఎం ఆర్ట్స్ బ్యానర్ లో మరో ప్రేమ కథా చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు.. వాటి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు. ఎంఆర్‌సి నాయుడు నిర్మాతగా, బి.సాయి కిరణ్‌రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్: ప్రియాంక చోప్రా

## 'అలా నిన్ను చేరి' టైటిల్ సాంగ్

నేటితరం మెచ్చే కంటెంట్ తీసుకుని అలా నిన్ను చేరి సినిమాను పూర్తిచేస్తున్నారు. ఈసినిమాతో ఆడియెన్స్‌లో ఓ డిఫరెంట్ అనుభూతి తీసుకురావాలని టార్గెట్ పెట్టుకున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతోంది.. ఈ మూవీలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ నటిస్తున్నారు. మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.



కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ప్రమోషన్స్ కూడ స్టార్ట్‌చేశారు. ఇందులో భాగంగా టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ చేతులమీదుగా ఈపాట ఆవిష్కరణ జరిగింది.. అనంతం యూనిట్‌ను క్రిష్ అభినందించారు. సాంగ్ చాలా నచ్చిందని, ఆడియెన్స్ కు టేస్ట్‌కు తగ్గట్టు అద్భుతమైన విజువల్స్ షూట్ చేసిన ఈ పాటకు మంచి స్పందన వస్తుందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని మేకర్స్ రూపొందించారు. ఈచిత్రంలోని పాటను ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ రాశారు..సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.

## నివేదా పేతురాజ్ క్రైమ్ థ్రిల్లర్ 'కాలా'



నివేదా పేతురాజ్, రిత్విక్ ముఖర్జీ అవినాష్ తివారీ తదితరులు నటించిన క్రైమ్‌థ్రిల్లర్ కాలా.. వెబ్ సిరీస్ డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో రాబోతోంది.. హాట్‌స్టార్ స్పెషల్స్ కాలా లాంగ్‌ఫారమ్ స్టోరీ టెల్లింగ్ లోకి టి సిరీస్ మొదటి వెంచర్‌ను సూచిస్తుంది..దీన్ని బిజోయ్ నంబియార్ రూపొం దించారు. మరియు దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 15నుంచి డిస్నీప్లస్ హాట్‌లో ప్రసారం అవుతుందని తెలిపారు.. ట్రైలర్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది.. బిజోయ్ నంబియార్ మాట్లాడారు. సెప్టెంబర్ 15న విడుదల కానుందని తెలిపారు.

## రాజ్‌తరుణ్ 'తిరగబడరసామీ'

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కెఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మేకర్స్ గతంలో విడుదల చేసిన ఈ సినిమా



ఫస్ట్‌లుక్, టీజర్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇపుడు తిరగబడరసామీ మ్యూజికల్ జర్నీ మొదలైంది.. ఈచిత్రంలోని చాలా బాగుందే.. పాటను విడుదల చేశారు. మనసుని హత్తుకునే హార్ట్ ఫుల్ లైవ్లీ మెలొడీగా ఈ పాటను జెబి కంపోజ్ చేశారు. ఈపాటలో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ బ్యూటిఫుల్ అండ్ లవ్లీగా ఉంది. రాజ్‌తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారాచోప్రా తదితరులు నటిస్తున్నారు.

## సుధీర్‌బాబు త్రిపాత్రాభినయం...



నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్రలో త్రిపాత్రాభిన యంతో అలరించబోతున్నారు.. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర ఓధన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీవెంక టేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇందులో దుర్గ, స్థూలకాయుడు, పరశురామ్-ఓల్డ్‌డాన్,డిజె ఇలా మూడు భిన్నమైన పాత్రల్లో కన్పించబో తున్నారు. గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు.. అక్టోబర్6న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో దుర్గ-ఓల్డ్ డాన్, డిజె ఈ మూడు లుక్స్ లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈచిత్రం ప్రమో షనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చిం ది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. మిర్నాళిని రవి, ఈషా రెబ్బా, హీరోయిన్లుగా నటిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. తెలు గు, హిందీ భాషల్లో రూపొం దిన ఈ చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు.

## 'హిట్ మ్యాన్' టీజర్ రిలీజ్

గాయాలతో బాధపడుతున్న హీరో అద్దంలో తనని తాను చూసుకుని దీర్ఘంగా ఆలోచిస్తుంటాడు.. మనసులో దేవి గురించో బాధపడుతుంటాడు. కానీ దాన్ని బయటకు కన్పించనీయడు..ఏదో గుర్తుకు రావటంతో స్టైలిష్‌గా తయారై తన గదిలోకి వెళతాడు.. అక్కడున్న ఆయుధాల్లో విల్లుని ఎంపిక చేసుకుంటాడు.. వెనక్కి చూసి లక్ష్యాన్ని గురిపెట్టిచేధిస్తాడు.. ఈ లక్ష్యం ఏంటనేది తెలియాలంటే నవంబర్‌లో విడుదల కానున్న హిట్‌మ్యాన్‌ను చూడాల్సిందే అని మేకర్స్ అంటున్నారు.. 99 సినిమాస్ బ్యానర్‌పై బిష్ణు అధికారి, ఆదితి శర్మ, అంచల్ శర్మ హీరోహీరోయిన్లుగా బిష్ణు దర్శకత్వంలో దీపక్‌అధికారి నిర్మిస్తున్న స్పై థ్రిల్లర్ మూవీ హిట్ మ్యాన్.. ఈసినిమా నవంబర్‌లోరిలీజ్ కానుంది..



టీజర్‌ను ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం విడుదల చేశారు.. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హీరో, దర్శకుడు బిష్ణు అధికారి మాట్లాడుతూ, ఇది ఒక స్పై థ్రిల్లర్ మూవీ అన్నారు. దీనికి స్క్రిప్టు తానే రాసి డైరెక్టు చేశానని అన్నారు. విదేశాల్లో సినిమాను చిత్రీకరించినట్టు తెలిపారు. మూడు భాగాలుగా తీస్తున్నామని, చాప్టర్ 1 నవంబర్‌లో రిలీజ్ కానుందని తెలిపారు. దీనికి సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలిపారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయన్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నామన్నారు. తెలుగు, కన్నడ, తమిళ,మలయాళ భాషల్లోసినిమాను విడుదల చేయ టానికి ప్లాన్‌చేస్తున్నామన్నారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ డేట్, చిత్రం రిలీజ్ డేట్స్‌ను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం, దర్శకుడు సముద్ర, మంత్ర ఆనంద్, కో ప్రొడ్యూసర్ సిప్రా మిశ్రా మాట్లాడారు.

## 'రుద్రకోట' రిలీజ్‌కు రెడీ



సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం రుద్రం కోట.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలోఅనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్, విభీష, రియా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 22న ఈచిత్రం స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ ద్వారా వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. హీరో ,నిర్మాత మాట్లాడుతూ, శ్మశాన వాటికలో పెరిగిఆ పెద్దైన ఓ



యువకుడి ప్రేమకథా చిత్రమన్నారు. భద్రాచలం వద్ద రుద్రంకోట అనే ఊరి నేపథ్యంలో కథ నడుస్తుందని, ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలుమా చిత్రంలో ఉంటాయన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను ఆకుట్టుకునే రీతిలో ఉం టుందన్నారు. సీనియర్ నటి జయలలితగారు సమర్పకులుగా వ్యవహరిస్తూ ఈచిత్రంలో ఓ కీలక పాత్రలో నటించారని తెలిపారు. ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిపారు. జయలలిత, అలేఖ్య, బాచి, రమ్య తదితరులు నటిస్తున్నారు.

## 'రామన్న యూత్' ట్రైలర్

అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా రామన్నయూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈచిత్రానిన ఫైరర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది.. ఈ చిత్రం ఈనెల15న విడుదలకు సిద్దమైంది..తాజాగా ట్రైలర్‌ను హీరో సిద్ధార్థ్ విడుదల చేశారు. విలేజ్



బ్యాక్‌డ్రాప్‌లో రూపొందింది.. ట్రైలర్ బాగుందని సిద్ధార్థ్ అభినందించారు..యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో హీరో, దర్శకుడు అభయ్ నవీన్ తదితరులు మాట్లాడారు.



# లక్ష్మీదేవికి కాసుల మాల

**కాసును అమ్మవారి ప్రతిరూపంగా కొలవడం మనకు ఆనవాయితీ! అందులో భాగంగానే కొందరు రూపాయి నాణేల మాలని పూజలో ఉంచుతారు. లేదా అమ్మవారికి అలంకరణగా మెడలో వేస్తారు. దాన్ని సులువుగా మీరే తయారు చేసుకోవచ్చిలా..**

అమ్మవారి పటం లేదా విగ్రహానికి సరిపడా మాల తయారీకి కావాల్సినన్ని రూపాయి, అయిదు పది రూపాయల నాణేలను సేకరించాలి. వీటిని శుభ్రపరిచి, మెత్తని వస్త్రంతో తడి లేకుండా తుడిచి ఆరబెట్టాలి. బ్లవుజులకు వేసే లేసుల్లో మందంగా, అందమైన డిజైన్ ఉన్నాదాన్ని ఎంచుకోవాలి. లక్ష్మీదేవి ఫొటోకు సరిపోయేటంత కత్తిరించి పక్కన పెట్టుకోవాలి. సేకరించిన వాటిలో అన్నీ బంగారు వర్ణమున్నవే అయితే వాటితోనే చేయొచ్చు. లేకపోతే స్టీలు వాటిలో వీటిని మధ్యమధ్యలో వేసుకున్నా అందంగానే ఉంటాయి. ముందు ఒక శుభ్రమైన పొడి వస్త్రంపై నాణేలన్నింటినీ వరసగా సర్దాలి. వీటన్నింటి పైన ఓ వైపు జిగురును చుక్కల్లా పెట్టాలి. ఆపై వాటిపై లేసును అంటించుకుంటూ వెళ్లాలి. ఒకసారి చేత్తో మదువుగా అద్దితే చాలు. లేసుకు నాణేలన్నీ అంటుకుంటాయి. కాసేపు అలా వదిలేస్తే జిగురు గట్టిపడుతుంది. ప్రతి నాణేనికి మధ్యలో గంధం అద్ది, దానిపూ కుంకుమ బొట్టు పెట్టుకోవాలి. లేసు చివర్లలో రెండువైపులా ముడివేస్తే చాలు. అమ్మవారి ఫొటోకు తగిలించడానికి కాసుల మా సిద్ధమైనట్లే. అలాగే మాలకు సరిపడా ప్లాస్టర్‌ను తీసుకొని దానిపై వరుసగా నాణేలను అంటించి కూడా తయారు చేయొచ్చు. ఇలా చేసిన కాసుల మాలను లక్ష్మీదేవికి అలంకరించి చూడండి. కళకళలాడుతూ.. అమ్మవారు మన నట్టింట కూర్చున్నట్లే అనిపించడం ఖాయం. ❑

# మానవ హక్కుల కోసం పోరాటం..

**కుటుంబ పెద్దగా.. అండగా ఉండాల్సిన తండ్రే నడి వీధిలో వదిలేస్తే.. చిన్న వయసులో కుటుంబ భారాన్ని నెత్తికెత్తుకున్నారామె. తనకూ, తల్లికి పట్టిన గతి మరొక స్త్రీకి రాకూడదనుకున్నారు. సైకిల్‌పై మసాలాలు అమ్ముతూనే.. లా చదివి, మానవ హక్కుల కోసం పోరాటం మొదలు పెట్టారు. లలితా నటరాజన్. అందుకోసం జీవితాన్నే పణంగా పెట్టారామె. తాజాగా అమెరికా ప్రభుత్వం నుంచి ప్రతిష్మాతక 'ఇక్బాల్ మసీహ్' పురస్కారాన్ని అందుకున్న ఆమె అనుభవాలు తెలుపుకుందాం.**

ఎంతోమంది స్త్రీలు, పిల్లలు హక్కుల కోసం పోరాడుతున్నారంటే అందుకు స్ఫూర్తి నా జీవితమే. తమిళనాడులోని తిరుచ్చి మా సొంతూరు. మధ్య తరగతి కుటుంబం. నాన్న చేతిలో అమ్మ పడని కష్టంలేదు. ఆయన మాతో సరిగా ఉండేవాడు కాదు. నెమ్మదిగా ఇంటికి రావడం మానేశాడు. మేమెలా బతుకుతామని ఆలోచించేవాడే కాదు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ఇవే కష్టాలు. కన్నీళ్లు. అందుకే ప్లస్‌టూ చదువుతున్నప్పుడే కుటుంబ బాధ్యత తీసుకున్నా. నేను చుట్టుపక్కల ఇళ్ల నుంచి బట్టలు తెస్తే అమ్మ వాటిని ఇస్త్రీ చేసేది. ఆమె సాంబార్, రసం, మసాలా పొడర్లను చేసిస్తే.. సైకిల్‌మీద వెళ్లి హోటళ్లకు వేసేదాన్ని. అలా దాచిన డబ్బుతో ఇంట్లోనే మెస్ పెట్టుకున్నాం. తరచి చూసే మాలాంటి వాళ్లు చాలామంది కనిపించారు. పరిస్థితులపై కోపం వచ్చినా.. పరిష్కారం అది కాదుగా అనిపించింది. అందుకే నా మనసు న్యాయవిద్య వైపు మళ్లింది.

**వాళ్లలో అమ్మ కనిపించేది....** ఓ పక్క లా చదువుతూనే.. మరోవైపు మహిళలు, పిల్లల హక్కుల కోసం పోరాడే ఎన్జీవోలతో పని చేసేదాన్ని. ఓ ఎన్జీవో ఆర్థికంగా వెన్ను తట్టడంతో పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నుంచి మానవహక్కుల అంశంపై పిజి చేశా. బాగా చదివి బంగారు పతకం సాధించా. మహిళలపై వేధింపులు, బాలకార్మిక సమస్యలు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులకు భంగంలాంటి వాటి గురించి లోతుగా ఆలోచించా. పిల్లల మనస్తత్వం, హక్కుల రక్షణపై మద్రాస్ యూనివర్సిటీలో కొన్ని డిప్లొమా కోర్సులు చేశా. మొదట్లో తిరుచ్చి, పెరంబదూరు, కరూర్, మధురై జిల్లాల ఎన్జీవోలతో పనిచేసి అక్కడి పేదలకు న్యాయసాయం అందించా. అనుభవం వచ్చాక చెన్నై వచ్చేశా. ఓ పక్క మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూనే.. మహిళలు, పిల్లలకు అండగా ఉండేందుకు 'ట్రస్ట్ ఫర్ సోషల్ సెన్సింగ్ సంస్థను స్థాపించా. వాళ్లలో చాలామంది దగ్గర కోర్టు ఫీజుకూ డబ్బుండేది కాదు. వేధింపులు తట్టుకోలేక ఇంటిక్కూడా వెళ్లేవారు కాదు. తెలిసిన ఎన్జీవోలతో మాట్లాడి వారికి అసరా కల్పించేదాన్ని. క్వారీల్లో, మిల్లుల్లో, పరిశ్రమల్లో ఉన్న బాల కార్మికులకి విముక్తి కలిగించినప్పుడూ, మహిళలకు న్యాయం దొరికినప్పుడూ వాళ్ల ఆనందంలో నాకు అమ్మే కనిపించేది. మాకే న్యాయం జరిగిందన్నంతగా సంబరపడేదాన్ని.

**మభ్యపెట్టారు ... కానీ...** ఓ స్కూలు వ్యాన్ ప్రమాదంలో 3 ఏళ్ల పిల్లాడు చనిపోయాడు. ఆ కేసు వాదించేటప్పుడు యజమాన్యం నుంచి చాలా ఒత్తిడి ఎదురైంది. నేను లెక్క చేయలేదు. ఆ ధైర్యానికి జడ్జే మెచ్చుకున్నారు. 2006లో ఓ యాసిడ్ పరిశ్రమలో పనిచేస్తున్న 15 ఏళ్ల బాలుడు గాయపడ్డప్పుడూ.. ఇదే పరిస్థితి. యాజమాన్యం పట్టించుకోలేకపోతే ఆసుపత్రిలో చేర్పించి న్యాయ పోరాటం చేశా. కోర్టు రూ.7 లక్షల నష్టపరిహారం అందేట్టు చేసింది. ఇప్పుడతను విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. చెన్నై వచ్చినప్పుడల్లా. అక్కా నీ వల్లే నాకీ జీవితం అంటుంటాడు. ఇలా ఎంతోమంది చిన్నారులిప్పుడు చక్కగా చదువుకొనేలా చేస్తున్నాం. నా సేవల్ని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం 2021లో రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీలోకి తీసుకుంది. వేధింపుల కేసులు వచ్చినప్పుడు ఎలా వ్యవహరించాలి. వారికెలా న్యాయం చేయాలనే కోణంలో పోలీసులకు అధికారులకూ చట్టాల మీద అవగాహన కల్పిస్తున్నా. ఈ మధ్యే యూఎస్ ప్రభుత్వం పిల్లల హక్కుల కోసం కృషి చేసే వారికిచ్చే ప్రతిష్ఠాత్మక 'ఇక్బాల్ మసీహ్ అవార్డు' అందించింది. దీన్ని ప్రదానం చేస్తూ, మీరే అసలైన విజేత అంటూ చెన్నైలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జుడిత్ రవిన్ అభినందించడం సంతోషంగా అనిపించింది. ❑




# పంటినొప్పికి జామాకులు !



**ఈ కాలంలో జామ కాయలు భలేగా దొరకుతాయి. ఇవి ఆరోగ్యానికి ఉపయోగపడినట్టే. వీటి ఆకులూ బోలెడు ప్రయోజనాలను ంఅదిస్తాయంటారు పోషకాహార నిపుణులు.**

1. రోజూ నాలుగు జామాకులను నీళ్లల్లో మరగబెట్టి, కాస్త యాలకులపొడి, కొంచెం తేనె చేర్చి వేడివేడిగా తాగి చూడండి. మధుమేహం నియంత్రణలోకి వస్తుంది. ఇవి కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారే ప్రక్రియను నియంత్రిస్తాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చు. ఉండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

2. వంటి నొప్పి, చిగుళ్లలో వాపూ, పుచ్చు పళ్ల వంటి సమస్యలున్నవారు శుభ్రం చేసిన జామ ఆకులని నమలడం వల్ల ఫలితం ఉంటుంది. వీటికి ఉండే యాంటీ బ్యాక్టీరియల్, మైక్రోబియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను అడ్డుకుంటాయి.

3. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు జామ చిగుళ్లను మెత్తగా నూరి కాస్త ఉప్పు, వాము వేసి రోజూ ఓ ముద్ద అన్నంలో కలిపి తినండి. విటమిన్ సి పుష్కలంగా అందుతుంది.

4. జామ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ రసాన్ని రాసుకోవడం వల్ల రుతుక్రమ సంబంధిత నొప్పులు తగ్గుతాయి.

# పోషకాల నైవేద్యాలు..



**పూజలంటే.. ప్రసాదాలూ తప్పనిసరే. నేడు క్షీరాన్నం, పులిహోర, కుడుములు, గారెలు.. వంటివి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తాం. వీటిలో రుచే కాదు ఇంటిల్లిపాదికీ మేలు చేసే పోషకాల గని దాగుందని తెలుసా?**

**క్షీరాన్నం..** లక్ష్మీదేవికి ఇది ప్రీతిపాత్రమైనది. ఆవుపాలల్లో ఎ,డి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే క్యాల్షియం ఎముకలనీ, కండరాలనీ దృఢంగా చేస్తుంది. బెల్లంలోని ఐరన్, ఫోలేట్‌లు రక్తాన్ని శుద్ధి చేయడమే కాదు. ఎర్రరక్త కణాల వృద్ధికీ తోడ్పడతాయి. ఇతర పోషకాలు ఎండార్ఫిన్లను విడుదల చేసి మానసిక ఉల్లాసాన్నిస్తాయి. దగ్గు జలుబు వంటి సీజనల్ వ్యాధులకీ చెక్ పెడతాయి.

**మినప గారెలు...** మినపప్పులో కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇందులోని పీచు జీర్ణక్రియను మెరుగు పరచడమే కాదు.. ఇతర పదార్థాలు నుంచి పోషకాలను గ్రహించేలానూ చేస్తుంది. తద్వారా అనారోగ్యాల్నీ దూరంగా ఉంచుతుంది.

**శనగలు ..** ముత్తయి దువుకి వాయనంగా, అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తాం. శరీరానికి తోడ్పడే ప్రొటీన్లు, పీచుపదార్థాలు వీటిలో పుష్కలంగా ఉంటాయి. కొవ్వును తగ్గించి, బరువుని నియంత్రణలో ఉంచడానికి సాయపడతాయి. పీచు రక్తంలోని చక్కెర స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది.

**కుడుములు..** ఆవిరి మీద ఉడికించే వీటిలో ఉపయోగించే కొబ్బరి, శనగపప్పు అన్నీ పోషకాలమయమే! కొబ్బరిలోని విటమిన్ ఎ,బిసి, థయమిన్‌లు అవయవాలను చురుగ్గా పని చేసేలా చేస్తాయి. మెదడు సంబంధిత వ్యాధులని, అల్జీమర్స్‌ని దరి చేరనీయవు.

**పులిహోర..** చింతపండు గుజ్జు, పసుపు, ఇంటువ వేసి పోపు వేస్తాం. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ని తొలగిస్తాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. ఇంగువ లేనిదే రుచే లేదు. దీనిలోని క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, విటమిన్ బి జీర్ణప్రక్రియను మెరుగు పరుస్తాయి. పోపుదినుసుల నుంచి శరీరానికి కావాల్సిన కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. ❑

# హడావుడి లేకుండా..



**మహిళలు ఉదయం పూట త్వరత్వరగా పనులు ముగించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. పొయ్యి దగ్గర వేడి ఉన్న పాత్రను పట్టుకొని చేయి కాల్చుకుంటారు. నిండుగా ఉన్న సాంబారు గిన్నెను జారవిడుస్తారు. ఇలా హడా వుడిగా పనులు చేస్తే ఏదీ సవ్యంగా పూర్తికాదని, ప్రణాళికగా పూర్తిచేస్తేనే మంచిదంటున్నారు నిపుణులు.**

వంటపని, పిల్లలను స్కూల్‌కు పంపడం, ఆఫీసుకెళ్లడం వంటివన్నీ కంగారును పట్టిస్తాయి. సకాలంలో పనులు పూర్తవుతాయా లేదా అనే అనుమానం మరింత వేగంగా పరుగుపెట్టేలా చేస్తాయి. ఇదంతా మెదడుపై చెడు ప్రభావాన్ని పడేలా చేస్తుంది. మరుసటి రోజు చేయాల్సిన వంటకాల కోసం కూరగాయలు, ఆకుకూరలను వీలైతే రాత్రే కోసి ఫ్రిజ్‌లో ఉంచుకోవాలి. ఉదయం పిల్లలకు కావాల్సిన యూనిఫాం, లంచ్ బాక్సులు వంటివన్నీ ఒకచోట ఉంచితే కావాల్సినప్పుడు ఎదురుగా కనిపిస్తాయి. ముఖ్యంగా వేకువ జామున నిద్రలేస్తే మనసు ఆహ్లాదగా ఉంటుంది. ప్రశాంతంగా పనులు పూర్తిచేసుకొనే అవకాశం ఉంటుంది.

**తీసిన చోటే..** ఇంట్లో వస్తువు తీసిన చోటే ఉంచే అలవాటును ప్రతి ఒక్కరికీ నేర్పాలి. పిల్లలకు బాల్యం నుంచి దీన్ని అలవాటు చేయాలి. టూత్‌బ్రష్, పేస్టు నుంచి తువ్వాలు, దువ్వెన, పౌడర్, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్, సూది, దారం, టివి రిమోట్, బండి తాళాలు, ఇంటి లాక్‌కు వాటికంటూ ప్రత్యేకంగా స్థానాల్ని కేటాయించాలి. వాటిని అవసరార్థం తీసినా తిరిగి యథాస్థానాల్లో ఉంచడం పెద్దవాళ్లు ముందుగా పాటిస్తే క్రమేపీ పిల్లలూ పేర్చుకుంటారు. అత్యవసరానికి వస్తువులను వెతకడంలో సమయం వృథా కాదు. హడావుడి లేకుండా అనుకున్నవన్నీ పూర్తిచేయొచ్చు.

**వంటకు..** కూరల్లో వేసే మసాలాలు, వేపుల్లలో వేసే పొడర్లను నెలకొకసారి తయారు చేసుకొని పొడి సీసాలో భద్రపరుచుకోవచ్చు. వెల్లుల్లి పాయలను విడదీసి గాజు సీసాలో నింపి ఫ్రిజ్ డోర్‌లో ఉంచొచ్చు. అరకేసజీ చింతపండునుశుభ్రపరిచి నీటిని కలిపి చిక్కగా ఉడికించి చల్లార్చి భద్రపరిస్తే నెలకుసరిపోతుంది. ❑

## చెలిచిట్కా



కళ్ల కింద నలుపు పోవాలంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑

# గొంతునొప్పి సమస్యకు..

**గొంతు వాపు, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వర్షాకాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది.**



గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగి స్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑



# లక్ష్మీస్వరూపం

శ్రావణ శుక్రవారం లక్ష్మి అంటే ధనం, పొలం లాంటివే కాదు శుభప్రదమైన ప్రతిదీ సంపదే. పూజలూ వ్రతాలూ చేయడం, ఇల్లూ వాకిలీ చక్కబెట్టడం, ఇంటిల్లిపాదినీ ఆదరించి అక్కున చేర్చుకోవడం ద్వారా ప్రతి మహిళా ఇంటికి శుభం కలగాలనే ఆశిస్తుంది. అందుకే ఆమెను వరప్రసాదం, లక్ష్మీస్వరూపంగా చెబుతారు. ఇంటికి ఐశ్వర్యం ఇల్లాలే. ఇల్లు చక్కదిద్దడంలో, ఇంటికొచ్చిన అతితులను ఆదరించడంలో, కుటుంబ ప్రేమలో, వంశవృద్ధిలో, పిల్లలకు ప్రేమానురాగాలు పంచడంలో స్త్రీలకు స్త్రీలే సాటి. అని పెద్ద ఊరికే అనలేదు. కుటుంబ సంక్షేమంలో కుల,మతాల ప్రసక్తి లేదు. ఇల్లాలికే పెద్ద పీట. అందుకే ఇల్లాలిని జీవనజ్యోతి అంటారు. ఏదైనా సాధించగలమనే చొరవ, తెగువ, ఉత్సాహం.. లాంటివన్నీ లక్ష్మీ కటాక్షమే. ఆ సంపదలను కుటుంబానికి పంచేది ఇంటి ఇల్లాలు. అందుకే కుటుంబ హారానికి స్త్రీ సూత్రం. అన్నారు. సూత్రం లేకుంటే హారం అస్తవ్యస్తమే మరి. సీతను రాముడికి అప్పజెబుతూ జనకమహారాజు, శకుంతలనుఅత్తవారింటికి పంపుతై కణ్వమహర్షి, అభిమన్యుడితో పెళ్లి ప్రస్తావనలో ఉత్తర గురించి విరాట మహారాజు.. వారి వ్యక్తిత్వాలను ప్రశంసించారు. భీష్మక మహారాజుకు ఐదుగురు మగబిడ్డలున్నా కలగని ఆనందం రుక్మిణి పుట్టినప్పుడు ప్రదర్శించాడు. తూర్పు కొండల్లో చంద్రోదయం అయినట్లుగా మనసులో పొంగిపోయాడట. ఇలా ఆడపిల్ల పట్ల వాత్సల్యాన్ని, గౌరవాన్ని చూపిస్తూ లక్ష్మీస్వరూపంగా భావించడం అనాదిగా ఉన్నది. సంపదలు సమకూర్చేది లక్ష్మి. ఆ దేవిని ప్రసన్నం చేసుకునే పూజే వరలక్ష్మి వ్రతం. సంపదంటే ధనురాశులే కాదు. ఆపదలో ధైర్యం, కష్టాల్లో ఓర్పు, ఆవేశంలో మృదుభాషణం, నలుగురితో మాట్లాడేతీరు, కార్యసాధనలో నేర్పు కూడా. ఆయా సందర్భాల్లో అవసరమైన తెగువ, ధైర్యం, జీవితం మీద అనురక్తి కూడా సిరులే. అవి చిరకాలం నిలవాలని, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరు కోవడమే దీని ఉద్దేశం.



ఆధ్యాత్మికం

# ముభావంగా ఉంటోంటే..

**చిన్నారులు ఎవరితో మాట్లాడకుండా.. ఒంటరిగా ఉంటున్నారా?** స్కూలుకి వెళ్లడం నచ్చక అలా చేస్తున్నారులే! కొద్ది రోజులకు వాళ్లే సర్దుకుంటారు. అని వదిలేయొద్దు. ఇది పిల్లల మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అలా కాకుండా వారి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేయమంటున్నారు.



సమస్యేంటి... రోజు మొత్తంలో పిల్లలు ఎక్కువ సమయం గడిపేది స్కూలులోనే! మన కంటే పిల్లలను ఎక్కువగా ఉపాధ్యాయులే గమనిస్తుంటారు. కాబట్టి, ఓసారి వారిని కలిసి తరగతిలో ఎలా ఉంటున్నారో తెలుసుకోండి. అలాగే పిల్లడినీ టీచర్లు తమతో ఎలా ఉంటున్నారు. ఎలా ప్రవర్తిస్తున్నారనేది కనుక్కోవాలి. దీన్ని తెలుసుకోవడమూ ముఖ్యమే. టీచర్ల వల్ల సమస్య అన్నాడనుకోండి వారిని నిలదీయొద్దు. మిగతా పిల్లలతోనూ ఓసారి మాట్లాడండి. స్కూలు వాతావరణాన్ని గమనించి.. ఇబ్బంది ఎక్కడో తెలుసుకొనే ప్రయత్నం చేయండి.

▸ భరోసా కల్పించండి.. సమస్య పిల్లాడివైపు ఉంటే.. తల్లిదండ్రులుగా మీ నుంచి పిల్లాడికి ఏం అవసరమో చూడండి. పాఠశాలలో ఏదైనా ఇబ్బంది అయితే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. మొత్తంగా తమ బాధ, వేదన అమ్మానాన్నలతో పంచుకోవచ్చు. సమస్య ఏదైనా వాళ్ల తోడుగా ఉంటారన్న భావన వారికి కలగాలి. ఆ భరోసాని వారికి ఇవ్వగలగాలి. అలాగని ప్రతిదానికీ వెనకేసుకొని రావొద్దు. తన తప్పు ఉంటే దాన్నీ నెమ్మదిగా వివరించాలి. ఎలా నడుచుకోఆలో చెప్పాలి. అప్పుడే బలమైన వ్యక్తిత్వం వారి సొంతమవుతుంది.

▸ ప్రవర్తన నేర్పించాలి. కొందరు పిల్లలే సహజంగా బిడియంతో ఉంటారు. వీళ్ల తీరు వల్లా మిగతావాళ్లు కలుపుకోరు. దీన్నీ మార్చాలి. మిగతావారితో కలిసేలా చూడాలి. అవసరమైతే మీరే చొరవ తీసుకొని కొన్ని రోజులు వెంట ఉంటే.. తర్వాత్తర్వాత్త వాళ్లే నలుగురిలో కలుస్తారు. ❑

# వన్డే ప్రపంచకప్‌కు మరో నాలుగు లక్షల టికెట్లు

### క్రికెట్ ఫ్యాన్స్‌కు బిసిసిఐ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లనుమైదానంలో వీక్షించాలనుకునే ఫ్యాన్స్‌కు మలిదశలో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఫ్యాన్స్ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్‌చేసుకునేందుకు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచకప్ టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉందని బిసిసిఐ తన ప్రకటనలో వివరించింది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా మరో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లుప్రకటించింది. బుక్‌మైషోద్వారా ఆన్‌లైన్‌లో వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌ల టికెట్లను బుక్‌చేసుకోవచ్చు. తాజాగా బిసిసిఐ విడుదలచేసిన నాలుగు లక్షల టికెట్లు ఈనెల 8వ తేదీ అంటేశుక్రవారం రాత్రినుంచి అందుబాటులో ఉంటాయి. ఇందులో అన్ని మ్యాచ్‌ల టికెట్లు కూడా ఉంటాయి. రెండోదశ టికెట్‌బుకింగ్‌మాత్రమే. ఈ ప్రక్రియ ముగిసాక మూడోదశ టికెట్ బుకింగ్‌కూడా ఉంది. అది ఎప్పుడనేది త్వరలోనే తెలియజేస్తామని బిసిసిఐ తెలిపింది. టికెట్లు కావాలనుకునేవారు వెబ్‌సైట్‌లోకి వెళ్లి కొనుగోలుచేయాలి. అయితే ఈ టికెట్ల అమ్మకం తీరుపై ఫ్యాన్స్ అసహనంతో ఉన్నారు. భారత్ పాక్ టిక్ట్ ధరలు రూ.57 లక్షలుగా ఉందని సోషల్‌మీడియాలో ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. ఈబారీ రేట్లతో మ్యాచ్ ఎలా చూస్తారని ప్రశ్నిస్తున్నారు. దీనితో మ్యాచ్‌లు నిర్వహిస్నుత్న రాష్ట్రాల సంఘాలతో బిసిసిఐ సమావేశం అయింది. అందువల్లనే నాలుగు లక్షల టికెట్లు అమ్మకానికి ఉంచుతున్నట్లు ప్రకటించింది. అక్టోబరు ఐదవ తేదీ వన్డే ప్రపంచకప్ ప్రారంభం అవుతుంది. న్యూజిలాండ్, ఇంగ్లండ్‌మధ్య తొలి మ్యాచ్‌జరగనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు తన ప్రస్థానాన్ని ప్రారంభించనుంది. అక్టోబరు 14న భారత్ పాక్‌పోరు జరగనుంది. మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌నవంబరు 19వ తేదీ అహ్మదాబాద్‌లోని మోడీస్టేడియంలోజరుగుతుంది.



# అల్కరాజ్ మ్యాచ్‌లోప్రేక్షకుడిగా ఎంఎస్‌ధోనీ

**న్యూయార్క్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ యుఎస్ ఓపెన్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ సందడిచేసాడు. వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్ క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌కు ధోనీ తన స్నేహితులతోకలిసి హాజరయ్యాడు. ఒసాధారణ ప్రేక్షకుడిగా మ్యాచ్‌ను వీక్షించాడు. ఆటమధ్యలో అల్కరాజ్ కాసేపు విశ్రాంతి తీసుకుని డ్రింక్స్ తాగుతుండగా ఆతని వెనుకవైపు ప్రేక్షకుల సీట్లలోకూర్చుని ఉన్న ధోనీ తన ఫ్రెండ్స్‌తో ముచ్చటిస్తూ కనిపించాడు. కాగాగురువారం జరిగినపురుషుల క్వార్టర్‌ఫైనల్‌లో టాప్‌సీడ్ అల్కలరాజ్ 6-3, 6-2, 6-4 తేడాతో 12వ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించాడు. ఈ విజయంతో సెమీఫైనల్‌లోకి వెళ్లాడు. 2.30 గంటలపాటుజరిగిన ఈపోరులో అల్కరాజ్ ఆరంభంనుంచే ఆధిపత్యం చెలాయించాడు. గత ఏడాది యుఎస్ ఓపెన్ టైటిల్ గెలిచిన అల్కరాజ్ ఈసారి అదేజోరును కొనసాగిస్తున్నాడు. అయితే ఈసారి ఆతనికి నొవాక్ జకోవిచ్‌నుంచి గట్టిపోటీ ఎదురవుతుంది. వ్యాక్సిన్ వేయించుకోని కారణంగా గత ఏడాది నొవాక్ జకోవిచ్‌ను ఈటోర్నీ ఆడేందుకు అనుమలతించలేదు. దానితో అల్కరాజ్ ఛాంపియన్‌గా వచ్చాడు. సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కూడా సెమీఫైనల్‌చేరాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో జకోవిచ్ 2.35 గంటల్లో 6-1, 6-4,6-4తో తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ అమెరికా ఆటగాడిపై గెలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దోనీ ఐపిఎల్‌మాత్రమే ఆడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారధిగా కొనసాగుతున్నాడు. ఐపిఎల్ 2023లో చెన్నయి సూపర్‌కింగ్స్‌ను విజేతగా నిలిపాడు. అనంతరం మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో ఖాళీ సమయం ఎంజాయ్‌చేస్తున్నాడు.

# కాంస్యంతోనే టేబుల్ టెన్నిస్ టీమ్ సరి!

**ప్యాంగ్‌చియాంగ్(కొరియా):** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల జట్టు కాంస్యంతో సరిపెట్టుకుంది. సెమీఫైనల్‌పోరులో తడబడిన భారత పురుషులజట్టు చైనీస్ తైపీ టీమ్‌చేతిలో ఓటమి పాలయింది. దీనితో మూడోస్థానానికే భారత జట్టు పరిమితం అయింది. మంచి స్టార్లు ఉన్నప్పటికీ యంగ్‌ప్లేయర్‌లకు కూడా ఈసారి టేబుల్‌టెన్నిస్ టీమ్‌లో చోటు లభించింది. దీనితో అంచనాలుకూడా పెరిగాయి. టీమ్‌లో శరత్‌కమల్, హర్మీద్‌దేశాయి, సాథియాన్ జ్ఞానశేఖరన్‌ముగ్గురూ ఓడిపోవడంతో చైనీస్ తైపీచేతిలో 3-0తో భారత జట్టు ఓటమి చవిచూసింది.
రెండు సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో ఓడిన జట్లకు కాంస్య పతకాలను అందించారు. ఈమ్యాచ్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ శరత్‌కమల్ తొలిగేమ్ ఆడాడు. కానీచ ఐనా ప్లేయర్ చాంగ్‌చియువాన్‌చేతిలో 3-0తేడాతో శరత్ ఓడిపోయాడు. రెండోగేమ్‌లో సాథియాన్ జ్ఞానశేఖరన్‌కూడా అదే స్కోరు తేడాతో ఓడిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ డబుల్స్‌లో కాంస్యం నెగ్గిన లిన్‌యూన్‌జూ ఓడించాడు. ఇక మూడో గేమ్‌లో హర్మీత్‌దేశాయి గట్టిపోటీ ఇచ్చినా కవాఓచెంగ్‌జూపై హర్మీత్ గెలవలేకపోయాడు. 3-1తేడాతో ఓటమి చెఒందాడు. చివరకు కాంస్యపతకంతోనే భారత టిటీ టీమ్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



ఆట

## వన్డే ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్ జట్టురెడీ

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ 2023 టోర్నీలో బరిలోకి దిగుతున్న నెదర్లాండ్స్ జట్టును ఆదేశక్రికెట్ బోర్డుప్రకటించింది. 15 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలు విడుదలచేసింది. మరో ఇద్దరు రిజర్వుప్లేయర్లుగా ఎంపికచేసింది. ఈజట్టులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన అనిల్‌తేజ కూడా ఎంపికయ్యాడు. జట్టును వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్ స్కాట్ ఎడ్వర్డ్స్ డచ్ నడిపిస్తున్నాడు. జింబాబ్వే వేదికగాజరిగిన ప్రపంచకప్‌క్వాలిఫయర్స్‌లో నెదర్లాండ్స్ సంచలన విజయంతో మెగా టోర్నీకి అర్హత సాధించింది. అర్హత సాధించాలంటే స్కాట్‌లాండ్‌తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చూపించిన నెదర్లాండ్స్ సంచలన విజయంతో ప్రపంచకప్ బెర్త్‌ను సొంతంచేసుకుంది. ఈమ్యాచ్‌లోనే వెస్టిండీస్‌పై సెంచరీబాది జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. ఈ విజయంతో నెదర్లాండ్స్ అర్హత సాధించగా తొలిసారి వెస్టిండీస్ ప్రపంచకప్ బెర్త్ సాధించుకోలేకపోయింది. నెదర్లాండ్స్ తమ తొలిమ్యాచ్‌ను హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా పాకిస్థాన్‌తో ఆడుతుంది. నవంబరు 11న బెంగళూరు వేదికగా భారత్‌తో నెదర్లాండ్స్ పోటీపడుతుంది. ఇక జట్టులో స్కాట్ ఎడ్వర్డ్స్, కొలిన్ అకెర్మాన్, షరీజ్ అహ్మద్, వెస్లీ బారెసి, లోగాన్ వాన్‌బీక్,ఆర్యన్‌దత్, ఎస్ఎ ఎంజెల్స్ట్రచ్, ర్యాన్‌క్లెయిన్, బాస్ డి లీడే, పాల్‌వాన్ మీకెరెన్, రోలోఫ్‌వాన్‌డెర్ మెర్వే, తేజ నిడమానూరు, మాక్స్ ఓ డాడ్, విక్రమ్‌సింగ్; సాకిబ్ జుల్ఫికర్‌లు ఉన్నారు.

# టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిలేదు!

### గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోచ్‌గా ఎంట్రీ ఇచ్చిన టీమిండియా మాజీ పేసర్ ఆశిష్‌నెహ్రాతనకు హెడ్‌కోచ్‌పదవిపై ఆశల్లేవని ప్రకటించాడు. అరంగేట్రం సీజన్‌లోనే గుజరాత్‌టైటాన్స్‌ను విన్నర్‌గా నిలిపాడు.మలిప్రయత్నంలో కూడా నెహ్రా టీమ్ రన్నరప్‌గా నిలిచింది. నెహ్రూా కోచింగ్‌నైపుణ్యానికి ఫిదా అయిన హర్భజన్‌సింగ్ వంటి మాజీలు భవిష్యత్తులో టీమిండియా కోచింగ్ బాధ్యతలు ఇస్తే బావుటుందని అన్నా రు. ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు తరహాలోనే వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లనునియమిస్తే ప్రయోజనకరమని సూచించారు. ఈక్రమంలో టీ20 ఫార్మాట్‌లో ద్రవిడ్‌కంటే ఎక్కువ అనుభవం ఉన్న నెహ్రాను పరిమిత ఓవర్లకోచ్‌గా నియమిం చాలని భజ్జీ గతంలో సూచించాడు. ఇపుడు వన్డే వరల్డ్‌కప్ తర్వాత టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పదవీకాలం ముగుస్తుంది. ఈక్రమంలోనే నెహ్రాపేరు తెరపైకి వచ్చింది. అయితే నెహ్రా మాత్రం తన సన్నిహితులవద్ద తాను టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిగా లేనని చెప్పాడని తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్‌తో 2025వరకూ ఉన్న ఒప్పందం కారణంగా బిసిసిఐ పదవిని నెహ్రా తిరస్కరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే వన్డే ప్రపంచకప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. అయితే కోచ్‌గా ఆయన్నే కొనసాగిస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఈలోపు నెహ్రా పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది.

# పాకిస్థాన్‌లో అపూర్వ ఆదరణ


### బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ



**అమృత్‌సర్:** పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు ఆహ్వానంమేరకు ఆదేశ పర్యటనలో లభిం చిన అప్యాయత, స్నేహపూర్వక ఆదరణ తమకు ఆనందం కలిగించిం దని బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ అన్నాడు. రెండుదేశాలమధ్య క్రికెట్ వార ధిగా నిలుస్తుందని బిసిసిఐ ఉపాధ్య క్షుడు రాజీవ్‌శుక్లా ఆశాభావం వ్యక్తం చేసారు. పిసిబి ఆహ్వానంమేరకు ఆసి యాకప్ మ్యాచ్‌లు చూసేందుకువెళ్లిన బిన్నీ శుక్లా బుధవారం ఆటారి వాఘా సరిహద్దు ద్వారా భారత్‌కు తిరిగి వచ్చారు. ఇద్దరు బిసిసిఐ కార్యవర్గ సభ్యులు పాక్‌లోపర్యటించడం గత 17 ఏళ్లలో ఇదే మొదటిసారి. పాక్‌లో మంచి ఆతిథ్యం లభించింది. వాళ్లు మమ్మల్ని ఎంతో బాగాచూసుకున్నారు. క్రికెట్‌మ్యాచ్‌లు చూడటం, వివిధ విషయాలు చర్చించడమే ప్రధాన అజెండా. మొత్తంగా ఇదొక మంచి పర్యటన అని రోజర్‌బిన్నీ అన్నాడు. పిసిబి మమ్మల్ని చాలాబాగాచూసుకుంది. భద్రత దుర్భేధ్యంగా ఉంది. ఏర్పాట్లుకూడా చక్కగా ఉన్నాయని శుక్లా చెప్పాడు.

# ఐఫోన్లు వాడకంపై చైనా బ్యాన్!

**చైనా, సెప్టెంబరు 7:** చైనా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఐఫోన్లు వాడకంపై పలు ఆంక్షలు విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీస్ పనుల కోసం ఐఫోన్ వాడటంపై బ్యాన్ విధించింది. ఆఫీస్ పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులెవరూ ఐఫోన్లు వాడవద్దని ఆదేశాలు జారీచేసింది. ఐఫోన్లతో పాటు ఇతర విదేశీ బ్రాండ్లను ఆఫీస్ పనుల కోసం ఉపయోగించవద్దని, అంతే కాకుండా ఆఫీసులకు కూడా తీసుకురావొద్దంటూ నిషేధం అమల్లోకి తెచ్చింది. వచ్చే వారంలో ఆపిల్ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా కొత్త ఐఫోన్లను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో చైనా ఆంక్షలు అమల్లోకి తీసుకురావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భద్రతాపరమైన కారణాల వల్ల చైనా ఐఫోన్లపై ఆంక్షలు విధించినట్లు చెబుతున్నారు. అయితే అమెరికాతో జరుగుతున్న





వాణిజ్య యుద్ధంలో భాగంగానే చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇటీవల చైనాకు చెందిన టిక్‌టాక్, హువాయి ఫోన్లపై అమెరికా నిషేధం విధించింది. ఈ క్రమంలోనే ఐఫోన్ల వాడకంపై చైనా ఆంక్షలు విధిస్తున్నట్లు చెబుతున్నారు. చైనాలో ఆపిల్ ఐఫోన్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇప్పుడు ఇలాంటి ఆంక్షలు విధించడం వల్ల ఐఫోన్ల వినియోగం తగ్గే అవకాశముందని, దీనివల్ల ఆపిల్ కంపెనీకి నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇప్పటివరకు చైనా నిర్ణయంపై ఇంకా ఆపిల్ కంపెనీ స్పందించలేదు. మరికొంత మంది మాత్రం స్వదేశీ బ్రాండ్స్‌ను ప్రోత్సహించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# యుఎస్ ఉత్పత్తులపై అదనపు సుంకం ఎత్తివేత..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దాదాపు అరడజను అమెరికా ఉత్పత్తులపై భారత్ అదనపు సుంకాలను ఎత్తివేసింది. వీటిలో శెనగలు, ఉలవలు, ఆపిల్స్, వాల్ నట్స్, బాదం ఉన్నాయి. 2019లో భారత ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా టారిఫ్‌లను పెంచింది. దీనికి బదులుగా పలు ఉత్పత్తులపై భారత్ కూడా అదనపు సుంకాలు విధించింది. వాటిలో కొన్నింటికి తాజాగా మినహాయింపునిచ్చింది. జి20 శిఖరాగ్ర సదస్సుకు అగ్రరాజ్య అధ్యక్షుడు బైడెన్ హాజరుకానున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ



నేపథ్యంలో భారత్ తాజా నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోడీ జూన్‌లో అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం విదితమే. ఆ సమయంలో దాదాపు ఆరు అంశాల్లో నెలకొన్న వాణిజ్య వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. అందులో తాజాగా రద్దు చేసిన అదనపు సుంకాల అంశం కూడా ఉంది. మరోవైపు అమెరికా బాదం, వాల్‌నట్స్, శెనగలు, ఉలవలు, ఆపిల్స్, వైద్య పరీక్షల రీఏజెంట్లు, బోరిక్ యాసిడ్‌పై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయనున్నామని జులైలో రాజ్యసభలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. దీనివల్ల భారత్‌కు ఎలాంటి నష్టం ఉండబోదని స్పష్టం చేశారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సరుకుల వాణిజ్యం 128.8 బిలియన్ డాలర్లకు చేరింది.

# టిసిఎస్‌తో జెఎల్‌ఆర్ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలోని అతి పెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ టిసిఎస్ జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జెఎల్‌ఆర్) డిజిటల్ యూనిట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ టాటా మోటార్స్ అనుబంధ సంస్థ. అయితే ఆటోమేకర్‌కు వ్యూహాత్మక సాంకేతిక నిర్మాణాన్ని రూపొందించేందుకు సహాయపడడంతో తాజా డీల్ దోహదపడుతుందని కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు దశాబ్దకాలంగా టిసిఎస్ జెఎల్‌ఆర్ మధ్య దీర్ఘకాలిక రిలేషన్ ఉంది. లగ్జరీ కార్ల తయారీ సంస్థను ఆప్టిమైజ్ చేయడంతో పాటు దాని వృద్ధి ఎజెండాను కొనసాగించడంలో ప్రస్తుత డీల్ సహాయపడుతుంది. రానున్న ఐదేళ్ల కోసం రూ.8,300 కోట్ల కొత్త భాగస్వామ్య డీల్ జరిగినట్లు టిసిఎస్ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కొత్త భాగస్వామ్యంలో భాగంగా టిసిఎస్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ అండ్ మెయింటెనెన్స్, ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ మైగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ, డేటా సర్వీసెస్‌లో విస్తృత శ్రేణి సేవలను అందించనుంది. ప్రధాన ఐటి కార్యకలాపాలను మార్చడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా సరఫరాదారులతో సినర్జీలు, ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరచనుంది. తాజా భాగస్వామ్యం రాబోయే ఐదేళ్లలో జెఎల్‌ఆర్ కోసం గణనీయమైన పొదుపులను అందిస్తూ, భవిష్యత్తులో తిరిగి పెట్టుబడి పెట్టడానికి అవసరమైన ఉచిత నగదు ప్రవాహాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపింది.

# మళ్లీ ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఆధార్ వెబ్‌సైట్‌లో డాక్యుమెంట్ వివరాలను ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును విశిష్ట గుర్తింపు ప్రాధికారి సంస్థ (యుఐడిఎఐ) మరోసారి పొడిగించింది. సెప్టెంబరు 14తో ఈ గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు గడువు పొడిగించింది. అంటే 2023 డిసెంబరు 14 వరకు ఉచితంగా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. గడువు తర్వాత ఆధార్ డాక్యుమెంట్లను అప్‌డేట్ చేసుకోవాలంటే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 'ఆధార్ పోర్టల్‌లో డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకొనేలా ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నాం. సెప్టెంబరు 14తో గడువు ముగియాల్సి ఉండగా, ప్రజల సానుకూల స్పందన వస్తుండడంతో గడువు పెంపు నిర్ణయం



తీసుకున్నాం. మైఆధార్ పోర్టల్ ద్వారా 2023 డిసెంబరు 14 వరకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు' అని యుఐడిఎఐ ఆఫీసు మెమోరాండంలోపేర్కొంది. ఆధార్‌ను వివరాలు నమోదు చేసుకోవడంలో భాగంగా పేరు, జెండర్, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను నిర్దేశిత గడువు వరకు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలానే ఆధార్ తీసుకుని 10యేళ్లు పూర్తయిన వారూ తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచిస్తోంది. యుఐడిఎఐ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయినప్పుడు గడచిన పదేళ్లలో ఒక్కసారి కూడా వివరాలు అప్‌డేట్ చేయని వారు దీనిని వినియోగించుకోవాలని సూచిస్తోంది. ఐడెంటీప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్లను అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది.

# తొలిరోజే ఇన్వెస్టర్లకు రెట్టింపు రిటర్నులు

**ముంబై, సెప్టెంబరు 7:** మార్కెట్లో ప్రతిరోజూ ఐపిఒల సందడి కనిపిస్తోంది. అదే విధంగా గురువారం లిస్టింగ్ ద్వారా స్టాక్ ఎక్ఛేంజీల్లోకి అడుగుపెట్టిన సిపిఎస్ పేపర్స్ అద్భుతమైన లిస్టింగ్‌ను నమోదు చేసింది. కంపెనీ ఒక్కో షేరును రూ.185 రేటుకు విక్రయించగా, 148 శాతం ప్రీమియంతో ఒక్కో షేరు రూ.450 చొప్పున లిస్ట్ అయ్యాయి. దీంతో స్టాక్ ఎస్ఎంఇ కంపెనీల ప్లాట్ ఫారమ్ అయిన ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో జాబితా చేయబడింది. సిపిఎస్ పేపర్స్ అనేది స్త్రీ, పురుషులకు షేవ్‌వేర్ తయారీ వ్యాపారంలో ఉంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.11.1 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించే ఉద్దేశ్యంతో వచ్చింది. ఆగస్టు 29 నుంచి 31 వరకు తెరవబడిన ఐపిఒ పూర్తిగా తాజా ఈక్విటీలను ఇష్యూ చేసింది. ఇందులో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేదు. ఇన్వెస్టర్ల నుంచి బలమైన సబ్‌స్క్రిప్షన్ పొందడంతో సూపర్ ప్రీమియం రేటుకు మార్కెట్లో జాబితా చేయబడింది. ఐపిఒ మొత్తం 253.97 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇది రిటైల్ విభాగంలో 301.03 సార్లు,





ఇతర విభాగంలో 198.17 సార్లు దరఖాస్తులను పొందింది. ఐపిఒ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కంపెనీ తన రిజిస్టర్డ్ ఆఫీసులో ఐటి సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి, ప్రస్తుత తయారీ సౌకర్యానికి అవసరమైన ప్లాంట్ అండ్ మెషినరీ అప్‌గ్రేడ్ చేయడానికి వినియోగించాలని నిర్ణయించింది. వాణిజ్య వాహన కొనుగోలు, సోలార్ ఎనర్జీ సిస్టమ్ కొనుగోలు కోసం తీసుకున్న ఖర్చులు, రుణాలను కంపెనీ పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపుకు ఈ మొత్తాన్ని వినియోగించనుంది.

# ఎల్‌అండ్‌టికి సౌదీ అరామ్‌కో భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అతిపెద్దఇంజినీరింగ్, నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో భారీ ఆర్డర్‌ను దక్కించుకుంది. సౌదీ అరామ్‌కో భాగస్వామ్యంలో గ్యాస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం కంపెనీ ఈ ఆర్డర్‌ను అందుకున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ ఒప్పందం విలువ 2.9 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.24 వేల కోట్లు కావడం విశేషం. దీంతో పాటు గ్యాస్ కంప్రెషన్ యూనిట్ల నిర్మాణానికి కూడా మరో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీని విలువ ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8,318 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎల్‌అండ్‌టి సంస్థ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంటుతో పాటు ప్రధాన ప్రాసెస్ యూనిట్లను నిర్మించనుంది. సౌదీ అరామ్‌కో ఆ దేశంలోని తూర్పు ప్రావిన్స్‌లో 110 బిలియన్ డాలర్ల విలువైన అతిపెద్ద జఫురా గ్యాస్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం విదితమే. సౌదీ సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ నుంచి ఎల్‌అండ్‌టి సంస్థ రెండు ముఖ్యమైన యూనిట్ల నిర్మాణానికి ఆర్డర్లను పొందింది.





ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం 2025 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అతిపెద్ద గ్యాస్ ప్రాజెక్టు కోసం ఆర్డర్ పొందిన నేపథ్యంలో ఎల్‌అండ్‌టి షేరు ధర గురువారం ట్రేడింగ్‌లో 4.29శాతం మేర పెరిగి రూ.2,847 వద్దకు చేరింది.

# వాణిజ్యం

## ఐదోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా ఐదు రోజులుగా లాభాలను పంచుకున్నట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయ సూచీలు రాణిస్తుండడం విశేషం. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు తీవ్ర ఒడుదుడుకుల మధ్య రాణించాయి. క్రమంగా కొనుగోళ్ల అండతో ఇంట్రాడే గరిష్టాల వద్ద సూచీలు ట్రేడింగ్‌ను ముగించాయి. చివరికి సెన్సెక్స్ 385.04 పాయింట్లు లాభపడి 66,265.56 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116 పాయింట్లు పెరిగి 19,727.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్



మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారీ ఆర్డర్ లభించిన నేపథ్యంలో రెస్పాన్సివ్ ఇండస్ట్రీస్ షేర్లు గురువారం 17శాతం పెరిగాయి. చివరికి రూ.298 వద్ద నిలిచింది. కొచ్చిన షిప్‌యార్డ్ 20శాతంపెరిగి రూ.1,146వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరి రికార్డు గరిష్టానికి చేరింది. టైగర్ లాజిస్టిక్స్‌కు భారత్ ఎర్త్ మూవర్స్ నుంచి భారీ ఆర్డర్ లభించింది. దీంతో కంపెనీ షేరు గురువారం 8.43 శాతం పెరిగి రూ.391.05 వద్ద నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో పర్యాటక, వ్యవసాయ, చిరు వ్యాపారాలు పుంజుకుంటున్న నేపథ్యంలో జెఅండ్‌కె బ్యాంకు షేరు రాణిస్తోంది. గత నెల రోజుల వ్యవధిలో ఈ షేరు 47శాతం పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.